అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :341 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ సోమవారం- 04 -ఆగస్టు - 2025

## కాలువలోకి దూసుకెళ్లిన వాహనం.. బలైపోయిన 11 మంది,

ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 11 మంది మరణించారు.

స్థానిక పృథ్వీనాథ్ ఆలయాన్ని సందర్శించడానికి వెళ్తున్న క్రమంలో బొలెరో కారు అదుపు తప్పి కాలువలో పడిపోయింది.

దీంతో అందులో ప్రయాణిస్తున్న వారిలో డ్రైవర్ మినహా అందరూ మరణించారు.



ఉత్తరప్రదేశ్ లోని గోండా జిల్లాలో జరిగిన హృదయవిదారక ప్రమాదం అందరినీ ( కలచివేస్తుంది. పృథ్వీనాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు మిగతా..2లో

## 35 కీలక ఔషధాల ధరలు తగ్గించిన కేంద్రం

సామాన్యులకు భారీ ఊరట.. బీపీ, షుగర్ మందులు ఇకపై చౌక

నొప్పి నివారణ, యాంటీబయాటిక్ మందులు కూడా చౌక

కొత్త ధరల జాబితాను దుకాణాల్లో ప్రదర్శించాలని ఆదేశం

అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలని ప్రభుత్వ హెచ్చరిక

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఊరటనిచ్చే నిర్ణయం



సామాన్యులకు, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 35 రకాల నిత్యావసర మందుల రిటైల్ ధరలను తగ్గిస్తున్నట్లు జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. మిగతా..2లో

### ఇండియా కూటమి కీలక భేటీ

## రాహుల్ నివాసంలో నేతలకు డిన్నర్

- ఆగస్టు 7న రాహుల్‌గాంధీ నివాసంలో ఇండియా నేతల భేటీ- సమావేశ అజెండాపై సర్వత్రా ఉత్కంఠ
- జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను చేపట్టారని ఆయన ఆరోపించారు.

ఢిల్లి : గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్‌సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత



రాహుల్‌గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే (ఆదివారం) మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా కూటమి నేతలకు డిన్నర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం. బిహార్‌లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్ సిందూర్, భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు...



- నాగ్‌పూర్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు
- ఫోన్ కాల్‌తో పోలీసులు అప్రమత్తం
- బాంబ్ స్క్వాడ్ తనిఖీలు.. నకిలీ కాల్‌గా నిర్ధారణ
- కాల్ చేసింది మద్యం షాపులో పనిచేసే వ్యక్తిగా గుర్తింపు

### ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు

## సేవలు అతి త్వరలో ప్రారంభం

- కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గనున్న ప్రయాణ సమయం
- గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్న రైలు
- వేగంగా సాగుతున్న 508 కిలోమీటర్ల హై-స్పీడ్ రైల్ కారిడార్ పనులు

ఢిల్లి : దేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక



ప్రకటన చేశారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య దేశంలోని మొట్టమొదటి బుల్లెట్ రైలు సేవలను అతి త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే, ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గిపోతుందని తెలిపారు. ఆయన ఇవాళ అయోధ్య ఎక్స్‌ప్రెస్, రేవా-పుణె ఎక్స్‌ప్రెస్, జబల్‌పూర్-రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## కేటీఆర్ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లనున్న ప్రతినిధి బృందం



- ఆగస్టు 5న ఈసీఐ సమావేశానికి హాజరుకానున్న బీఆర్ఎస్
- ఎన్నికల సంస్కరణలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై చర్చ
- బీఆర్ఎస్ పెండింగ్ వినతులపైనా చర్చించే అవకాశం
- ఓటర్ల జాబితా సవరణ వివాదం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత

### బనకచర్లను అడ్డుకునేందుకు

## ఎంతవరకైనా వెళతాం

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామన్న తెలంగాణ
- ఇది విభజన చట్టానికి విరుద్ధమంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాయలసీమకు నీటి తరలింపును సహించేది లేదని స్పష్టీకరణ
- అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని వెల్లడి
- గోదావరిపై కొత్త ప్రాజెక్టులతో హక్కులు కాపాడుకుంటామని హామీ




హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుని తీరుతామని, తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు ఎంతవరకైనా వెళతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా

## కేసీఆర్ వల్లే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టింది

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణ
- రాయలసీమను రతనాల సీమ చేస్తానన్న కేసీఆర్‌ను గుర్తుచేసిన వైనం
- తెలంగాణ ప్రయోజనాలను కేసీఆర్ విస్మరించారని తీవ్ర విమర్శ
- నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యలు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు



నిర్మాణాన్ని చేపట్టిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి, పొరుగు రాష్ట్రానికి లబ్ధి చేకూర్చేలా కేసీఆర్ వ్యవహరించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. “గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయి, వాటిని ఏపీ వాడుకోవచ్చు” అని గతంలో కేసీఆరే స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణను పక్కనపెట్టి, రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆయన మాటలతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

### కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన చూసి

## జగన్ లో ఫ్రస్టేషన్

- మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ పై మండిపడ్డ మంత్రి పార్థసారథి
- భయంతో దిగజారి మాట్లాడుతున్నాడని ఫైర్
- చంద్రబాబుపై ఆయన వ్యాఖ్యలే నిదర్శనం
- ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేశా కానీ ఇలాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదన్న మంత్రి
- గెలిచినా ఓడినా నాయకులు ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడేవారని వెల్లడి
- జగన్ ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని విమర్శ



అమరావతి : కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం చూసి జగన్ లో ఫ్రస్టేషన్ పెరిగిపోయి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడని సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. ఈ రోజు ఉదయం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న రాజకీయాలు, ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్న తీరు, వారి విధ్వంసకర విధానాలు చూస్తుంటే రాజకీయ నేతగా చాలా బాధేస్తున్నదని మంత్రి చెప్పారు. మిగతా..2లో

## బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం..

- బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది.
- క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతులను ఒడిశా వాసులుగా గుర్తించారు.
- ప్రమాద సమయంలో క్వారీలో 16 మంది పనిచేస్తున్నట్లు సమాచారం.

బాపట్ల: జిల్లాలోని బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది. క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతిచెందారు.




మృతులను ఒడిశా వాసులుగా గుర్తించారు. ప్రమాద సమయంలో క్వారీలో 16మంది పనిచేస్తున్నట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన అధికారులు క్వారీలో సహాయక చర్యలు చేపట్టారు. బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగటం సర్వసాధారణం అయిపోయింది. క్వారీల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్వారీ ప్రమాదాలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### ఈ ఘటనపై విచారణ జరపాలి: సీఎం చంద్రబాబు

బల్లికురవ క్వారీ ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో పాటు మరి కొంత మంది కార్మికులు తీవ్రంగా గాయపడిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మిగతా..2లో

### పెట్టుబడులపై జగన్ అండ్ కోవి

## అసత్య ప్రచారం..



- ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ రావాలని...
- వారి పార్టీ నేతలు లాగా తాము అవహేళనగా మాట్లాడమని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.
- రప్పా రప్పా భాష మాట్లాడమని చెప్పుకొచ్చారు.
- జగన్ నిర్భయంగా అసెంబ్లీకి రావాలని అక్కడ నిజాలు చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

## కాలువలోకి దూసుకెళ్లిన వాహనం.. బలైపోయిన 11 మంది,

బొలెరో కారులో బయలుదేరిన 15 మంది ప్రయాణికులు, ఊహించని విధంగా ఘోర దుర్ఘటనకు గురయ్యారు. భారీ వర్షాల మధ్య, ఇటియాథోక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్వా బహుతా రెహ్రా మోడ్ సమీపంలో కారు అదుపు తప్పి సరయు కాలువలో దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

డ్రైవర్ మాత్రం

మృతులు మోతీగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిహాగావ్ నివాసితులు. వీరిలో ఐదుగురు మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారు. బీనా (35), కాజల్ (22), మహెక్ (12), దుర్గేష్, నందిని, అంకిత్, శుభ్, సంజు వర్మ, అంజు, సౌమ్య వంటి వారు ఈ ప్రమాదంలో మరణించారు. ఎక్కువ మంది ఒకే కుటుంబానికి చెందినవారు కావడం ఈ దుర్ఘటనను మరింత విషాదకరంగా మార్చింది. డ్రైవర్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు.

డోరు తెరుచుకోక పోవడంతో..

స్థానికులు చెప్పిన ప్రకారం, కారు డోరు తెరుచుకోక పోవడంతో ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. లోపల ఉన్నవారు తమ ప్రాణాల కోసం వేడుకున్నా, కారు అద్దాలు పగలగొట్టి కొందరిని రక్షించే ప్రయత్నం జరిగినప్పటికీ, చాలా మందిని కాపాడలేకపోయారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.

స్పందించిన సీఎం

ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ఘటన గురించి తెలుసుకుని, మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆదేశించారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి, సరైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు సూచించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ దుర్ఘటన రోడ్డు భద్రతపై మరోసారి ఆలోచించేలా చేస్తోంది. భారీ వర్షాల సమయంలో రోడ్లు జారుడుగా మారడం, వాహనాల అదుపు కోల్పోవడం వంటి సమస్యలు ఇలాంటి విషాదాలకు దారితీస్తున్నాయి. ఈ ఘటన బాధిత కుటుంబాలకు మాత్రమే కాక, అనేక మందికి ఒక హెచ్చరికలా మారింది.

## గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు...

ఢిల్లీ : కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఆదివారం ఓ ఆగంతకుడు ఫోన్ చేసి, గడ్కరీ ఇంట్లో బాంబు పెట్టినట్టు బెదిరించాడు. ఈ సమాచారంతో నగర పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే ఉన్నతాధికారులు అప్రమత్తమై, ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. హుటాహుటిన గడ్కరీ నివాసానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఇంటి ఆవరణతో పాటు లోపల కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి అంగుళాన్ని జల్లెడ పట్టినా ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది కేవలం ఓ ఆకతాయి చేసిన నకిలీ కాల్ అని నిర్ధారణకు వచ్చారు. మరోవైపు, ఈ బెదిరింపు కాల్‌ను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఫోన్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన క్రైమ్ బ్రాంచ్ బృందాలు కొద్ది వ్యవధిలోనే నిందితుడి ఆచూకీని కనుగొన్నాయి. నాగ్‌పూర్‌లోని తులసి బాగ్ రోడ్డులో ఉన్న ఓ మద్యం దుకాణంలో పనిచేస్తున్న ఉమేష్ విష్ణు రౌత్‌గా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడు ఎందుకు ఈ బెదిరింపు కాల్ చేశాడనే దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## 35 కీలక ఔషధాల ధరలు తగ్గించిన కేంద్రం

ఈ నిర్ణయంతో మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, నొప్పి నివారణ, యాంటీబయాటిక్ వంటి కీలక ఔషధాల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.

ఏయే మందుల ధరలు తగ్గాయి?

ధరలు తగ్గించిన జాబితాలో ప్రముఖ ఫార్మా కంపెనీలు తయారుచేసే అనేక ముఖ్యమైన మందులు ఉన్నాయి. డాక్టర్ రెడ్డీస్ మార్కెటింగ్ చేస్తున్న ఏసెక్లోఫెనాక్, పారాసెటమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ కాంబినేషన్ టాబ్లెట్ ధరను రూ. 13గా ఎన్‌పీపీఏ నిర్ధారించింది. ఇదే ఫార్ములేషన్‌తో క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే టాబ్లెట్ ధర రూ. 15.01గా నిర్ణయించారు. గుండె జబ్బులకు వాడే అటోర్వాస్టాటిన్ (40 ఎంజీ), క్లోపిడోగ్రెల్ (75 ఎంజీ) కలిగిన టాబ్లెట్ ధరను రూ. 25.61గా ఖరారు చేశారు. వీటితో పాటు విటమిన్ డి లోపానికి వాడే కోలికాల్సిఫెరాల్ చుక్కల మందు, చిన్న పిల్లలకు ఇచ్చే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్, నొప్పి నివారణకు ఉపయోగించే డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ (ఒక మిల్లీలీటర్‌కు రూ. 31.77) వంటివి కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

నిబంధనలు తప్పనిసరి

కొత్తగా నిర్ణయించిన ధరల జాబితాను రిటైల్ వ్యాపారులు, డీలర్లు తమ దుకాణాల్లో స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఎన్‌పీపీఏ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ ధరల కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా రాబట్టడంతో పాటు, డ్రగ్స్ (ధరల నియంత్రణ) ఆర్డర్-2013, నిత్యావసర వస్తువుల చట్టం-1955 కింద చర్యలు తీసుకుంటారు. ఈ ధరలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అదనంగా ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఔషధ తయారీ కంపెనీలు తమ కొత్త ధరల పట్టికను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐపీడీఎంఎస్) ద్వారా జారీ చేసి, ఆ సమాచారాన్ని ఎన్‌పీపీఏకి, రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు సమర్పించాలని ఆదేశించారు. ఈ తాజా ఉత్తర్వులతో పాత ధరల ఉత్తర్వులు రద్దయినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## బనకచర్లను అడ్డుకునేందుకు ఎంతవరకైనా వెళతాం

మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు ఉద్దేశించిన బనకచర్ల ప్రాజెక్టును తమ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దీనిని నిలువరించేందుకు అన్ని చట్టపరమైన మార్గాలను అనుసరిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఈ విషయంపై చర్చించామని, అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని తేల్చిచెప్పారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి నదిపై ఇచ్చంపల్లితో పాటు ఇతర కొత్త ప్రాజెక్టులను నిర్మించి, గోదావరి బేసిన్‌లోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళితే, దానిని కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో ఈ నెల 30న ప్రజాభవన్‌లో ఒక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు సేవలు అతి త్వరలో ప్రారంభం

మీడియాతో మాట్లాడుతూ, బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ రైలు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నుంచి గుజరాత్‌లోని వాపి, సూరత్, వడోదర, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాలను కలుపుతూ 508 కిలోమీటర్ల పొడవైన హై-స్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణం జరుగుతోందని ఆయన తెలిపారు. గుజరాత్‌లో చేపట్టనున్న మరిన్ని రైల్వే ప్రాజెక్టుల గురించి కూడా అశ్విని వైష్ణవ్ ప్రస్తావించారు. పోర్‌బందర్-రాజ్‌కోట్ మధ్య కొత్త రైలు, రణవావ్ స్టేషన్‌లో రూ.135 కోట్లతో కోచ్ మెయింటెనెన్స్ కేంద్రం, పోర్‌బందర్‌లో రైల్వే ఫ్లైఓవర్, రెండు గతి శక్తి కార్గో టెర్మినళ్లు వంటివి రానున్నాయని వెల్లడించారు. గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 34,000 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాకులు వేశామని, ఇది రోజుకు సగటున 12 కిలోమీటర్లతో సమానమని ఆయన గుర్తుచేశారు. రైళ్ల రాకపోకలను నిలిపివేయకుండానే 1,300 రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం భారత రైల్వే చరిత్రలో అపూర్వమైన ఘట్టమని కొనియాడారు. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ వంటి ఆధునిక రైళ్లను ప్రవేశపెట్టామని, తక్కువ ధర టిక్కెట్లతో అత్యాధునిక సౌకర్యాలున్న 8 అమృత్ భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆయన అన్నారు. గుజరాత్‌తో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వాల సహకారంతో రైల్వే ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని అశ్విని వైష్ణవ్ వివరించారు.

## కేటీఆర్ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లనున్న ప్రతినిధి బృందం



హైదరాబబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీ పర్యటనకు సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఏర్పాటు చేసిన కీలక సమావేశంలో పాల్గొనేందుకు ఈ బృందం ఢిల్లీకి వెళ్లనుంది. రాజకీయ పార్టీలతో ఈసీఐ నిర్వహించనున్న ఈ భేటీ ఆగస్టు 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరగనుంది. ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ అధికారికంగా లేఖ పంపారు. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కూడా బీఆర్ఎస్ అధ్యక్షుడికి సమాచారం అందించారు. కేటీఆర్ నాయకత్వంలోని ఈ బృందంలో పార్టీ సీనియర్ నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎన్నికల సంస్కరణలు, వివిధ పార్టీలు సమర్పించిన వినతులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) వంటి కీలక అంశాలపై చర్చ జరగనుంది. బీఆర్ఎస్ పార్టీ గతంలో ఇచ్చిన వినతులు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ముఖ్యంగా బిహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) డ్రైవ్‌పై వివాదం నడుస్తున్న తరుణంలో ఈ భేటీ జరగడం గమనార్హం. ఇదే అంశంపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు పార్లమెంటు ఉభయ సభలను స్తంభింపజేస్తూ, చర్చకు పట్టుబడుతున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ వ్యవహారంపై ఆగస్టు 5న బెంగళూరులో నిరసన చేపట్టనున్నారు. ఈ రాజకీయ పరిణామాల మధ్య బీఆర్ఎస్ బృందం ఈసీఐ సమావేశానికి హాజరుకావడం ఆసక్తికరంగా మారింది.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన చూసి జగన్ లో ఫ్రస్టేషన్

మొదటి పేజి తరువాయి



రాజకీయ నేపథ్య కుటుంబం నుంచి వచ్చిన తనకు మూడు దశాబ్దాల అనుభవం ఉందని గుర్తుచేస్తూ.. నాలుగైదు దశాబ్దాల నుంచి రాజకీయాలను చాలా దగ్గరి నుంచి చూస్తున్నానని తెలిపారు. అయితే, వైసీపీ నేతలు వ్యవహార తీరును తాను ఏనాడూ చూడలేదని చెప్పారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఎంత ఘాటుగా విమర్శించినా కూడా ఎక్కడా ఎవరూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. నేతలను కించపరిచేలా మాట్లాడటం, అప్రజాస్వామికంగా మాట్లాడటం ఎక్కడ కూడా తాను చూడలేదన్నారు. అధికార పక్షాన్ని కించపరచడం కోసం అరాచక శక్తులని ప్రోత్సహించడం ఎప్పుడూ చూడలేదన్నారు. హుందాగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలే ప్రాధాన్యంగా పోరాటాలు చేసేవారని చెప్పారు. ఈరోజు వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్ తీరు చూస్తుంటే చాలా బాధేస్తుందని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. గెలుపు ఓటములు సర్వసాధారణం కానీ గెలిచినా ఓడినా నైతిక రాజకీయాలు చేయాల్సిన బాధ్యత ప్రతీ రాజకీయ నేతపై ఉందన్నారు. బహుశా వైనాట్ 175 నుంచి 11 స్థానాలకు పడిపోవడం మూలంగా జగన్ ఈ విధంగా అనైతికంగా, అప్రజాస్వామికంగా విధ్వంసకర పరిస్థితులను ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తున్నారు అనిపిస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి క్రిందిస్థాయి నాయకులకు ఆదర్శంగా ఉండాలని మంత్రి పార్థసారథి హితవు పలికారు. జగన్ పర్యటనలు చూసినా, ఆయన ఉపన్యాసాలు చూసినా ఆయన పత్రికా ప్రకటనలు చూసినా ఆయనలో ఒక ఫ్రస్టేషన్ కనపడుతుందని మంత్రి చెప్పారు. ఆయనలో ఏదో ఒక అభద్రతా భావం కనపడుతుందన్నారు. మాటల్లో నియంత్రణ కోల్పోవటం, వ్యక్తిగత దూషణలకి దిగటం జగన్ కు పరిపాటైందన్నారు. తాను ముగ్గురు ముఖ్యమంత్రుల దగ్గర పనిచేశానని, ప్రస్తుతం చంద్రబాబు దగ్గర మంత్రిమండలిలో ఉన్నానని చెప్పారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు.. ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి కానివ్వండి, రోశయ్య కానివ్వండి కిరణ్ కుమార్ రెడ్డి కానివ్వండి ఎవరైనా సరే.. నాలాంటి మంత్రులు ఎవరైనా అప్రజాస్వామికంగా మాట్లాడినా లేకపోతే ఏదైనా భాష సరిగ్గా లేకున్నా కూడా మందలించేవాళ్ళని చెప్పారు. కానీ మమ్మల్ని ఎక్కడా తిట్టమని ప్రోత్సహించలేదని వివరించారు. ప్రస్తుతం చంద్రబాబు కూడా కక్షపూరిత రాజకీయాలు మనకు వద్దని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా మీ మీ ఆలోచనలకి పదును పెట్టాలని చెబుతారని మంత్రి వివరించారు.

### గంజాయి బ్యాచ్ కు పరామర్శలా..?

గంజాయికి బానిసై సమాజంలో అరాచకాలు సృష్టిస్తూ ఆడపిల్లల్ని హింసిస్తున్న వారి మీద పోలీసులు చర్యలు తీసుకుంటే జగన్ వెళ్లి వారిని పరామర్శిస్తున్నాడని మంత్రి మండిపడ్డారు. శాసన సభ్యురాలిగా ఉన్న ఒక సోదరిని నీచాతి నీచంగా దిగజారి మాట్లాడితే అతన్ని మందలించాల్సింది పోయి పరామర్శిస్తున్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. మహిళల పట్ల జగన్ కు ఉన్న గౌరవం ఏమిటో ఈ ఘటనే చెబుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి ఆమోదయోగ్యమైన భాష మాట్లాడితే తప్పులేదు. కానీ చాలా అనైతికంగా, దిగజారుడుతనంగా మాట్లాడితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ఇటువంటి భాషని వాడే మీరందరూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సంక్షేమం గురించి మాట్లాడడం వేరు, సంక్షేమం చేసి చూపించడం వేరని మంత్రి చెప్పారు. నేడు కూటమి ప్రభుత్వంలో అందే సంక్షేమం కొత్త చరిత్రను తిరగరాస్తోందని, గతంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వని స్థాయి సంక్షేమాన్ని నేడు ప్రజలు అందుకుంటున్నారని మంత్రి చెప్పారు. జగన్ లో ఫ్రస్టేషన్ కు ఇది కూడా కారణం కావచ్చని ఎద్దేవా చేశారు. ప్రజల్లో అన్ని వర్గాల్లో పాజిటివ్ వస్తే తన పరిస్థితి ఏమీ మిగలదు అని ఇలా వ్యవహరిస్తున్నాడు అనిపిస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు. 'దేశంలో నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్లు పింఛన్లు ఇచ్చే ప్రభుత్వం మరొకటి ఉందా? ఈ నెలతో కలిపి దగ్గర దగ్గర రూ. 40 వేల కోట్లు కేవలం పింఛన్లపై ఖర్చు చేశాం. ఇది కాదా సంక్షేమం? తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ ఆర్థిక సాయం చేశాం. దీనికి దాదాపు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశాం. నాకు డబ్బులు పడలేదు అని ఎవరూ చెప్పే పరిస్థితి లేకుండా చేశాం. దీన్ని ఏమంటారు? 204 అన్న క్యాంటీన్లు పెట్టాం.... ఇప్పటికి 4 కోట్లమందికి పైగా భోజనాలు చేశారు. అంటే జగన్ భాషలో పేదల కడుపునింపడం సంక్షేమం కాదా? 47 లక్షల మంది అన్నదాతల ఖాతాల్లో దాదాపు రూ.3200 కోట్లు వారి అకౌంట్లో జమ చేశాం .....ఇది రైతు సంక్షేమం కాదా? ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నాం. జగన్ కళ్లు మూసుకుని సంక్షేమం లేదు అని పదే పదే గోల పెట్టి... అదే నిజం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం.... పోలీస్ రిక్రూట్‌మెంట్ చేస్తున్నాం...పెట్టుబడుల తెచ్చి మళ్లీ పారిశ్రామిక రంగంలో ఊపు తెచ్చాం. ఇవన్నీ కనిపించడంలేదా ?ప్రతి వర్గానికి సాయంగా నిలుస్తున్నా.. ఉచిత ఇసుక తెచ్చి నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలి. ప్రభుత్వాలను పశ్నించాలి. ప్రజల కోసం పనిచేయాలి. కానీ జగన్ కు తన సొంత ఉనికి, ప్రయోజనాలు తప్ప మరేమీ పట్టవు. ఇలాంటి రాజకీయ పార్టీలు చరిత్రలో మనుగడ సాగించలేదు.. జగన్ యాక్సిడెంటల్ చీఫ్ మినిస్టర్ గా చరిత్రలో నిలిచిపోతారు ప్రజలు కూడా ఇలాంటి వారి పట్ల చైతన్యంతో ఉండాలి. మంచి చెడు చూడాలి' అని మంత్రి పార్థసారథి చెప్పారు.

## ఇండియా కూటమి కీలక భేటీ - రాహుల్ నివాసంలో నేతలకు డిన్నర్

మొదటి పేజి తరువాయి



తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజే వెల్లడించారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను చేపట్టారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలను సమావేశంలో తాను ప్రస్తావిస్తానన్నారు. బిహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లనే తిరిగి గెలిపించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. తనకు కూడా రాహుల్ గాంధీ నుంచి పిలుపు వచ్చిందని, ఆగస్టు 7న జరిగే సమావేశానికి హాజరవుతానని సీపీఐ నేత డీ రాజా చెప్పారు. సమావేశ ఎజెండా ఏమిటనేది ఇంకా తెలియదన్నారు. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

### ఆ అంశాలపై ఈసీ సమాధానాలు చెప్పాలి : ప్రియాంకా చతుర్వేది

బిహార్‌లో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలో లక్షలాది ఓటర్ల చేరికతో ముడిపడిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సమాధానాలు రావాల్సి ఉందని శివసేన (ఉద్ధవ్) నాయకురాలు ప్రియాంకా చతుర్వేది అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో 45 లక్షల మంది ఓటర్లను ఎలా చేర్చారు? చివరి గంటలో ఓటరు జాబితాల నుంచి 70 లక్షల మంది ఓటర్లను ఎలా తొలగించారు? అనే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలని ఆమె కోరారు. ఈ అంశాలను ఆగస్టు 7న రాహుల్ గాంధీ నివాసంలో జరిగే భేటీలో ప్రస్తావిస్తామన్నారు. బిహార్‌లో ఓటరు జాబితాల నుంచి ఓటర్ల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారు? బిహార్‌కు చెందిన వలస కూలీల ఓట్లకు ఎందుకు ఎసరు పెడుతున్నారు? అనే అంశాలపై క్లారిటీ రావాల్సి ఉందని ప్రియాంకా చతుర్వేది చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి సహా ఏ అంశంపైనా జవాబుదారీగా పార్లమెంటుకు బదులిచ్చేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధపడటం లేదన్నారు. భారత ప్రజల రక్తాన్ని పణంగా పెట్టి, కేవలం డబ్బుల కోసం పాకిస్థాన్‌తో టీమిండియా క్రికెట్ మ్యాచ్‌లకు మోదీ అనుమతించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ వల్ల చోటుచేసుకున్న రక్తపాతాన్ని మరువరాదన్నారు.

### రెండోసారి కూటమి భేటీ

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి ఇండియా కూటమి భేటీ కానుండటం ఇది రెండోసారి. జులై 19న జరిగిన కూటమి వర్చువల్ సమావేశంలో దాదాపు 24 మంది పాల్గొన్నారు. హాజరైన నేతల్లో శరద్ పవార్ (ఎన్‌సీపీ - ఎస్‌పీ), తేజస్వి యాదవ్ (ఆర్‌జేడీ), జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రే తదితరులు ఉన్నారు. కాగా, శనివారం రోజు రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్ చేశారు. కర్ణాటకలోని ఒక లోక్‌సభ స్థానంలో మొత్తం 6.50 లక్షల మంది ఓటర్లు ఉండగా, 1.50 లక్షల మంది ఫేక్ అని తమ పార్టీ గుర్తించిందని ఆయన వెల్లడించారు. ఆధారాలు ఉండబట్టే దీనిపై ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నానని చెప్పారు.

## బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం..

మొదటి పేజి తరువాయి



క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడటంతో ఆరుగురు కార్మికులు మృతి చెందారని అన్నారు. ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై అధికారులతో సీఎం మాట్లాడారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

### ఈ ఘటన తీవ్రంగా కలచివేసింది: మంత్రి నారా లోకేష్

బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలవడం తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: మంత్రి కొలుసు పార్థసారథి

బల్లికురవ క్వారీ ప్రమాదంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలంటూ కలెక్టర్‌కు సూచించామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు.

### క్వారీ ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి

బాపట్ల జిల్లాలో గ్రానైట్ క్వారీ ప్రమాదంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో రాయిపడి ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రులు సానుభూతి తెలిపారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

### బాధ్యులపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర..

బల్లికురవ క్వారీ ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ప్రమాదంపై తక్షణమే విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## సత్యం వధ!



ప్రస్తుత రాజకీయ, సాంస్కృతిక వాతావరణంలో నకిలీ వార్తలు, అబద్ధాలు అసంఖ్యాకంగా ప్రచారంలోకి వస్తున్నాయి. ఈ స్థితిలో సగటు మనిషి సొంత భావనలను, వాస్తవాల ఆధారంగా మాట్లాడే సామర్థ్యాన్ని కోల్పోతున్నాడు. తిమ్మిని బమ్మిని చేసే పరిస్థితులూ వైఖరులకు లొంగిపోతున్నాడు. అలా మనుషులు వాస్తవాలను నిర్లక్ష్యం చేయడం, హేతుబద్ధత స్థానాన్ని భావోద్వేగాలు ఆక్రమించడం వల్ల సత్యానికి విలువ లేకుండా పోయింది. వర్తమానంలోని ఈ దుస్థితిని 'పోస్ట్-ట్రూత్' స్థితి లేదా 'సత్యానంతర ప్రపంచం' అంటున్నారు. ఇరవయ్యో శతాబ్దంలో మానవ చరిత్రలో అత్యంత దారుణమైన రెండు అంశాలు ముందుకు వచ్చాయి. అవి... సత్యాన్ని ఉల్లంఘించడం, వాస్తవాలను కలుషితం చేయడం. హన్నా ఆరెంట్ తన 'ది ఆరిజిన్స్ ఆఫ్ టోటలిటేరియనిజం' పుస్తకంలో- నిజానికి, అబద్ధానికి తేడా తెలుసుకోలేని వ్యక్తులే నిరంకుశత్వానికి ఆదర్శవంతులంటారు. ఈ ప్రకటన నేటి కాలానికి మరింతగా వర్తిస్తుంది. జార్జ్ ఆర్వెల్ చెప్పినట్లు- సర్వత్రా మోసం ఆవరించిన రోజుల్లో సత్యాన్ని చెప్పడమే ఒక విప్లవాత్మక చర్య అవుతోంది. 'పోస్ట్-ట్రూత్' స్థితిలో వాస్తవాలకంటే వ్యక్తిగత భావోద్వేగాలు, అభిప్రాయాలు ప్రజాభిప్రాయాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. అంటే ప్రజలు తమకు నచ్చినట్టు ఉండే వాటినే నిజాలని నమ్ముతారు. దాంతో వారి నిర్ణయాలు తప్పుదారి పడతాయి. దానివల్ల అంతిమంగా సమాజమే నష్టపోతుంది. ప్రస్తుతం వాస్తవాల కంటే భావోద్వేగాలు, నమ్మకాలు లేదా వ్యక్తిగత కథనాలు ప్రజాభిప్రాయాలను రూపొందించడంలో ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. ఉద్ధృత ప్రచారం, తప్పుడు సమాచారం లేదా భావోద్వేగ కథనాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల సందర్భంలో ఈ 'పోస్ట్-ట్రూత్' భావన మరింత స్పష్టంగా కనిపిస్తోంది.

పశ్చిమాసియా యుద్ధంలో...

ఇజ్రాయెల్, ఇరాన్, వాటి మిత్రులు సమాచార యుద్ధంలో తలమునకలయ్యాయి. వార్తా కథనాలను నియంత్రిస్తూ ప్రపంచ దృష్టిని తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. భయం, కోపం, సానుభూతిని రేకెత్తించే కథనాలు తయారవుతున్నాయి. వాస్తవాలు మరుగునపడుతున్నాయి. బూటకపు, భావోద్వేగ అంశాలను సామాజిక మాధ్యమాలు వేగంగా వ్యాప్తి చేస్తున్నాయి. సత్యాన్ని గుర్తించడం కష్టతరం చేస్తున్నాయి. ఇజ్రాయెల్, ఇరాన్ రెండు దేశాలూ తమకు అనుకూలమైన కథనాలను రూపొందించి ఉద్ధృతంగా ప్రచారంలోకి తెచ్చాయి. ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయడానికి సన్నాహాలు చేస్తోందని, అది తన అస్తిత్వానికి ప్రమాదమని ఇజ్రాయెల్ తన దాడులను సమర్థించుకుంది. స్వదేశీయుల్లో భయాన్ని రేకెత్తించి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తనకు మద్దతు పెంచుకుంటున్నారు. ఇజ్రాయెల్ వాదనలకు కొన్ని పాశ్చాత్య ఇంటెలిజెన్స్ నివేదికలు విరుద్ధంగా ఉన్నాయి. ఇరాన్ అణు బాంబులను సిద్ధం చేయట్లేదని అవి చెబుతున్నాయి. ఇరాన్ అనుకూల వర్గాలేమో ఇజ్రాయెల్ నగరాలపై తమ క్షిపణి దాడులను అతిశయోక్తులతో వర్ణిస్తూ- ధ్రువీకరించని వీడియోలు, ఫోటోలను ప్రచారంలోకి తెచ్చాయి. ఇజ్రాయెల్ సైతం నకిలీ దృశ్యాలను సృష్టించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఏఐ సాయంతో తయారుచేసిన, మార్చిన వీడియోలూ సోషల్ మీడియా పోస్టులు సమాచార యుద్ధాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్తున్నాయి. సమాచారంలో సత్యం కంటే కూడా దాని ప్రభావమే ముఖ్యమవుతోంది. అంతర్జాతీయ ప్రతిస్పందనలను అది మార్చేస్తోంది. ప్రజలు తమ విధేయతకు సరిపోయే విషయాలను వాటి వాస్తవికతతో సంబంధం లేకుండా నమ్ముతున్నారు. దాంతో ఎవరు బాధితులు, ఎవరు ఆక్రమణదారులనే నిజానిజాలు చీకటిలోకి జారిపోతున్నాయి.

ట్రంపే అతిపెద్ద ఉదాహరణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలు 'పోస్ట్-ట్రూత్' భావనకు బలమైన నిదర్శనాలు.

## ఎల్ పి ఆర్ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమైన ఎల్ పి ఆర్ ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగానిర్వహించబడింది. బుద్దారం గ్రామానికి చెందిన లింగంపల్లి వేణుగోపాల్ రావు సొంతంగా నిర్మించిన ఈ హాల్‌ను జయశంకర్ భూపాలపల్లి శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావుప్రారంభించారు.ప్రారంభోత్సవ సందర్భంగా కన్వెన్షన్ హాల్ యాజమాన్యం ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి హాల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రజలకుఉపయోగపడుతుందని.పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం శుభ్రంగా, విశాలంగా ఉండే హాల్స్ అవసరం.ఈ కన్వెన్షన్ హాల్ అవసరాన్ని తీర్చగలదు అని అన్నారు.కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, కన్వెన్షన్ హాల్ యాజమాన్యం, స్థానికులు పాల్గొన్నారు.

## బీసీలంతా ఏకం కావాలి

ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్



**అక్షర విజేత, పరకాల/ హన్మకొండ :** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో వెలంపల్లి గ్రామంలో గ్రామ కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. బీసీలు అంతా ఏకమయే సమయం ఆసన్నమైందని రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలంటే మనమంతా ఏకతాటిపై ఉండి ఏకం కావలసిన అవసరం ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీసీల సత్తా చాటాలని మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల బీసీ నాయకులు కోడెల సతీష్, ఏదునూరి లింగన్న, చిర్ర హరీష్, కాసగాని సాయికుమార్, రాస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య మనవడు, మనమరాలను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



**అక్షర విజేత, పరకాల/ హన్మకొండ :** ఆదివారం రోజు పరకాల మున్సిపల్ 2వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య కూతురు,అల్లుడు గార్ల కుమారుడు మొదటి పుట్టినరోజు, కుమార్తె కర్ణ వేధన గుడేప్పాడ్ లోని యస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో జరగగా ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సుధాకర్ - సుధాకర్ రెడ్డి , పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ బండి సదానందం గౌడ్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె లక్ష్మణ్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ గౌడ సంఘం ప్రెసిడెంట్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె లక్ష్మణ్ గౌడ్ జన్మదినాన్ని ఆదివారం మల్కాజిగిరి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయడం మరియు ప్రజా సేవే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని పల్లె లక్ష్మణ్ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'గేటువాల్ గుంత పైకప్పు వేయరా'




**అక్షరవిజేత, రాయికల్ :** 'గేటువాల్ గుంత పైకప్పు ఇంక ఎన్నినాళ్లో' అని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని మూడవ వార్డులో రాయికల్ జగిత్యాల మెయిన్ రోడ్డు అనుకొని పురపాలక సంఘం మంచినీటివాటర్ ట్యాంక్ కు వెళ్లే మూలమలుపు దారిలో గల ట్యాంక్ నుంచి వచ్చే నీటిని సరఫరా చేసే గేటువాల్ గుంత పైకప్పు చాలా రోజులుగా లేదని, తరచుగా పిల్లలు సైకిల్ నడుపుకుంటూ గుంతలో పడిపోవడం, ద్విచక్ర వాహనాలు, కార్లు, పశువులు, దారి పోదురుల నడిచేవారు ప్రమాదవశాత్తు పడి ఇబ్బందులకు గురవుతున్నారు, రాత్రిపూట గేట్వాల్ గుంత సరిగ్గా కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. గతంలో చాలా సార్లు పురపాలక సంఘం అధికారులకు విన్నవించామని అధికారులు నుండి స్పందన కరువైందని, జరిగినా ప్రమాదాలు జరగకుండా గేటువాల్ పైకప్పును నిర్మాణం చేయాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అపరిశుభ్రంగా ఉన్న సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం

చెత్తా చెదారంతో నిండిపోయిన ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు

దోమలు, ఈగల తో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం

ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలంటున్న ప్రజలు

పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయ పరిసరాలు చెత్తా చెదారంతో నిండిపోయి ఉండడంతో రైతులు, ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదర్శంగా ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు చెత్తా చెదారంతో నిండిపోవడంతో ఈగలు, దోమలు ఉండి ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో చెత్తాచెదారం కుళ్లిపోయి అక్కడి పరిసరాలలో దుర్వాసన వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తా చెదారంతో నిండిపోయిన ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఈగలు దోమలు ఉండడంతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నీ వెంటే ఉండి నిన్ను ప్రోత్సహించే వాడే స్నేహితుడు

స్నేహితుల దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ మండలం ప్రెస్ క్లబ్ జె. ఏ. సి. ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు ఒకరినొకరు "స్నేహబంధరక్షలు" కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ కృష్ణుడు, కుచేలుడు (సొదాముడు)ల యొక్క త్యాగమైనా పవిత్ర స్నేహమును గుర్తు చేసుకుంటూ, స్నేహమంటే భుజం మీద చేయి వేసి నడవడమే కాదు, నీకున్న కష్టాలు వచ్చినా నీ వెంటే నేనున్నా అని భుజం తట్టి చెప్పడమే స్నేహం. ఎన్ని బంధాలు ఉన్నా, మన భావాల్ని స్నేహితులతో పంచుకోవడంలో ఆనందం వేరు. స్నేహబంధం అనేది జీవితానికి నిలువెత్తు నిదర్శనం అని పాత్రికేయ మిత్రులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వావిరవి, పాత్రికేయ మిత్రులు కడకుంట్ల జగదీశ్వర్,మచ్చ శేఖర్ , నాగిరెడ్డి రఘుపతి, చింతకుంటసాయికుమార్, గంగాధర సురేష్, సింగిడి శంకర్, బొంగోని శ్రీనివాస్, వాసం లింబాద్రి,తీగుళ్ల గోపాల్ రెడ్డి, గన్నవరం గంగాధర్, ఎండి.రసూల్, ఉదుముల సంజీవ్, ఇమ్మడి విజయ్ కుమార్, గంట్యాల ప్రవీణ్ కుమార్, సింగర్ శ్యాంసుందర్, గజ్జలపల్లి సరేష్, దుగ్యాల రామపతిరావు ఎం.డి. షాకీర్, ఎండి. రషీద్ తదితరులు పాల్గొన్నారు.




## సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో క్రీడా పోటీలను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని జింఖానా గ్రౌండ్స్ లో ఆదివారం మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మా ఆఫ్ సీజన్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్‌షిప్ 2025 క్రీడా పోటీలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. 30 సంవత్సరాలు పైబడిన పురుషులు మరియు మహిళలకు నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడలకు వయసుతో సంబంధం లేదని ఆరోగ్యవంతమైన జీవితానికి క్రీడలు ఆడటం చాలా మంచిదని దీనివల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం మరియు క్రీడా స్ఫూర్తి పెరుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం పలు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన మెడల్స్ తో ప్రదానం చేశారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో




ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్ మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అప్రోచ్ రోడ్ల ఆక్రమణ

చెరువు దత్తత పేరుతో ఉస్మాన్ కుంట చెరువు బఫర్ జోన్ లో విల్లాల నిర్మాణం

**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపల్ పరిధిలో గాగిల్లాపూర్ నందు ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పేరిట విల్లాల నిర్మాణం నందు ఉస్మాన్ కుంట ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణ అక్రమ విల్లాస్ నిర్మాణాలు సర్వేనెంబర్ 214 ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి దుండిగల్ ఎంఆర్, కమిషనర్ కార్యాలయంలో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ ఆంజనేయులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 201,202,203,204,205, 206, 207,208,212వ లో గాగిల్లాపూర్ గ్రామం, దుండిగల్ మండల్లో (proc No 2975/MED/PLG/HMDA/2021) హెచ్ఎండిఏ అనుమతులతో 70 ఎకరాల్లో విల్లాస్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వెంకట ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ వారు 70 ఎకరాల్లో 800 విల్లాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. హెచ్ఎండిఏ ప్రాథమిక అనుమతులు ఆధారంగా లేక ఐడి (2800/%జుచీ%/16) ఉంది. ఈ ప్రాజెక్టు మధ్యలో ఎండి ఉస్మాన్కుంట 6.816 ఎకరాల్లో ఉన్నది ప్రాజెక్టు మధ్యలో చెరువు ఉన్నందున ఇరిగేషన్ శాఖ నుండి అనుమతులు తీసుకున్నారు. అదేవిధంగా చెరువును ప్రణీత్ వారు దత్తత తీసుకున్నామని పేరుతో చెరువు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ కాపాడకుండా ఎఫ్టిఎల్లో నిర్మాణం చెరువు యొక్క బఫర్ జోన్ లో 8 విల్లాలు నిర్మాణం పూర్తి దశకు వచ్చినాయి, అంతేకాకుండా రెండు నాలాల్లో ఒక నాలా ఆక్రమణకు గురైంది పనులు చేయడం బఫర్ జోన్ లో రోడ్ల నిర్మాణం పెద్ద నిర్మాణం జరుగుతున్న ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు తెలిసినా కూడా చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారు, చెరువు యొక్క మౌలిక స్వరూపం మార్చడమే కాకుండా ఎఫ్టిఎల్-బఫర్ జోన్ నందు అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, 214లో 20 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణ: సర్వేనెంబర్ 214 నందు ప్రభుత్వ స్థలం ప్రణీత్ ప్రణవ్ ఎంట్రన్స్ వైపు నుంచి చెరువు నాల దాకా దాదాపు రెండు ఎకరాలు ఆక్రమించుకున్నారు ప్రాజెక్టుకోకి అప్రోచ్ రోడ్డు గా , నిర్మాణానికి రోడ్డుగా ఆక్రమించుకొని వాడుకుంటున్నారు కావున తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి కాపాడాలని, ప్రభుత్వ భూమి కబ్జా గురించి దుండిగల్ రెవెన్యూ అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఉస్మాన్ కుంట ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణ అక్రమ నిర్మాణాలు మరియు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న




ప్రణీత్ గ్రూప్ పై చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమి చెరువును కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు

## కుషాయిగూడ కూరగాయల మార్కెట్ లో ఘనంగా బోనాల ఉత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన విఠల్ నాయక్..



**అక్షర విజేత మేడ్చల్ జిల్లా :** కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్ యార్డులో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి దీనికి ముఖ్యఅతిథిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కుషాయిగూడ కూరగాయల మార్కెట్ లో బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ-- కూరగాయల మార్కెట్ వ్యాపారులకు, కుషాయిగూడ వాసులకు బోనాల శు భాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి మెలిసి, శాంతియుతంగా బోనాలు జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతులు, వ్యాపారులు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలని అమ్మవార్లను ప్రార్థించానన్నారు.మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్ , కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డిఈకార్యక్రమంలోఅతిథులు పాల్గొన్నారు.కుషాయిగూడ మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ సభ్యులు సుధాకర్, వెంకటేష్, పి నర్సింహ రెడ్డి, రవి నాయక్, ఉప్పల లింగయ్య, కుమారయ్య, రమేష్ గౌడ్, యాదగిరి, రఘు, కె శ్రీను, లడ్డ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వి ఎన్ ఆర్ గార్డెన్స్ లో వినయ్ కుమార్ శివాని వివాహ మహోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి, గోగిఖర్ శివకుమార్ తదితరులు..



**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని విఎన్ఆర్ గార్డెన్స్‌లో వైభవంగా జరిగిన వివాహ వేడుకజిహెచ్ఎంసి అధికారి వినయ్ కుమార్ %ం% శివాని వివాహ మహోత్సవం ఇటీవల విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శుభ సందర్భానికి కాప్రా డివిజన్ యువ నాయకుడు గోగికర్ శివకుమార్ హాజరై, నూతన వధూవరులనుఆశీర్వదించారు.ఈ వేడుకలో కార్పొరేటర్ ప్రభుదాస్ , డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , ప్రముఖ పత్రికా విలేకరులు చంద్రమోహన్ , రమేష్ , మహేందర్ మరియు ఇతర రాజకీయ, మీడియా ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుక సందర్భంగా అందరూ వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఘనంగా జరిగిన ఈ వేడుకలో అందరి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది..

# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు....



డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు.







**కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం.**

**బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది.**

**22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.**

**95 లక్షల రేషన్ కార్డులు, 51 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం అమలు.**

**ముదిగొండ మండలం కమలాపురంలో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి, పెదమండవ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం.**

**అక్షర విజేత ముదిగొండ :-** కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు. నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని, ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏ.పి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. పేదప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు. మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎస్సి ఎస్టి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేలా 104 యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గోదాముల ద్వారా రైతులు పండించే వరి, ఇతర పంటల స్టోరేజీ సమస్య తీరుతుందని అన్నారు. ఉగాది నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని అన్నారు. 500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్ లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నా మని అన్నారు. ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వెయ్యాలి

**ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి మండల కేంద్రాలలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో అనేక సమస్యలు దశాబ్దాలుగా ఉన్నాయని వాటిని పాలకులు పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల మూలంగా ప్రజలుటైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. అంటూ వ్యాధులు,విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామ, పట్టణలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పి.హెచ్.సి సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని వార్డులలోవైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

# రాజకీయ మైలేజ్ కోసమే విద్యారంగంలో రేవంత్ రెడ్డి కొత్త హామీలు

**ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి.**

**పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి.**

**ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి.**

**విద్యాశాఖ మంత్రిని నియమించాలి.**

**కాంపాటి పృధ్వి, ఎస్.అనిల్ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రాజకీయ మైలేజ్ కోసమే విద్యారంగంలో రేవంత్ రెడ్డి కొత్త హామీలు ఇస్తున్నారని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కంపాటి పృధ్వీ, ఎస్.అనిల్ విమర్శించారు. ఈ రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎసు) సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా నాయకులు భీమనపల్లి ప్రకాష్ అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ పిడిఎస్యు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు. అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు ఐతరాజు నవీన్, ఉత్తరాది నితిన్, పవన్, పేర్ల మనీషా,విజయ్, సయ్యద్ వాజిద, మహమ్మద్ అలీ, జాన్ సైదా, గద్దల శృతి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జాతి అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతోంది

**రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు నారాయణ గౌడ్**



**అక్షర విజేత ఖమ్మం:-** గోపా ఖమ్మం జిల్లా అధ్వర్యంలో గౌడ్ విద్యార్థి విధ్యార్థినీలకు 2024-25 విద్యలొ ప్రతిభ కనపరిచిన వారికి పురాస్కారాలు, సత్కారాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ గౌడ్, హజరయినారు. నాయుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనెక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ముఖ్యంగా విద్యపై భారీగా నిధులు ఖర్చు చేస్తుందని ఈ సమయంలో బలహీనవర్గాల పిల్లలు ముఖ్యంగా గౌడ్ జాతి బిడ్డలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. ప్రభుత్వం బలహీనవర్గాల కొసం 42% రిజర్వేషన్లు కల్పిస్తుందని తద్వారా విధ్యా ఉపాధి అవకాశాలతొ ఆర్ధిక పరిస్థితి మేరుగుపడుతుందన్నారు. పిల్లలందరు మంచిగా చదువుకొవాలని కొరారు. బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ పిల్లలందరు బాగా చదువుకొవాలని, గౌడ్ పిల్లల విద్యను ప్రొత్సహించడానికే గోపా ఏర్పడిందని, ప్రభుత్వం కూడా గౌడ్ కులం పరిస్థితి మేరుగుపడటానికే స్థలం కేటాయించిందన్నారు. త్వరలో గౌడ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతుందని తెలిపారు. రాష్ట్ర గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ గోపా స్థాపించి 50 సంవత్సరాలు అయిందని ఈ సందర్భంగా గోపా స్వర్ణోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని దానిలొ భాగంగా ప్రతిభ కలిగిన సత్కారాలు మరియు సన్మానాలు సామాజిక కార్యక్రమాలు గౌడ్ బిడ్డల కొసం చేస్తున్నదని తల్లిదండ్రులు పిల్లలని చదువుకొవడానికి ప్రొత్సహించాలని కొరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ గోపా ఖమ్మం జిల్లా గౌడ్ ల చైతన్యం కొసం, కుల అభివృద్ధి కొరకు పిల్లలు విద్యలొ రాణించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించుచున్నదని తెలిపారు. గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ పిల్లలందరు విద్యలొ ప్రతిభ కనబరచి ప్రజలకు సేవ చేసె ఉద్యోగాలు పొందాలని ఎన్ని ఇబ్బందులు ఉన్న చదువుని మాన వద్దని ఎమైన ఇబ్బందులు ఉంటే గోపా దృష్టికి తీసుకురావలని తెలిపారు. ఈ కార్యక్రమాలొ గోపా కోశాధికారి గందు యాదగిరి గౌడ్, గోపా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ ప్రవీణ్ గౌడ్, డాక్టర్ రాం ప్రసాద్ గౌడ్, డాక్టర్ రణధీర్ గౌడ్, డాక్టర్ కట్టా శివాజీ గౌడ్, డాక్టర్ గొపగాని సురేందర్ గౌడ్, గుడిద శ్రీనివాస్ గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, అమరగాని వేంకటేశ్వర్లు గౌడ్, వద్దేబొయిన నరసింహ రావు గౌడ్, బిచ్చాల తిరుమల రావు గౌడ్, కట్టెకొల వెంకన్న గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బొల్లికొండ దర్గయ్య గౌడ్ సూర్యపేట జిల్లా నుండి గోపా అధ్యక్షులు బూర రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా వంపుగూడలో ఘనంగా నల్ల పోచమ్మ

# బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహొత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన అక్షయ కార్స్ ఓనర్ గోగిఖర్ నవీన్ కుమార్ మరియు టీం శివ సభ్యులు తదితరులు..**



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ వంపుగూడలో జరిగిన నల్ల పోచమ్మ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో డివిజన్-1 టిఆర్ఎస్ యువ నాయకుడు గోగికార్ శివకుమార్ పాల్గొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో అక్షయ కార్స్ వింటేజ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ నవీన్ కుమార్ కూడా హాజరై ఆశీర్వాదాలుపొందారు. కార్యక్రమంలో టీం శివ కాప్రా సభ్యులు కిరణ్ కుమార్, సాయి కృష్ణ, గంగారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఘనత కలిగించారు. గుడి కమిటీ సభ్యులు గౌరవపూర్వకంగా శాలువాలు వేసి విచ్చేసిన అతిధులను సన్మానించారు.

# అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగల పట్టివేత

**రెండు బోలోరా వాహనాలు స్వాధీనంలి**





**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురం గ్రామ సమీపంలో ఆదివారం. తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా టేకు దుంగల ను తరలిస్తుండగా వెంకటాపురం అటవీశాఖ అధికారులు రెండు బోలోరా వాహనాలను అధికారులు అడ్డగించారు. ఒక వాహనం రామచంద్రపురం గ్రామ సమీపంలో అడ్డగించగా. మరో వాహనాన్ని, వెంకటాపురం శివాలయం వద్ద అడ్డగించారు. ఈ వాహనాలల్లో ఒక్కొక్క వాహనాల్లో 8 టేకు దిమ్మలు లభ్యమయ్యాయి. స్వాధీనం చేసుకున్న టేకు కలప సుమారుగా రూ. నాలుగు లక్షల పై గా ఉంటుందని వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శుద్ధపల్లి వంశీకృష్ణ తెలిపారు. పట్టుబడిన వాహనాలను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలపై కేసు నమోదు చేసి సంబంధిత నివేదికను ఫారెస్ట్ ఉన్నత అధికారులకు అందించారు. ఈ దాడిలో రామచంద్రపురం. సెక్షన్ ఆఫీసర్లు. బీట్ ఆఫీసర్లు. లక్ష్మయ్య. శేషు.. బేస్ క్యాంప్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల వాల్ పోస్టర్‌ను

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,చేతుల మీదుగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ, "బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, మన ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు:శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రెడ్డిగల్ల రత్నం,తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు జిల్లాల లక్ష్మయ్య, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రెడ్డిగల్ల సుమన్, మాజీ సర్పంచ్ బాట సురేష్ లింగం సురేష్, ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, నరసింహ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రోడ్ సేఫ్టీపై అవగాహన






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** నగర ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో టాప్ డ్రైవర్ ఇండియా వ్యవస్థాపకుడు నరేశ్ రాఘవన్ నేతృత్వంలో రోడ్ సేఫ్టీ ఎక్స్‌పో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాల పాటించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వివిధ ప్రదర్శనలు, పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి జి. శంకర్ రాజు మరియు ఉప రవాణా కమిషనర్ సి. రమేష్ హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, మైనర్ల చేత వాహనాల నడపడం వంటి విషయాల్లో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ మాన్ లోకేంద్ర, టీం రోడ్ స్క్వాడ్ శ్రీహర్ష, రోడ్ వారియర్ అరుణ్ బత్తుల, డ్రైవ్ సేఫ్ హైదరాబాద్ నుండి సైలేష్ వంటి అనేక రోడ్ సేఫ్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం కలిసి రహదారి భద్రతను మెరుగుపరచడానికి చేస్తున్న సమిష్టి ప్రయత్నానికి ప్రతిబింబంగా నిలిచింది.

## సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ స్లాబ్ వేసిన ఆనందం లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లేమూర్ గ్రామం లో మంచాల. శంకరమ్మ, నిరుపేద కుటుంబం వారికీ నియోజకవర్గం ఇంచార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి , మాజీ యూత్ అధ్యక్షులు డీల్లి శ్రీధర్ ముదిరాజ్, వారి ఇల్లు వాకబు చేసి గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యడం జరిగింది,ఈ సందర్భంగా శంకరమ్మ, మాట్లాడుతూ సొంత ఇంటి కళ సకరమైన వేల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, మేము కూలి పనులు చేసుకొని బతకొటోళ్ళం మాకు ఇల్లు వచ్చినందుకు అదృష్టవంతుళ్ళము పూరిగుడిసెల్లో కాలం వెళ్లదీసిన పేదలకు ఇందిరమ్మ ఇళు ఎన్నో ఏళ్ల సొంతింటి కల నెరవేరిందంటూ లబ్ధిదారుల హర్షం క్రమం తప్పకుండా బిల్లులు అందుతున్నాయని సంతోషం ఆత్మగౌరవంతో బ్రతికేలా సొంత ఇల్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలికారు ఈ కార్యక్రమం లో లేమూర్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మూల ఇంద్రారెడ్డి, మహమ్మద్. రహీమ్, గూడూరు మధుకర్ రెడ్డి, ఎలుక కరుణాకర్ రెడ్డి,చిన్నగాళ్ల రాజ భూషణం, కోమటి శ్రీనివాస్,మంచాల యాదయ్య, మంచాల స్వామి, పీటర్ తదితరులు పాల్గొనరు,

## బెల్లంపల్లి 33 వ వార్డులో నీళ్ల సమస్యను పరిష్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోలు శ్రీనివాస్

మున్సిపల్ కమిషనర్ రమేష్ సహకారంతో





**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి, మిషన్ భగీరథ నీటి సరఫరా వారం రోజులు బంద్, అని తెలిసి నీళ్లుగా లేక ఇబ్బంది పడుతున్న 33 వ వార్డు ప్రజలు తాజా మాజీ కౌన్సిలర్ అండ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ కి తెలుపగా వారు కమిషనర్, రమేష్ తో మాట్లాడి ప్రజల సమస్యలు తెలిపారు. వెంటనే స్పందించిన కమిషనర్ ఆదివారం ఆరు గంటల ప్రాంతంలోనే 33 వ వార్డుకు టాంకర్ పంపించి ప్రజలకు ఎంతో మేలు చేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ తెలిపారు. తమ సమస్యలు తెలుసుకున్న వెంటనే కమిషనర్ తో మాట్లాడి తమ బోరింగ్ చెడిపోయి ఇబ్బంది పడుతున్నాం అని తెలుసుకొని వెంటనే మున్సిపల్ ట్యాంకర్ తెప్పించి, తమకు ఎంతో సహాయం చేశారని దీనికి సహకరించిన కమిషనర్ రమేష్ కు మాజీ తాజా కౌన్సిలర్ పోలు ఉమాదేవికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ కి ఇక్కడి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## సిపిఐ పార్టీ జిల్లా సెక్రటరీ దండి సురేష్ దంపతులకు సన్మానయి

జిల్లా మున్నూరు కాపు సంఘం తరపున చామకూరి





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా సెక్రటరీగా మున్నూరు కాపు బిడ్డ ఎన్నికైన సందర్భంగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ఎదులాపురం వెళ్లి మున్నూరు కాపు సంఘం తరపున సిపిఐ పార్టీ జిల్లా సెక్రెటరీ దండి సురేష్ దంపతులకు పూలమాలవేసి, శాలువాతో సత్కరించడం జరిగినది. మున్నూరు కాపు సంఘం తరపున పార్టీ సెక్రటరీగా పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మున్నూరు కాపు సంఘం పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్ల గట్ల శ్రీనివాస్ రావు, గణేష్, గోపాల్ , మున్నూరు కాపు సంఘం అతిరథ మహా రధులు పారా నాగేశ్వరరావు,పిన్ని వెంకటేశ్వరరావు,మాటేటి నాగేశ్వరరావు,నాగసాయి నగేష్,గీతా వెంకన్న మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి పరమేశ్వరుల కల్యాణ మహొన్నత ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో తేదీ 17 ఆగస్టు 2025 ఆదివారం నాడు జరగబోయే శ్రీ పార్వతి పరమేశ్వరుల కల్యాణ మహొన్నత ఆహ్వాన పత్రిక దేవాలయ కమిటి సభ్యుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవలయకమిటి చైర్మన్ శెట్టి శివ కుమార్, అధ్యక్షులు మయిని ఆనందప్ప, ప్రధాన కార్యదర్శి పట్నం శెట్టి విశ్వనాథ్, కోశాధికారి పవన్, సలహాదారులు నెల్లి కుమార్, తరని మఠం చండిశ్వర్, యదప్ప, సిద్ధప్ప, గిరిధర్, భద్రప్ప, బలరాజ్, శ్రీకాంత్, రవి, భాను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాందేని

ఆదినారాయణ.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాందేని ఆదినారాయణ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అంజనాపురి కాలనీ సమీపంలో గల ఆదిత్య ట్రాక్టర్ గ్యారేజీ లో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు, మెకానిక్ సభ్యుల సమక్షంలో రాందేని ఆదినారాయణను ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు నేను యూనియన్ సభ్యుల కోసం అన్ని విధాల సహకరిస్తూ ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మెకానిక్ లు అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మొదటిసారి అధ్యక్షునిగా ఉన్నప్పుడు యూనియన్ సభ్యులకు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించాను, అదేవిధంగా అకాల మరణం చెందిన మెకానికుల కుటుంబాలకు అందరూ కలిసి ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా నిలబడ్డాము. ఇక ముందు కూడా మెకానికులకు ఎలాంటి సమస్య వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తాను. సమాజంలో ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య నాయకులు అనుముల పుల్లయ్య చారి, సుంకు కృష్ణ, ఎస్. కె. యూసుఫ్, రావి పహాడ్ శ్రీనివాసరావు, కుంచారపు నాగిరెడ్డి, బంధనాదం రాజు, గౌరవ సలహాదారులు, మెకానిక్ సభ్యులు నూతన అధ్యక్షునికి సన్మానం చేశారు.

## ఏదులాపురం ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం









**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :-** మున్సిపాలిటీ ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్ల వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు ఎస్ విజయ్ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో ప్రజలు అనేక సమస్యలకు గురి అవుతున్నారు కనీస మౌలిక సదుపాయాలు అయిన సిసి రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు మిషన్ భగీరథ రైతు బజారు గ్రంథాలయం మినీ స్టేడియం వాకింగ్ ట్రాక్ మక్కా పురుగుల నిర్మూలన మొదలగు సమస్యలను ఈ సమావేశం నందు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎర్రమల శ్రీనివాసరావు సంఘ కార్యదర్శి మున్సిపాలిటీ పరిధిలోని కాలనీ సమస్యలను ఏకరవు పెట్టారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘ అధ్యక్షులు తెలంగాణ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వివక్షతకు గురి అయి అభివృద్ధికి నోచుకోని ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను ఎదులాపురం పరిధిలోని 50 వెంచర్లను కలుపుతూ ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పరిచిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది అని గుర్తు చేశారు. ఆర్టిఐ కమిషనర్ పివి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు కనీస అవసరాలు కోరుకుంటున్నారు అందించాల్సిన బాధ్యత పాలకులది ప్రభుత్వాలది అని అవి సాధించుట కొరకు ప్రజానీకం ఉద్యోగస్తులు పోరాటాల ద్వారానే సాధించుకోవాలి అని కోరినారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేను పాలేరు నియోజకవర్గం నకు చెందిన వాడిని ఈ సంఘానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉంటాను మీరు ఎల్లప్పుడూ నా దగ్గరికి రావచ్చు అని చెప్పారు మక్కా పురుగుల నిర్మూలన తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంత్రి పెట్టుకొని ఎదులపురాని మున్సిపాలిటీగా మార్చి దేశంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు రచించారు అవి పూర్తి చేస్తారు అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు , ఉద్యోగ సంఘం జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గుంటపల్లి శ్రీనివాస్ కస్తాల సత్యనారాయణ అధ్యక్షులు కార్యదర్శులు వర్ష పుల్లయ్య రవికుమార్, మోదుగు వేలాద్రి, అధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు బి శోభన్ జయపాల్ కిషన్ నాయక్ దరావత్ రాములు ఎన్.శంకర్ కోశాధికారి గందసరి మల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి వై దేవయ్య ప్రచార కార్యదర్శి తిరుమలపల్లి శ్రీనివాసులు మహిళా కార్యదర్శి డి నాగమణి రాణి శ్రీదేవి ఉపాధ్యక్షులు కార్యదర్శులు టి వెంగళరావు మద్ది పుల్లయ్య గుండ మధుకర్ రెడ్డి తెగుళ్ల శ్రీనివాస్ గుంటి మల్లికార్జున్ జె వీరన్న వై సాయిబాబా, కిషన్ నాయక్ రాముడు నాయక్ సుంకర శ్రీనివాస్ మొదలుగువారు పాల్గొన్నారు.నా

## కేయూ దూరవిద్య పీజీ, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎస్ డి ఎల్ సి ఈ స్టడీ సెంటర్ - పీజీ అన్ని సబ్జెక్టులు, డిగ్రీ అన్ని కోర్సులు అందుబాటులో కలవు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య ఎస్ డి ఎల్ సి ఈ పిజి డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకుగాను ఈనెల 11వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీలో అన్ని సబ్జెక్టులలో చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీజీ చేసేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-770 ద్వారా, మరియు డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-043 ద్వారా ఆన్లైన్ లో www.sdlceku.co.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జతచేసి 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అక్కడ కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్లో అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకై ప్రభుత్వం చేయూత









జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహిళలకు పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం విస్తృత స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా మోస్రా, చందూర్ మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం అని అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడమే కాకుండా, ప్రస్తుతం వారిని ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు చేస్తోందని అన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటు వంటి వాటి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. మహిళలు లాభదాయకమైన వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తూ, వారికి భద్రత కల్పిస్తోందని అన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, లోన్ బీమా వర్తింపజేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో కూడా మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. పేదలు కడుపు నిండా భోజనం చేయాలనే సదాశయంతో తెలంగాణాలోని తమ ప్రభుత్వం దేశంలోనే మరెక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. 60 సంవత్సరాల వయస్సు దాటిన మహిళలకు ఇదివరకు స్వయం సహాయక సఘాలలో సభ్యత్వం ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక వారికి కూడా సభ్యత్వాలు కల్పిస్తూ ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకునే వారికి లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందించేలా ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి, ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇదివరకు కేవలం నాలుగు మండలాలతో కూడిన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో, పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని అన్నారు. కొత్త మండలాలలో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతులతో కూడిన మండల కార్యాలయాల సమీకృత భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, లబ్దిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారికి ఆయా దశలను అనుసరిస్తూ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా మాఫీ చేస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని సూచించారు. కాగా, పోడు పట్టాలను ఇప్పటికే అర్హులను గుర్తించి పంపిణీ చేశామని, ఇంకనూ కొంతమంది అర్హులు మిగిలి ఉన్నందున వారికి కూడా పోడు పట్టాలు అందించేందుకు చొరవ చూపాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కోరగా, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీలు, సహకార సంఘాల చైర్మన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం ప్రాంగణంలో కలం స్నేహం అసోసియేషన్ వారు నిర్వహించిన సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ "స్నేహం అనేది మానవ జీవితంలో అత్యంత విలువైన సంబంధం అన్నారు. కలం ద్వారా స్నేహం పెంచుకుంటూ, భావాల పరస్పర మార్పిడికి వేదిక కల్పిస్తున్న కలం స్నేహం అసోసియేషన్ వంటి సంస్థలు ప్రశంసనీయం" అన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో కవులు కళాకారులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని కళలు మానవ వికాసానికి తోడ్పడుతాయన్నారు. కలల పట్ల ఇంత మంది మహిళలు ఆసక్తి కనపరచడం అద్భుతంగా ఉందని మహిళా సాధికారాతలో భాగంగా ఎందరో కవులను తీర్చి దిద్దుతున్న జాతీయ కలం స్నేహం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్యని, ఉపాధ్యక్షులు హరిప్రియని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, సాహితీవేత్తలు తమ కవిత్వంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, యువ కళాకారులు నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి పలువురు సాహితీ, సంగీత ప్రియులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆరోగ్య యోగ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వినాయక నగర్, శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.4 లో ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగ కేంద్రంను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మోదీ అధికారంలో వచ్చాక అంతర్జాతీయ స్థాయిలో యోగకు గుర్తింపు వచ్చిందని అన్నారు.నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నా ఈ పరిస్థితుల్లో యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవొచ్చన్నారు. తనువు, మనస్సు, శరీరాన్ని ఏకం చేసి నిర్వహించే యోగ ఆసనాల వలన మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే ఇటువంటి కేంద్రాల స్థాపన ద్వారా ప్రజల ఆరోగ్య అభివృద్ధి చెందుతుంది అన్నారు ప్రతి ఒక్కరు రోజు వారి దినచర్యలో యోగాను అలవరుచుకోవాలని సూచించారు.ఇందూర్లో ప్రజలకు యోగతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తూన్నా ఈ ఆరోగ్య యోగ కేంద్రం ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు.ఈ ఆరోగ్య యోగ కేంద్రం ద్వారా స్థానికులకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, మరియు ఆరోగ్య సంబంధిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిపుణులైన యోగ గురువుల నేతృత్వంలో ప్రతిరోజూ నిర్వహించనున్న ఈ శిక్షణలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య,లింగం యోగ యోగ గురువులు రంజిత్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# మెగా క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి






## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నుడా చైర్మన్ కేశ వేణు

**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యమని నుడా చైర్మన్ కేశ వేణు సూచించారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని వైద్యుల సూచనలు తూచ తప్పకుండా పాటించాలన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు రామర్తి గోపి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ మున్నూరు కాపు సంఘంలో ఆదివారం నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరానికి స్థానికంగా అనుహ్య స్పందన లభించింది.మెగా వైద్య శిబిరాన్ని నుడా చైర్మన్ కేశ వేణు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాధులు విజృంభిస్తున్న సమయంలో కాలానుగుణంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మెగా క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆయన వెల్లడించారు. జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు ఈ శిబిరంలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి కావలసిన మందులను ఉచితంగా అందించారు. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ విశ్వ తేజ్, గుండె వైద్య నిపుణులు రవి కిరణ్, ఆర్థోపెడిక్ సర్జన్ హర్షవర్ధన్ గౌడ్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ రాహుల్, ప్రసూతి వైద్య నిపుణురాలు శైలజ, పిల్లల వైద్య నిపుణులు అశ్విన్, దంత వైద్య నిపుణులు శిరీష తదితరులు వైద్య సేవలు అందించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా ప్రజలు తరలివచ్చి మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వైద్య శిబిరం సక్సెస్ కావడం పట్ల రామర్తి గోపి ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ూ

# ఘనంగా సుకుమార్ జయంతి వేడుకలు



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :** కోరుట్ల పట్టణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ కి చెందిన ఉయ్యాల సుకుమార్ జయంతి వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ నగర్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పలుకలు ,నోట్ బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుకుమార్ చిన్న వయసులోనే అనేక సేవా కార్యక్రమాలు చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఉయ్యాల నరసయ్య, ప్రముఖ వైద్యులు రేగొండ రాజేష్, నేటి ఉదయం ఎడిటర్ బలిజ రాజారెడ్డి, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు వనతడుపుల మురళి, ప్రకాష్ గిన్నెల శ్రీకాంత్, రేగొండ శిరీష్, ఉయ్యాల శోభన్, కండ్లే మైకల్, ఉయ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, సుకుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం వారి నివాసంలో 60500 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా తదితర పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారిని గుర్తించి న్యాయం జరుగేలా చూడటం ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆశాజ్యోతి లాంటిది అని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులు అందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, తండు శ్రీను, వల్దాస్ దేవేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేత

### మానవత్వం చాటుకున్న,మైడికొండ శౌరి...



**అక్షర విజేత నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదుల బండ గ్రామానికి చెందిన కుమారి గుర్రాల శ్రావణి (30) గత రెండేళ్లుగా క్యాన్సర్ వ్యాదితో బాధ పడుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రావణి తన ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకునే క్రమంలో హైద్రాబాద్ లోని ఒక ప్రముఖ ఆసుపత్రి నందు ఇప్పటికే లక్షల రూపాయలు వెచ్చించి.బంధువుల వద్ద తెలిసిన పరిచయస్థుల వద్ద అప్పులు తెచ్చి ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడి, శ్రావణి తండ్రి చనిపోవటంతో తల్లి కూలీ పని చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్న దీనపరిస్థితి. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన యూనిటీ ఆఫ్ మాల జిల్లా ప్రధాన కార్యదర్శి అవుట మధు,విశ్రాంత నీటిపారుదల శాఖ టెక్నికల్ ఆఫీసర్,యూనిటీ ఆఫ్ మాల స్టీరింగ్ కమిటీ సభ్యులు మేడికొండ శౌరికి వివరించారు. తక్షణమే స్పందించిన ఆయన శ్రావణి వైద్య ఖర్చుల నిమిత్తమై రూ 5 వేల రూపాయల నగదును ఆదివారం వారి యొక్క గృహంలో అందజేశారు. పట్టుదలతో క్యాన్సర్ రోగాన్ని జయించాలని మనో ధైర్యాన్ని కల్పించారు. భవిష్యత్తు లో మరింత ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి అవుట మధు,రిటైర్డ్,ప్రధానఉపాధ్యాయులు చిలబత్తిని కనకయ్య,తెలంగాణ ప్రశంసా పత్ర గ్రహీత తెలగమళ్ల గోవిందు, యూనిటీ ఆఫ్ మాల నేలకొండపల్లి మండల నాయకులు దార సందీప్ పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

### ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి.

### వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్

### జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఎలిమినేడు గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుట్టి గణేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, పట్నం శివశంకర్, ఆర్కే బలరాం, యాదయ్య, స్వామి, గజ్జల శివ, గణేష్, జలంధర్, బన్నీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా మధ్యలో ఆగిన మినీ స్టేడియం పనులు

### ఈ ప్రభుత్వంలోనైనా మినీ స్టేడియం పనులు పూర్తయ్యేనా

### స్టేడియం నిర్మిస్తే గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎదిగే అవకాశం

### మినీ స్టేడియం నిర్మాణానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రత్యేక దృష్టి సాగించాలి




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల పక్కన గల మినీ స్టేడియం ఇప్పటివరకు పూర్తిగా నిర్మించకుండా మధ్యలోనే వదిలేశారు. 25-11-2017 సంవత్సరంలో అప్పటి కార్మిక ఉపాధి హామీ శాఖ మంత్రి నాయిని నర్సింహ రెడ్డి 210. లక్షల వ్యయంతో మినీ స్టేడియం నూతన పనుల కొరకై శంకుస్థాపన చేశారు. స్టేడియం పనులు కేవలం బేస్మెంట్ పిల్లర్లతోనే అర్ధాంతరంగా నిలిపివేశారు. ఇప్పటికీ ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికీ స్టేడియం పనులు ముందుకు సాగడం లేదు. మండలానికి చెందిన గ్రామీణ ప్రాంతాల క్రీడా కారుల కొరకు నిర్మించిన మినీ స్టేడియం పనులు ఇలా మధ్యలోనే ఆగిపోవడంతో క్రీడాకారులు నిరాశ చెందుతున్నారు. బిచ్కుంద మండల కేంద్రంలో ఒక మినీ స్టేడియం ఏర్పడితే చుట్టూ పక్కల గ్రామాల క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి వారికి వరంగా మారేది. బిచ్కుంద మండల గ్రామీణ క్రీడాకారులకు క్రీడలు ఆడడానికి స్టేడియం లేక చాలా ఇబ్బందులుకు గురవుతున్నారు. వారి ఆశ నిరాశగానే మిగిలిపోతుంది. స్టేడియం త్వరగా నిర్మిస్తే గ్రామీణ ప్రాంతల క్రీడకారులు తమ ప్రతిభను జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎదిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్, సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బిచ్కుంద మండల కేంద్రంలో మినీ స్టేడియం పనులు త్వరగా పూర్తిచేసి గ్రామీణ క్రీడాకారుల ఆశలను నెరవేర్చాలని వారు కోరుతున్నారు.

# నిర్లక్ష్యం మొలకెత్తింది... నర్సరీలో మొక్కలకు బదులు పచ్చగడ్డి...

### పట్టించుకోని సంబంధిత అధికారులు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని నర్సరీ నిర్వహణ అడుగున నిర్లక్ష్యం కనిపిస్తోంది. నర్సరీలలో మొక్కలు పెంచేందుకు ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చు చేస్తున్న అవన్నీ పచ్చ గడ్డి పాలవుతున్నాయి. మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కలకు బదులు నర్సరీ మొత్తం పచ్చ గడ్డితో నిండి ఉంది. నర్సరీలో మొక్కలు పెంచడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నర్సరీలో పచ్చిగడ్డికి బదులు మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలని.

# ఘనంగా బోనాల పండుగ






**అక్షర విజేత గజ్వేల్ :** జగదేవపూర్ మండల కేంద్రంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు దాచారం కనకయ్య, సంఘం పెద్దమనిషి దాచారం యాదగిరి దుబ్బాక కనకయ్య దాచారం బాల్ నర్సయ్య, దాచారం శ్రీను జహంగీర్ మహేష్ నాగరాజు శేఖర్ ఎల్లయ్య అంజయ్య దాచారం మల్లేశం నర్సింలు ఆధ్వర్యంలో శ్రావణమాసం రెండవ వారం ఆదివారం ఘనంగా నిర్వహించారుమహిళలు బోనాలను డప్పు వాయిదాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.వర్షాలు సమృద్ధిగా చూసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు పండాలని పశు పక్షదులు పిల్లా పాపలు సల్లంగా ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని కుమ్మరి సంఘం గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి సంఘం పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి నగర్ కాలనీలో

### సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ సాయి నగర్ కాలనీలో 22 సీసీ కెమెరాలను ప్రారంభించారు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని చెప్పవచ్చు. మీ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇవి ఎంతో దోహదపడతాయి. ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు ముందుకు రావాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టకళ్ల సంతోష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, సురేష్, నరసింహ, భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర శ్రమదానంలో కొత్త కుర్మ శివకుమార్




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ పీసీసీ అధ్యక్షులు (ఎమ్మెల్సీ) మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు పాదయాత్రలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ “జనహిత” పాదయాత్ర మొదటి విడత నాల్గవ రోజు కార్యక్రమంలో నిజామాబాద్ లో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కళాశాలలో పరిశుభ్రత పనుల్లో స్వయంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమదానం ద్వారా ప్రజల్లో సేవాభావం పెంపొందించాలన్నదే లక్ష్యమని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఐ

# శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ, ఖమ్మం వారి ఆత్మీయ సమ్మేళనం

### శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం




**అక్షర విజేత ఖమ్మం:-** 03 ఆగస్టు న సొసైటీ సభ్యులు కుటుంబ సమేతంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఖమ్మం నందు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ తాసిల్దార్ దొడ్డారపు సైదులు , వారి చేతుల మీదుగా శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ లోగోను మరియు సొసైటీ విధివిధానాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా వన వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వెలుగుమట్ల పార్కు నందు ఒక మొక్కను నాటి వందనం సమర్పించారు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్ , అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్, ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడెల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, సభ్యులు అనగా పోరల్ల కృష్ణ, కానుగుల వేణు, వరికళ్ళు లక్ష్మీనారాయణ అవునురి అశోక్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# 40యేళ్ళ తరువాత కలుసుకున్న సరస్వతి విద్యానిలయం విద్యార్థులు

### ఘనంగా 1985-86 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### స్నేహితుల దినోత్సవం రోజున జ్ఞాపకాలు పంచుకున్న పూర్వ మిత్రులు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యా నిలయంలో 1985-86 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న 60మంది పూర్వ విద్యార్థులు దాదాపు 40సంవత్సరాల తరువాత స్నేహితుల దినోత్సవం రోజున కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పొద్దంతా ఆనందంగా గడిపారు. సరస్వతి విద్యానిలయం 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం హైద్రాబాద్ లోని ఆరా విల్లా రిసార్ట్స్ ఘనంగా నిర్వహించారు. 40 యేళ్ల తరువాత ఒక చోట కలిసిన స్నేహితులంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ప్రస్తుత స్థితి గతులు తెలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గాలి రమేష్, గుండా కేశవ్ లు మాట్లాడుతూ 40 సంవత్సరాల తరువాత పూర్వ స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని పనులున్నా మానుకొని అందరం ఇక్కడ కలుసుకోవడం ఒకరినొకరు పేరు పేరునా గుర్తు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎ.కృపాకర్, వి.నర్సింహ్మారావు, ఎన్.పి.పి.సురేష్, ఎ.అంజు, కె.సురేందర్ రెడ్డి, జి.శ్రీధర్, భారతి, నివేదిత, జి.నిర్మల, ఎం. అనిత, శ్రీలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరన



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** స్థానిక ఎలక్షన్లలో మండలంలోని అన్ని స్థానాలు గెలవడం లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండలం మానాల గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ జెండాను కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు.కార్యకర్తలకు దిశా నిర్దేశంచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,సింగల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, ఎడిపల్లి మల్లయ్య,మరాటి బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్, శ్రావణ్,గంగారం,ముత్తయ్య, హనుమంతు,మేక లక్ష్మణ్,గుర్రం వెంకన్న, నరసింహారెడ్డి,దిండు ప్రవీణ్,ఎండి ఇమామ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్మషం లేనిది.. కష్టాల్లో తోడుగా నిలిచేదే నిజమైన స్నేహం.!!





**అక్షర విజేత, శివంపేట :** పాఠశాల విద్య ముగిసిన.. చిరిగిపోని స్నేహం వీరిది. ఐక్యమత్యంగా ఉంటూ సమాజానికి వితౌదిక సాయం చేయాలని కాంక్ష ఆ స్నేహితులది. బడిబాట నుంచి బాల్యమిత్రుల ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. శివంపేట మండలం ఉన్నత పాఠశాలలో 1998 – 1999 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులందరూ కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి సంతోషంగా ఉండడానికి ఏం కావాలి? డబ్బుంటే కుదరదు. మనిషి సంతృప్తిగా ఉండాలంటే ఏం కావాలి? విజయం దక్కితే సరిపోదు తన జీవితం పరిపూర్ణం కావాలంటే కుటుంబం ఒకటే చాలదు! మరి ఇంకేం కావాలి. తన సంతృప్తి సంతోషం సంపూర్ణత అన్నిట్లోనూ లోటు లేకుండా ఉండాలి అంటే?? నేను కావాలి.. తన సుఖ దుఃఖాలతో తోడుండేందుకు విజయాన్ని పంచుకునేందుకు కుటుంబంల కలిసి ఉండేందుకు ఓ మిత్రుడు కావాల్సిందే! ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు ఆరోగ్యంతో పాటు జీవితంలో కావలసినవి కోరుకున్నవి ఎన్ని దక్కిన కూడా మన పక్కన ఓ మిత్రుడు లేకపోతే బతుకు అంపషాయాల భారంగా మారిపోతుంది ఆ స్నేహం గురించి కొత్తగా చెప్పుకునేందుకు ఏముంది? స్నేహం విలువ జీవితం మీద దాని ప్రభావం ఎంతగానో ఉంటుందని అన్నారు. స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరసింహం, జై సింగ్, రాజు, శ్రీధర్ రెడ్డి ,అనిల్ ,సత్యనారాయణ, మహేష్ ,నాగేష్ మల్లేష్ ,కిరణ్ పెంటయ్య ,నవీన్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన అంజయ్య మృతదేహం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బూస అంజయ్య (50) బ్రతుకు దెరువు కోసం దుబాయ్ కి వెళ్ళగా జూన్ 4వ తేదీ స్నేహితులతో బయటకు వెళ్లగా ప్రమాదవశాత్తు రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు కార్యక్రమం ఆగస్టు 3 న ఆదివారం నెలరోజుల తర్వాత మృతదేహం స్వగ్రామం చేరడంతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు

# గద్దర్ రెండో వర్ధంతి సందర్భంగా ఖమ్మం అమరవీరుల స్థూపం దగ్గర సి.డి ఆవిష్కరణ







**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజాయుద్ధనౌక, భారత విప్లవోద్యమ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ గాయకుడు గద్దర్ అన్న రెండవ వర్ధంతి సందర్భంగా ప్రజా గాయకుడు పాగి వెంకన్న తన స్వీయ రచనలో " సూపర్ అన్న వ్యాధిలో ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో పాగి పాట " అనే పాటల సీడిని ఖమ్మం నడిబొడ్డున అమరవీరుల స్తూపం సాక్షిగా ఆవిష్కరించడం జరిగింది. ఈ పాటను " పాటతో పాగి " తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలందరూ తిలకించవచ్చని సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి, బహుజన నాయకులు గొంతేటి వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు లింగాల రవి కుమార్, ముత్తమాల ప్రసాద్, దేవి రెడ్డి విజయ్, దాసరి శ్రీను, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కాల్వకట్ల జాన్, పరకాల అజయ్, బొమ్మెర ముత్యం, యంగల కుమారి, వెంకట్ నకిరికంటి, తమ్మి రవి, నలగాటి సుధాకర్ రావు, పెద్దపాక విజయ్, అద్దంకి నరసింహారావు, గుడిపల్లి పుల్లారావు, డోలక్ నరేష్, బీరెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయానికి సౌండ్ సిస్టం అందజేసిన సంఘ సేవకులు!

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గంగాయి పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం కు రోజు ఉదయం భక్తి గీతాలు పెట్టడానికి గాను యాంప్లిఫైర్ శివంపేట మండల జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అందజేశారు. అనంతరం ఇదే గ్రామంలో ఇటీవల మరణించిన కొమ్ముల భాషయ్య కుటుంబ సభ్యులకు రూ 5000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పబ్బామహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు పవనకుమార్ గుప్తా ,ఎమ్మార్పీఎస్ జిల్లా అదక్షులు చెట్లపల్లి యాదగిరి ,మన్నె సదానందం, హుస్సేన్, నరేష్, అర్జున్ ,మరియు యువకులు తదితరులు పాల్గన్నారు.

# మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో తనిఖీలు



**అక్షర విజేత వాజేడు :** జూలై 28 నుండి ఆగస్టు 3 వ తేదీ వరకు మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో ఆఖరి రోజు ఆదివారం రోజున జాతీయ రహదారి 163 పై ఛత్తీస్గఢ్ నుండి తెలంగాణ రాష్ట్రనికి వచ్చి పోవు వాహనాలను దుబ్బగూడెం,కడేకల్ గ్రామ సమీపంలో పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సివిల్,సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి ప్రతి వాహనన్నీ క్షుణంగా తనిఖీలు నిర్వహించారు.అనుమానితులను ఫింగర్ ప్రింట్స్ పరికరం ద్వారా చెక్ చేయడం జరిగింది.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం వేడుకలు




**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా అధ్యక్షుడు ఎన్విటి ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, అధ్యక్షులు కొంద్ర శ్రీశైలం యాదవ్, సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్విటీ మాట్లాడుతూ సృష్టిలో అన్నిటికన్నా ఆత్మీయ బంధం స్నేహమేనని, అన్ని రకాల బాధలు ఆనందాలు కొందరితోనే పంచుకోగలము. కానీ అన్ని రకాల బాధలు సంతోషాలు స్నేహితునితో పంచుకోగలమని, ఎప్పుడు ఒక నీడలా వెన్నంటి ఉండేది ఒక స్నేహితుడే అని, కుల మత భేదాలు లేనిది స్నేహమేనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, విజయవాడ జగదీశ్వరాచారి, ఖాజా, డాన్స్ మాస్టర్ ఏడుకొండలు, జమీర్ ,పి రమేష్, అజయ్ ,వేణు ,రాజు మహేష్, చిన్న, మెటిల్డా స్కూల్ విద్యార్థులు, డాన్స్ విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్మి

నూతన రేషన్ కార్డుల పంపిణీ

ముఖ్య అతిథులుగా పాల్గొన్న

రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి









అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండలంలోని లబ్ధిదారులకు 92 కొత్త రేషన్ కార్డుల మంజూరు చేసి, పాత రేషన్ కార్డులలో 1018 మంది లబ్ధిదారుల పేర్లను చేర్చి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నాణ్యమైన ఉచిత విద్య, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు కడుపునిండా తృప్తిగా తినాలనే సదుద్దేశంతో 12 వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అనేక పథకాలు వర్తిస్తాయని, లబ్ధిదారులు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశామని కొనియాడారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరగలేదు కానీ ఖర్చు మాత్రం పెరిగిందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సమస్యలను తీర్చాలనే సదుద్దేశంతో ఇతర ఖర్చులను తగ్గించుకొని మరి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, ఆర్డీవో చంద్రకళ, మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, మర్కుక్ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ సినియర్ నాయకులు నర్సింలు, క్రాంతి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి గోపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సిపిఐ అండగా ఉంటుంది

సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ను సన్మానించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం.



**అక్షర విజేత ఖమ్మం:-** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు చేసే పోరాటాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఇటీవల ఖమ్మం లో జరిగిన సీపీఐ పార్టీ 23వ మహా సభలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గా దండి సురేష్ ను అ పార్టీ ఏకగ్రీవంగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీలోని తన స్వగృహంలో సురేష్ దంపతులను టియూ డబ్ల్యూయుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ తరపున దండి సురేష్ దంపతులకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి ఘనంగా సన్మాంచి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ గత నాలుగు దాశబ్దాల కాలంగా నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా పని చేసిన దండి సురేష్ కు జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.జర్నలిస్టులు, బడుగు, బలహీన వర్గాల అపరిష్కృత ప్రజాసమస్యలపై పోరాటలకు అండగా నిలవాలని ఆదినారాయణ కోరారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... నిబద్ధతో పని చేసిన తనకు జిల్లా కార్యదర్శి బాధ్యతలను పార్టీ అధిష్టానం అప్పగించడం గర్వకారణం గా ఉందన్నారు. ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, 6టీవీ స్టాపర్ కలువకొలను హరీష్,, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సాయి, పాశం వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కులకు భంగం కలిగితే, దాడులకు దిగితే సహించం

కేవిపీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు హెచ్చరిక.









**అక్షర విజేత ఖమ్మం:-** కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించిన సీనియర్ నాయకులు మండల వీరస్వామి వక్తలు మాటలాడుతూ .కెవిపిఎస్ ఉద్యమం ఫలితంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం వచ్చిందని, దీనికి కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించడం లేదని, చాలా నిధులు పక్క దారి అయ్యాయని, వీటిపై విచారణ జరిపించాలని, ఇకనైనా దళితులకు కేటాయించిన నిధులు దళితులకే ఖర్చు చేయాలని, బడ్జెట్లో దళితుల వాటా పెంచాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన ఇంకా అభివృద్ధికి నోచుకోలేని స్థితిలో దళితులు ఉన్నారని, ఇంకా వివక్ష, కుల అహంకార దాడులు జరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాలలో గ్రామ బహిష్కరణ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కుల వివక్షత రూపుమాపాలని, అందరికీ విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని, దళిత బస్తీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కేపీఎస్ 3 టౌన్ మహాసభ డిమాండ్ చేసింది. ఈ సభకు సంఘం నాయకులు ఎస్ కే సైదులు, భద్రయ్య, లత అధ్యక్షవర్గంగా వ్యవహరించినారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రుణాలు ఇవ్వాలి. అన్ని దళిత వాడలల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు సౌకర్యం కల్పించాలి. దళితుల వాడల్లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి .మండల అధికారులు విధిగా నెలకు ఒకసారి దళిత వాడలను సందర్శించి సమావేశాలు నిర్వహించాలి. త్రీ టౌన్ ఏరియా కెవిపిఎస్ మహాసభ డిమాండ్. త్రీ టౌన్ ఏరియా మున్నేరు వరదలకు గురి అయిన ప్రాంతాలు ఉన్నాయని వారికి ఇండ్ల సౌకర్యం కల్పించాలని, ఇంకా కొన్ని ప్రాంతాలు మురుగు నీటిలో ఉన్నాయని తక్షణమే మున్సిపల్ అధికారులు బస్తీల్లో సర్వే జరిపి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, గిరిజన సంఘ నాయకులు భూక్య శ్రీను, సిఐటియు నాయకులు బందారు యాకయ్య, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం త్రీ టౌన్ నగర నూతన కమిటీనీ 24మందితో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్.కే. సైదులు, అధ్యక్షులుగా సరికొండ రాంబాబు, కార్యదర్శిగా ఎచ్చు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా రాంబాబు, రాము, భద్రయ్య, జగదీష్, రాజు ,నరేష్, సహాయ కార్యదర్శులుగా, చంద్రశేఖర్, వెంకటరమణ, లత, శ్రీను, కమిటీ సభ్యులుగా మాలతి, మల్సూర్, ఉపేందర్, వెంకన్న, రమాదేవి, కుమారి, నాగయ్య, రామకృష్ణ, స్వామి, చాందిని ఎన్నికయ్యారు.నా

# ఆరు బంగారు పతకాలు సాధించిన భార్గవి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి శ్రీ జిష్ణు దేవ్ వర్మ గవర్నర్ ఆఫ్ తెలంగాణ, చాన్సలర్ ఆఫ్ యూనివర్సిటీ చేతుల మీదుగా వనపర్తి విద్యార్థికి 6 బంగారు పతకాలు. అదివారం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ లో జరిగిన 55 కాన్వకేషన్ లో భాగంగా వనపర్తి పట్టణానానికి చెందిన జి. యాదగిరి చారి,విజయ హైమావతి దంపతులకు చెందిన జి. భార్గవి చారి యూనివర్సిటీ కి సంబంధించిన ఓవరాల్ క్యాటగిరి భాగంలో 4 గోల్డ్ మెడల్స్, ఫామ్ మిషనరీ,ఫుడ్ ప్రాసెసింగ్ వంటి 2 డిపార్ట్మెంట్ లో 2 గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ రైతు అంటే దేశానికి వెన్నెముక అదే వ్యవసాయం అంటే గుండె లాంటిది .అలాంటిది నిరంతరం కొనసాగాలి అంటే విద్యార్థిని, విద్యార్థులు కొత్త కొత్త విషయాలతో నూతన ఆలోచన పరిశోధన విధానంతో రాణిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది అంతే కాకుండా పప్పులు, చెరుకు , గోధుమలు,వంటి పంటల్లో ప్రపంచం లో దేశం ముందంజ లో ఉందని ఆహార భద్రత లో పెద్ద పెద్ద విజయాలు సాధించిన ఘనత మనది.డిజిటల్ వ్యవసాయం, ఆర్టిఫిషియల్, రోబోటిక్, వంటి ఆధునిక టెక్నాలజీ తో ముందరికి వెళ్ళి విద్యార్థులు రైతులకు ఏజీ హబ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించి మరింత అవగాహన కల్పించాలని రైతుల అవసరం సమాజానికి ఎంతో అవసరం అని ప్రతి గింజ లో వారి కష్టాన్ని మనం గుర్తుకు తెచ్చుకొని నెమరేసుకోవాలని అంతే కాకుండా వ్యవసాయం పొలాల్లో మాత్రమే కాకుండా ఇన్నోవేషన్,డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అగ్రి- పెన్యూర్ షిప్ తో భవిష్యత్తు లో పెద్ద అవకాశాలు ఉన్నాయని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా గ్రీన్ రెవల్యూషన్ తండ్రి ఎంఎస్. స్వామినాథన్ శత జయంతి సంవత్సరం రోజే ఈ సంవత్సరం పట్టాలు, మెడల్స్ అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఒకే సంవత్సరం 6 గోల్డ్ మెడల్స్ సాధించిన మన భార్గవి ప్రత్యేక అభినందనలు పొందడం జరిగింది.ఇలాంటి గొప్ప విజయం వెనక ఉన్న తల్లిదండ్రులకు నా ప్రత్యేక అభినందనలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగి లాల్ జాట్ ( డైరెక్టర్ అఫ్ జెనరల్ ఐసిఎఆర్ డిల్లీ) , వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, తదితర యూనివర్సిటీ ప్రముఖులు, యాజమాన్యం, విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నా

# బిజెపి గెలుపుతోనే తెలంగాణ అభివృద్ధి





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలంలోని తాటిపెల్లి గ్రామంలో ఆదివారం ప్రతి పల్లెకు ప్రతి గడపగడపకు ప్రజల వద్దకు స్టిక్కర్ మరియు కరపత్రాన్ని తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బిజెపి పాత్రను ప్రజలకు తెలియజేసి రాబోయే స్థానిక సంస్థల జెడ్పిటిసి, ఎంపీటీసీ మరియు సర్పంచ్ ఎన్నికలలో పార్టీ గెలుపు దిశగా కృషి చేయాలని కోరారు,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చగలిగేటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. బిజెపికి మద్దతు ఇచ్చేవారు 9240015366 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,కంచర్ల నరసింహ చారి,కనపర్తి భూమేశ్వర్,రాజశేఖర్, సందీప్,బాలే గంగాస్వామి,ఆడెపు శ్రీకాంత్,కంచర్ల రాజేందర్,రాచర్ల అనిల్, వర్షిత్,దినేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.నా

# సిసి రోడ్డు పనులు ప్రారంభం




**అక్షర విజేత ఇల్లంతకుంట:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులను కేటాయించారు.అందులో భాగంగా ఆదివారం సోమరంపేట గ్రామంలో స్మశాన వాటిక వద్ద 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,మాజీ సర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి దుద్దెడ రాజు, సీనియర్ నాయకులు పోరెడ్డి రఘుపతి రెడ్డి, కొత్త శ్రీనివాస్ రెడ్డి, మేక శ్రీనివాస్ , శ్రీకాంత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి నిరంతర పోరాటం.!

**జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యం**

**టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని శ్రీకృష్ణ దేవాలయం లో జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద సంఘమైన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కు అనుబంధంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జర్నలిస్టుల సభ్యత్వం కలిగిన యూనియన్ గా టియుడబ్ల్యూజే(ఐజేయూ) అవతరించిందని అన్నారు. వనపర్తి జిల్లాలో ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం వచ్చే విధంగా, అక్రిడేషన్ కార్డు లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లు ఏర్పాటు చేసి ఎమ్మెల్యేల సహకారంతో భవన నిర్మాణాలకు కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు ఇప్పటికే డిఇఓ ల ద్వారా సర్కులర్ జారీ చేసి ఉచిత విద్య అందించేందుకు యూనియన్ కృషి చేస్తుందని చెప్పారు. జర్నలిస్టులకు అనారోగ్య సమస్యలు ఉన్న, ఇతర ఎలాంటి సమస్యలు ఎదురైనా యూనియన్ అండగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రతి జర్నలిస్టు ఎలాంటి అవినీతికి తావు లేకుండా విలువలతో కూడిన జర్నలిజం వైపు అడుగులు వేయాలని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు అంటేనే క్రమశిక్షణకు మారుపేరని ఆ ఒరవడి కొనసాగించాలని అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా కార్యవర్గం జిల్లా జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర యూనియన్ హౌస్ సైట్స్ మెంబర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్య విద్యార్థిగా ఉండాలన్నారు. జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తో మాట్లాడటం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు,బి.రాజు లు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు ఎప్పటికప్పుడు సమాజంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధారపోగు మన్యం, జిల్లా ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, గోపాల్,శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, ప్రచార కార్యదర్శి నటరాజ్, వనపర్తి నియోజకవర్గం అధ్యక్షుడు విజయ్ కుమార్, ఖాజా, రవికుమార్, ప్రవీణ్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పాలకులు కృషి చేయాలి

**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు కొట్టుమిట్టాడుతున్నారనియువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగేందర్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండల మహాసభ అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ సిపిఐ కార్యాలయంలో పైడిపల్లి శశి అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యుగేందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని పోరాటాలు నిర్వహించింది ఏఐవైఎఫ్ అని ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరంతరం యువతను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తున్నది ఏఐవైఎఫ్ అని, దేశ సంపద అయిన యువతను పాలకులు విస్మరిస్తున్నారని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి నెరవేర్చకుండా యువతను మోసం చేసిందన్నారు డిగ్రీలు,పీజీలు చేత పట్టుకొని ఉద్యోగాల కోసం తిరుగుతే ప్రభుత్వ ఉద్యోగాలు దొరకకపోవడంతో ప్రైవేట్ సెక్టార్లలో ఎంతోమంది యువతీ,యువకులు చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్నారన్నారు.నేటి సమాజంలో యువత సన్మార్గంలో నడుస్తూ చెడు అలవాట్లకు పోకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనలో కఠినంగా వ్యవహరించడం పట్ల ఏఐవైఎఫ్ స్వాగతిస్తుందని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయమని ప్రభుత్వం వెంటనే ఆ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు ఊరట కలిగించాలని యుగేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో ఏ.ఐ.వై.ఎఫ్ మండల నాయకులు చెంచల రవి.పైడిపల్లి శశి, మహేష్, శ్యామ్, అజయ్, హరీష్, నవీన్, వెంకట్, కార్తీక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ా




# పిల్లల మైండ్ షార్ప్ చేసే బెస్ట్ ఫుడ్ ఇదే!











చిన్న పిల్లలు ఆరోగ్యంగా, మానసికంగా ధృఢంగా, ఉండాలంటే వారికి మంచి ఆహారం ఇవ్వాలని చెబుతుంటారు మన పెద్దవారు. పిల్లలు ఆరోగ్యంగా, తెలివిగా ఎదగాలంటే కూడా తప్పకుండా మచి ఆహారం, వారి మెదడు చురుకుగా పని చేసే ఫుడ్ పెట్టాలి.కాగా, అసలు ఎలాంటి ఫుడ్ పెట్టడం వలన పిల్లలమైండ్ షార్ప్ గా పని చేస్తుంది.

1 / 5

ఎనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు ప్రతి రోజూ ఒక గుడ్డు పెట్టడం ఆరోగ్యానికి చాలా మంచిదంట. దీనిలో విటమిన్ బి12, ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది.ఆకు కూరలు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా మెంతి, పాలకూర, కూరగాయలతో వండిన ఫుడ్ పిల్లలకు ప్రతి రోజూ పెట్టాలి. దీని వలన వారు బలంగా, ఆరోగ్యంగా ఉంటారు.

2 / 5

స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్బ్బెర్రీ వంటి బెర్రీలు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అందువలన వీటిని ప్రతి రోజూ పిల్లలకు పెట్టడం వలన అవి ఇవి మెదడు పనితీరు, జ్ఞాపకశక్తిని పెంచుతాయి

3 / 5


చేపలు ఆరోగ్యానికి చాలా మంచిది. సాల్మన్, ట్యూనా, సార్డిన్ వంటి చేపలను తినడం ద్వారా ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు లభిస్తాయి. ఇవి మెదడు అభివృద్ధికి చాలా ఉపయోగపడతాయి.

4 / 5

ఓట్స్, బ్రౌన్ రైస్, ధాన్యాలు, గోధుమ రొట్టెల్లో కార్బోహైడ్రేట్లు, విటమిన్లు ఉంటాయి. వీటిని ప్రతి రోజూ పెట్టడం వలన పిల్లల మెదడు చురుకుగా పని చేస్తుంది.

# ఈ ఐటమ్స్?తో బ్యాగ్ ఫిల్ చేస్తే మీ హిల్ టూర్? హ్యాపీ హ్యాపీగా..











దేశంలో చాలా నగరాలు అత్యధిక వేడిని కలిగి ఉంటాయి. అందుకే చాలామంది సెలవులు దొరికితే చాలు చల్లటి ప్రాంతాల్లో పర్యటిస్తారు. అందులో ముఖ్యమైనవి హిల్ స్టేషన్లు. సిమ్లా, మనాలి, నైనిటాల్ వంటి హిల్ స్టేషన్లు పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తాయి. ఒకవేళ మీరు భారతదేశంలోని ఏదైనా హిల్ స్టేషన్ని సందర్శించాలనుకుంటే కచ్చితంగా కొన్ని వస్తువులను మీ బ్యాగ్లో ఉంచుకోవాలి.

తోలు జాకెట్, స్వెటర్ హిల్ స్టేషన్ వద్ద ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి మీతో ఒక లెదర్ జాకెట్ తీసుకువెళ్లండి. ఎందుకంటే ఈ జాకెట్ మీ శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. దీంతో పాటు అదనంగా ఒకటి లేదా రెండు స్వెటర్లను కూడా తీసుకువెళితే మంచిది.

1 / 5

మఫ్లర్ లేదా క్యాప్ చాలా సమయం స్వెటర్లు ధరించడం వల్ల అలర్జీలు వస్తాయి. కాబట్టి మీరు హిల్ స్టేషన్కు వెళ్లినప్పుడు మఫ్లర్ లేదా క్యాప్ ఉంటే మంచిది. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. అంతేకాదు తేలికగా ఉంటాయి.

2 / 5

అత్యవసర నంబర్లు మీరు వాకింగ్కి వెళ్లినప్పుడు ఎమర్జెన్సీ నంబర్లను గుర్తుంచుకోండి. మీరు హిల్ స్టేషన్కు వెళ్లబోతున్నట్లయితే అత్యవసర నంబర్లను కచ్చితంగా మీ వద్ద ఉంచుకోవాలి. తద్వారా మీరు అపాయంలో ఉన్నప్పుడు వాటిని ఉపయోగించవచ్చు.

3 / 5

ప్రథమ చికిత్స కిట్ మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులతో ప్రయాణించినప్పుడు కొన్ని సార్లు గాయపడటం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రథమ చికిత్స కిట్ వెంట ఉంటే చికిత్స చేయవచ్చు. అందుకే దీనిని మరిచిపోవద్దు.

4 / 5

సెల్ఫీ స్టిక్, డిజిటల్ కెమెరా డిజిటల్ కెమెరా అనేది మీ ట్రిప్ను చాలా ప్రత్యేకంగా మార్చగలదు. మీరు ఎక్కడికైనా ప్రయాణం చేయబోతున్నట్లయితే కెమెరాతో పాటు మీతో సెల్ఫీ స్టిక్ తీసుకోవడం మర్చిపోవద్దు. చాలా సార్లు మీరు ఒంటరిగా తిరుగుతూ ఉంటారు అప్పుడు సెల్ఫీ స్కిట్ మీకు చాలా అవసరమవుతుంది.

## ప్రశాంతంగా ముగిసిన ఖమ్మం పట్టణ
## లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికలు





**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికలలో ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు అభ్యర్థులు పోటీపడినారు అందులో కొమ్ము మధు కుమార్13 ఓట్లు, దగ్గ శ్రీనివాసరావు 282 ఓట్లు షేక్ జానీ బాబు 10, సుంకి మదారయ్య 98 ఓట్లు, ఇందులో గెలిచినవారు దగ్గ శ్రీనివాసరావు 184 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించినారు మరియు మొదటి ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థులు అందులో తేజావత్ వీరన్న 242 ఓట్లు, పొట్లపల్లి సర్వయ్య 164 ఓట్లు రావడం జరిగినది ఇందులో తేజావత్ వీరన్న 78 ఓట్ల ఆధిక్యంలో విజయం సాధించినారు మరియు అధ్యక్ష పదవికి బోయపాటి కృష్ణ కుమారి ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు ఉపాధ్యక్షుడు 2 పదవికి బాల్తు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు సహాయ కార్యదర్శి1 పదవికి షేక్ మస్తాన్ వలి ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు సహాయ కార్యదర్శి2 పదవికి ఎండి హాలీమ్ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు కోశాధికారి పదవికి చంద్రా సీతారాం ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు మరియు కార్యవర్గ సభ్యులుగా ఎనిమిది మంది

1 ఇస్లావత్ సైదులు,
2 కే వెంకన్న,
3 జి శ్రీనివాస్,
4 ఈ సైదులు
,5 పి వెంకటేష్,
6 బి కృష్ణ
7 ఎండి ఇజహార్
8 ఏం ఉపేందర్

ఎన్నిక కాబడినారు ఈరోజుతో ఎన్నికల ప్రక్రి యా ముగిసినది పై అభ్యర్థులను ఎన్నికల అధికారి కొత్త వెంకటేశ్వరరావు ప్రకటించినారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు

**నెంబర్ 1పాఠశాల 1984 -1985 పూర్వ విద్యార్థులు.**

**జిల్లా ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం**



అన్నదాన కార్యక్రమం
ప్రభుత్వ ఆసుపత్రి తాండూర్

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణం లోని ప్రభుత్వ నెంబర్ 1 పాఠశాలలో చదివిన 1984 -1985 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఆవరణలో రోగులు, వారి సంరక్షకులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా బ్యాచ్ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు చేసి సమాజానికి మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ పాఠశాల పూర్వ విద్యార్థులు సదాశివ అశోక్ బాబు సురేష్ బాబు రమేష్ కృష్ణారావు గుండప్ప బాలకృష్ణారెడ్డి చంద్రశేఖర్ రాధాకృష్ణ గోవిందరావు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల
## నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...



**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ :** పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రోజు స్థానిక ఒకటో వార్డులోని సీఎస్ఐ గడ్డ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ సభ్యులు, వార్డు ఇంచార్జి ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి ముఖ్య ఆతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీల్లో భాగంగా 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్, 500/- లకే గ్యాస్ పంపిణి, ఉచిత బస్ సౌకర్యం, సన్న వడ్లకు 500/- బోనస్, రైతులకు రెండు లక్షల ఋణమాఫీ, బిసి రిజర్వేషన్లు 42% శాతం పెంపు, ఎస్సీ రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణ, మొన్ననే రేషన్ కార్డులు మంజూరు, త్వరలో ఆడ పడుచులకు కానుకగా వడ్డీలేని ఋణాలు ఇంకా ఇలాంటి ప్రజా సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ
## సమన్వయ కమిటీ సభ్యులు సమావేశం..!



**అక్షర విజేత,పరకాల/హన్మకొండ :** ఆదివారం రోజు పరకాల శాసనసభ్యులు రేవూరి ఆదేశానుసారం 20వ వార్డులో బొచ్చు సాల్మన్ అధ్యక్షతన, వార్డు ఇన్చార్జి బండి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలలు అయినా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ, దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కుల గణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన మన ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ వారి 42 శాతం వాటా అమలు చేస్తే బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుపై జోక్యం చేసుకుంటుంది. ఎలాగైనా బీసీ రిజర్వేషన్ల కోసం బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడానికి ఈనెల 5,6,7 తేదీలలో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ చేపట్టింది అని అన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల కల సాకారమయ్యేనా




"నేను అధికారంలోకి వచ్చాక.. చాయ్ తాగినంత సేపట్లో మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తా" హన్మకొండ ఏకశిలా పార్కు వద్ద ఆందోళన చేస్తున్న సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులతో గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి అన్న మాటలివి. ఆయన సీఎం అయ్యాక ఇన్నాళ్లకైనా ఆ హామీలపై దృష్టి సారిస్తారా? రాష్ట్రంలో దాదాపు ఇరవై వేల మంది సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. మండల వనరుల కేంద్రం, భవిత కేంద్రాల్లో, పాఠశాల స్థాయిలోని కేజీబీవీల్లో, డీపీఓ కార్యాలయంలో ఇలా పలు శాఖల్లో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. పది, ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాలలతో సమానంగా కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. ఇందులో ఎస్ఎస్ఏ ఉద్యోగుల తోడ్పాటు ఎనలేనిది. గత సమ్మె సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీతో ఏ ప్రయోజనమూ సాధించకుండానే ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మెను విరమించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గత డిసెంబర్‌లో వారు మళ్లీ సమ్మెకు దిగారు. మొత్తంగా 28 రోజులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ పెద్దల హామీతో, విద్యార్థుల పరీక్షలనూ దృష్టిలో ఉంచుకొని మళ్లీ సమ్మెను విరమించారు. గతంలో హామీ ఇచ్చినట్టుగా... 'ఎస్ఎస్ఏ ఆర్థిక సంబంధ అంశాలు క్యాబినెట్ సబ్ కమిటీకి అప్పగింత, టర్మినేషన్ విధానం రద్దు, 28 రోజుల సమ్మె కాలపు పూర్తి వేతనం చెల్లింపు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లకు పూర్తి ఏడాది వేతనం చెల్లింపు, ప్రతి సంవత్సరం 20 శాతం జీతాల పెంపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఏడాదికి పురుషులకు 22, మహిళలకు 27 సీఎల్స్, ఆప్షనల్ హాలిడేస్, అనారోగ్య పరిస్థితుల్లో వేతనంతో కూడిన సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్, రెసిడెన్షియల్ క్లస్టర్ల పెంపు' వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలన్నప్పుడు కొన్ని సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు రావచ్చు. ఇప్పటివరకు ఎస్ఎస్ఏలో రెగ్యులర్ ఉద్యోగులంటూ ఎవరూ లేరు కాబట్టి వీరికి అలాంటి అడ్డంకులేవి రావు. రాతపరీక్ష, మెరిట్, రోస్టర్ ప్రకారమే వీరు భర్తీ అయ్యారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలతో (206 సంఘాలు)ఏర్పడిన టీజీఈ జేఏసీలో సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు కూడా భాగంగా ఉన్నారు. జేఏసీ 57 డిమాండ్లలో వారి డిమాండ్లు కూడా ఉన్నాయి. జేఏసీ డిమాండ్లపై ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటవడం సంతోషకరం. ఇప్పటికైనా వారు మా జేఏసీ డిమాండ్లను పరిశీలించి, మాకు సత్వర న్యాయం చేయాలి.

# జాతికిబాట పైడిమర్రి ప్రతిజ్ఞ



జాతీయ గీతం, జాతీయ గేయాలను ఎవరు రచించారని విద్యార్థులనడిగితే.. ఠక్కున సమాధానం చెప్తారు. ఆ రచయితలకు చరిత్రలో సముచిత స్థానం లభించింది. 'ప్రతిజ్ఞ' రచయిత ఎవరని అడిగితే మాత్రం కొందరే సమాధానం చెప్తారు! జూన్ 10, 1916లో నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో పైడిమర్రి వెంకటసుబ్బారావు జన్మించారు. పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి.. వెట్టిచాకిరి, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పలు రచనలు చేశారు. ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' కలం పేరుతో ఓ నవల రాశారు. 'ఉషస్సు కథలు' కథా సంపుటిని రచించారు. దేవదత్తుడు, తులసీదాస్, త్యాగరాజు మొదలైన పద్యకావ్యాలు, బ్రహ్మచర్యం, గృహస్థ జీవితం, స్త్రీధర్మం, ఫిరదౌసి, శ్రీమతి అనే నాటకాలు రాశారు. అనేక అనువాద రచనలూ చేశారు. 1945-46సంవత్సరాల్లో నల్లగొండలో నిర్వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభల్లో ప్రముఖ పాత్ర వహించారు. ప్రతిజ్ఞను పైడిమర్రి 1962లో రచించారు. దాన్ని చదివి ఉప్పొంగిపోయిన సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం, నాటి విద్యాశాఖ మంత్రి పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లారు. తరువాత బెంగళూరులో నిర్వహించిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశంలో ఈ రచనను జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించారు. 'భారతదేశం నా మాతృభూమి..' అంటూ సాగే ప్రతిజ్ఞ (జనవరి 26, 1965 నుంచి) దేశంలోని ప్రతి పాఠశాలలో రేపటి పౌరుల గుండెల నిండా దేశభక్తిని పాదుకొల్పుతున్నది. పైడిమర్రి పేరు అంతగా ప్రాచుర్యంలో లేకపోవడం పెద్ద చారిత్రక తప్పిదంగా నేటితరం రచయితలు, మేధావులు గుర్తించారు. ఎలికట్టి శంకర్రావు 2011లో 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి' అనే పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించారు. అంతకుముందు ఇదే పేరుతో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఓ వ్యాసాన్ని ప్రచురించింది. పైడిమర్రి జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని జన విజ్ఞాన వేదిక డిమాండ్ చేసింది. ఫలితంగా 6వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో పైడిమర్రి జీవిత చరిత్రను పొందుపర్చారు. పైడిమర్రి జీవిత చరిత్రను ఎం.రాంప్రదీప్ తెలుగులో 'భారతదేశం నా మాతృభూమి' పేరుతోనూ, ఆంగ్లంలో 'ది ఫర్గాటెన్ పేట్రియాట్' పేరిట ప్రచురించారు. పైడిమర్రి విగ్రహాన్ని ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేయిస్తామని ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా 2016లో తెలంగాణ సాహితీవేత్తలు ప్రకటించారు. కానీ అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విచారకరం. దేశానికి 'ప్రతిజ్ఞ'ను అందించిన పైడిమర్రిని సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పాలను ఇలా మరిగిస్తే.. ఆరోగ్యానికి ముప్పు తప్పదు..



నేటి కాలంలో ప్రజలు తమ ఇళ్లలో రాగి, ఇత్తడి వంటి అనేక రకాల లోహ పాత్రలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే, పొరపాటున కూడా ఈ పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పాలను ఏ పాత్రలలో మరిగించడం ప్రమాదకరమో, ఏ పాత్రలలో మరిగించడం సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం..

**రాగి పాత్రలు**

రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పాలు లేదా పాల ఉత్పత్తులను పొరపాటున కూడా రాగి పాత్రలో ఉడికించకూడదు లేదా నిల్వ చేయకూడదు. పాలను రాగిలో వేడి చేసిన వెంటనే, అది పాలలో కరగడం ప్రారంభమవుతుంది. దీనివల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**ఇత్తడి పాత్రలు**

ఇత్తడి పాత్రలు చాలా మందికి సంప్రదాయంగా ఇష్టమైనవే. కానీ ఇందులో లోపలి పొర (టిన్ లైనింగ్) లేకపోతే, దాని లోహం నేరుగా పాలతో రియాక్ట్ అవుతుంది. దీని వల్ల పాలు త్వరగా పాడవుతాయి. ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి.

**అల్యూమినియం పాత్రలు**

అల్యూమినియం పాత్రలు రోజువారీ వంటలో ఎక్కువగా వాడతారు. కానీ ఇందులో ఎక్కువసేపు పాలు మరిగిస్తే అల్యూమినియం పాలలోకి చేరి అది తినేవారికి నెమ్మదిగా నష్టాన్ని కలిగిస్తుంది.


**నాణ్యత లేని స్టీల్ పాత్రలు**

చౌకగా దొరికే స్టీల్ పాత్రలు ఫుడ్ గ్రేడ్ కాకపోతే అందులో ఉండే లోహాలు వేడికి లొంగి పాలలోకి కలిసే ప్రమాదం ఉంది. దీని వల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**గాజు పాత్రలు**

గాజు రసాయనాలతో రియాక్ట్ కావు. అందుకే గాజు పాత్రలలో పాలను ఉడికించడం పూర్తిగా సురక్షితం. కానీ గాజు పగిలే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాడాలి.

# పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి




మన దేశ ఆర్థిక వ్యవస్థ 2014కి ముందు నత్తనడక నడిచేది. సరైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోయేవి. ఎక్కడ చూసినా అవినీతి, దిగజారిన శాంతిభద్రతలు, నిర్భయ వంటి ఘటనలు, నక్సల్స్ విధ్వంసం, కశ్మీర్‌లో రాళ్ల దాడులు, తెలుగు రాష్ట్రాల్లో విభజన చిచ్చుతో మంటలు. 2025 నాటికిమన దేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఆరోగ్య, సాంకేతిక విద్యలో ప్రపంచస్థాయి ఇన్‌స్టిట్యూట్స్ వెలిశాయి. పరిశ్రమలు, పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. అవినీతి తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి జరిగింది. కశ్మీర్ సమస్య, అయోధ్య సమస్యలు పరిష్కారమయ్యాయి. నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరింది. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నది. ఆశల్లేని స్థితి నుంచి జీవం పోసి పరుగులు పెట్టించే శక్తి వల్లనే గత పదకొండేళ్ళలో ఈ మార్పు సాధ్యమైంది. ఆ శక్తి ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ). దేశంలో ఎన్డీఏ పాలనకు 11 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014-18 మధ్య ఎన్డీఏ పాలనలో పోలవరం ప్రాజెక్టు ఊహించని పురోగతి సాధించింది. 2019 నాటికి పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి. దీనికి కారణం డబుల్ ఇంజిన్ సర్కార్. తర్వాత ఐదేళ్ళ వైసీపీ పాలనలో జరిగిన పనులు 3.84శాతం మాత్రమే. ఇప్పుడు గత ఏడాదిలో డబుల్ ఇంజిన్ పాలనలో జరిగిన పనులు 5.93శాతం. ఐదేళ్లలో జరిగిన పనుల కన్నా ఏడాదిలో జరిగింది చాలా ఎక్కువ. ఒక్క పోలవరం మాత్రమే కాదు, డబుల్ ఇంజిన్ పాలనలో అమరావతి నిర్మాణం పరుగులు పెట్టింది. మళ్లీ ఇప్పుడు ఆ వేగం కనిపిస్తోంది. పదకొండేళ్ల మోదీ పాలనలో భారత పురోగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగమించామా అని మనం ఆశ్చర్యపోతాం. 2014లో భారతదేశ నామినల్ జీడీపీ సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో నామినల్ జీడీపీ సుమారు 4.3 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. పదకొండేళ్లలో జీడీపీ రెట్టింపు అయింది. జపాన్‌ను అధిగమించి భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. పర్చేసింగ్ పవర్ పారిటీ' (%ప్రా%) ఆధారంగా, భారతదేశం ప్రపంచంలో చైనా, అమెరికాల తర్వాత మూడవ స్థానంలో ఉంది. అదే పదకొండేళ్ల కిందట భారత్ స్థానం 20! భారత్ విదేశాంగ విధానం ఎంత బలంగా ఉందో పాకిస్తాన్‌పై ఆప పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి ంషన్ సిందూర్ నిరూపించింది. పాకిస్థాన్‌కు చైనా, టర్కీ మద్దతు తెలిపాయి. అంతమాత్రానికే ఆ దేశానికి ప్రపంచమంతా అండగా ఉందని మన దేశంలో ఉంటూ మన దేశానికే వ్యతిరేకంగా మాట్లాడేవారు చెబుతూ ఉంటారు. కానీ భారత్ సూపర్ పవర్‌గా ఎదిగితే తమ ఆధిపత్యానికి భంగం కలుగుతుందని భయపడే దేశాలు, మతమౌఢ్యం ఎక్కువగా గల దేశాలు మాత్రమే పాకిస్థాన్‌కు మద్దతు పలికాయి. మిగతా ప్రపంచం అంతా పహల్గాం దాడిని ఖండించింది. ఆపరేషన్ సిందూర్‌ను అభినందించింది. అంతర్జాతీయంగా భారత్ ఇమేజ్ పెరగడానికి ముఖ్య కారణం అంతర్గత అభివృద్ధి. అన్ని రాష్ట్రాలు కలిస్తేనే భారతదేశమనే స్ఫూర్తిని టీమ్ ఇండియాగా భావించిన ప్రధానమంత్రి మోదీ అన్ని రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా పదకొండేళ్లుగా సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. ఈ పదకొండేళ్ల కాలంలో దేశంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. భారత్‌మాల పరియోజన ద్వారా సుమారు 50వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 550 జిల్లా కేంద్రాలను నాలుగు%-%లేన్ హైవేల ద్వారా అనుసంధానించారు. భారతదేశ తీరప్రాంత మౌలిక సదుపాయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవుల నిర్మాణం, తీర ఆర్థిక మండళ్ల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేశారు. 1,386కి.మీ పొడవైన ఢిల్లీ, ముంబై ఎక్స్‌ప్రెస్ హైవేను లక్ష కోట్లతో పూర్తి చేస్తున్నారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్, చినాబ్ బ్రిడ్జి వంటి ఇంజనీరింగ్ అద్భుతాలు ఇందులో ఉన్నాయి. దేశం పురోగతికి అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2025 నాటికి 3 కోట్ల అదనపు ఇళ్లను నిర్మిస్తోంది. 25 కోట్ల మంది పేదలకు గృహభద్రతను అందిస్తుంది. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా గృహాలకు టాయిలెట్లు నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందాయి. ఆరోగ్య ప్రమాణాలు పెంచుకున్నాయి. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా ఎల్‌పీజీ కనెక్షన్‌లు అందించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 2024 నాటికి 12 కోట్లకు పైగా రైతులకు రూ.2.5లక్షల కోట్లకు పైగా నేరుగా బదిలీ చేశారు. 'నేషన్ ఫస్ట్' నినాదంతో దేశాన్ని ప్రపంచం స్థాయి శక్తిగా మార్చే లక్ష్యంతో పాలన సాగిస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఈ పదకొండేళ్ల ప్రధాని మోదీ పాలనలో ఋజువైంది. ఇదే వేగంతో, దార్శనికతతో ముందుకు సాగితే వచ్చే దశాబ్దంలో భారత్ ప్రపంచాన్ని శాసిస్తుంది.

# తెలంగాణ జీవన స్పర్శ బాపు






ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టబోతు. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది: "ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నివోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాసివెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేద్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూడ్రోజులైతే ఎక్కడియక్కడ గడ్తం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్తె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు') ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం. తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%-% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్య అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, "ఇగ సాల్ తియ్యే.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జిత్ కచ్‌రా చేసుకొని ఎచ్చీర్కం కాలె తియ్యే" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు. ఆలు మొగలుగా స్త్రీ పురుషుల సహజీవనం ఎంత ప్రజాస్వామికంగా ఉంటదో తెలంగాణ జన జీవితమే తార్కానం. ఈ ప్రజాస్వామిక జీవనం యాంత్రిక మధ్యతరగతి నగర జీవితాల్లో చూడటం సాధ్యం కాదు. పిల్లలను నాలుగైదేండ్ల నుంచే ప్రత్యేక పడకగదుల్లో బంధించే నవనాగరిక జీవనంలో అమ్మానాన్నల అనురాగ స్పర్శ వారికి అందుతున్నదా? నిజానికి ఇవ్వాళ పిల్లల్లో ఉన్న మానసిక వికారాలకు పునాది ఇక్కడనే ఉన్నదా? ఈ మధ్యన బంధువు పురుడు పోసుకుంటే%-% పరామర్శ కోసం ఓ హాస్పిటల్‌కు పోయిన. పుట్టిన ఒక రోజు పసికందు ఏడుస్తుంటే, ఆపరేషన్ తర్వాత ఇంకా కదల్లేని స్థితిలో ఉన్న తల్లి దగ్గర పడుకోబెడితేనే పాపకు తల్లి స్పర్శ అందుతుందనీ, అప్పుడే పాప ఏడుపు మానుతుందని నర్సులు చెప్పటం విని కదిలిపోయాను. తల్లి స్పర్శ లేకుండా చేయటమే నాగరికత అయితే, అది అనవసరం. ఈ నేపథ్యంలో గడ్డం సతీష్ రాసిన 'బాపు' తెలంగాణ తల్లి స్పర్శ.

# రైతు లాభంతో కార్పొరేట్లకు నష్టమా



శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 'బిజినెస్ స్టాండర్డ్' అనే ఒక ఆంగ్ల వాణిజ్య పత్రిక ఆయనను ఇంటర్వ్యూ చేసింది. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి, వ్యవసాయ రంగం పట్ల విశేష శ్రద్ధ చూపిన వాడిగా, కేంద్రంలో ఆయన హయాంలో రైతాంగానికి మంచి జరుగుతుందని మనం ఆశించడం సహజం. కాగా, ఆయన ఇచ్చిన ఈ ఇంటర్వ్యూను పరిశీలిస్తే ఆయన పని చేస్తూన్న చట్రంలో రైతాంగానికి ఆయనైనా ఎవరైనా పెద్దగా ఒరగ పెట్టగలగింది ఏమీ లేదని అర్థం అవుతుంది. మొదటగా అసలు దేశంలో రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కావల్సింది ఏమిటి? అనేది ప్రశ్న. దీనికి రెండు జవాబులు ఉన్నాయి: ఒకటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం. రెండవది%-% వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను హామీ చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం. ?అనేక దశాబ్దాల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే, హరిత విప్లవం అనంతరం దేశంలో వ్యవసాయ ఉత్పత్తి భారీగా పెరిగినప్పటికీ, వ్యవసాయదారుల స్థితిగతులు మాత్రం రాను రాను దిగజారిపోతున్నాయి. 1970-2015ల మధ్య 45ఏళ్ళ కాలంలో గోధుమలకు కనీస మద్దతు ధర కేవలం 19 రెట్లు మాత్రమే పెరిగింది. కాగా, అదే కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయాలు 120 రెట్లు, కళాశాల ఉపాధ్యాయుల వేతనాలు 150 రెట్లు, పాఠశాల ఉపాధ్యాయుల ఆదాయాలు 280 రెట్లు పెరిగాయి! అంటే ఇక్కడ, ఉత్పత్తిని పెంచుతూ పోయినా రైతాంగం ఆర్థిక స్థితి మెరుగుపడదని మనకు అర్థం అవుతుంది. ఇందుకే స్వయంగా శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయరంగ 'అనుకూల' పాలనా కాలంలో కూడా మధ్యప్రదేశ్‌లో రైతాంగ సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వాస్తవానికి శివరాజ్ సింగ్ పాలనా కాలంలో మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగం దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అద్భుతమైన ముందడుగు సాధించింది. అక్కడ ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఉదాహరణకు, ఆ రాష్ట్రంలో 2011%-%12లో 149 లక్షల టన్నులుగా ఉన్న వరి, గోధుమలు, ముతకధాన్యాలు, పప్పుధాన్యాల ఉత్పత్తి, 2021%-%22 నాటికి 349 లక్షల టన్నులకు, అంటే రెట్టింపుకు పెరిగింది. ఇది, ఆ రాష్ట్ర వ్యవసాయ రంగంలో సగటున 9.12 శాతం వార్షిక వృద్ధి రేటుకు సమానం. ఇంతగా ఉత్పత్తి సాధించినప్పటికీ రైతాంగానికి వ్యవసాయం మాత్రం లాభసాటి కాలేదు. పైగా, ఈ రికార్డు స్థాయి పంటల ఉత్పత్తితో మార్కెట్‌లో సరఫరా భారీగా పెరిగి ధరలు పతనమయ్యాయి. రైతులు రికార్డు స్థాయి పంటలను పండించినా, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నా%-% అంటే, పంట ఉత్పత్తి పెరిగినా, పడిపోయినా%-% అంతిమ ఫలితం మాత్రం రైతు నష్టపోవడమే అన్నది మధ్యప్రదేశ్ రైతాంగానికి అర్థమయింది. అందుకే 2017లో మధ్యప్రదేశ్‌లోని మాందసూర్‌లో రైతాంగం ఆందోళనలకు దిగింది. గిట్టుబాటు ధరల కోసం, వర్షాభావం వల్ల జరిగిన పంట నష్టానికి పరిహారం కోసం ఉద్యమిస్తోన్న రైతాంగంపై కాల్పులు జరిగాయి, ఆరుగురు రైతులు చనిపోయారు. ఫలితంగా, వ్యవసాయ ఉత్పత్తిలో ప్రగతి సాధించినప్పటికీ, మధ్యప్రదేశ్‌లో 2018 ఎన్నికలలో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఓటమి పాలయ్యింది. ఈ సమస్యల నేపథ్యంలోనే దేశ రైతాంగం కూడా మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీని చుట్టుముట్టి ఆందోళనకు దిగింది. ప్రధాని నరేంద్ర మోదీ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నారు. అలాగే కనీస మద్దతు ధర అంశం పైన కమిటీని కూడా ఏర్పరిచారు. అయితే, అనంతంగా సాగుతోన్న చర్చోపచర్చలు, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచనల తర్వాత కూడా, నేటికీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలనే రైతాంగ డిమాండ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరికి కారణం ఏమిటి? ఇంటర్వ్యూలో ఈ అంశంపై శివరాజ్ సింగ్ చౌహాన్ పలుమార్లు జవాబును దాటవేశారు.. వీరు ధరల భారాన్ని భరించలేక తమ యజమానులను అధిక వేతనాల కోసం డిమాండ్ చేస్తారు. అదీ అసలు కథ! అంటే, రైతుకు మద్దతు ధర ఇవ్వటం వల్ల ఉద్యోగులూ, కార్మికులు అధిక వేతనాల కోసం కార్పొరేట్ల మీద ఒత్తిడి తెస్తారు కాబట్టే, కార్పొరేట్లకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టే, ప్రభుత్వం మద్దతు ధరలకు సుముఖంగా లేదు! కార్మికులనూ, ఉద్యోగులనూ సాధ్యమైనంత తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం కార్పొరేట్ల స్వభావం. లాభాలను పెంచుకోవడం కోసం వారికి ఇది అవసరం. దీని కోసం నగర ప్రాంతాల్లో నిత్యవసరాల ధరలు సాధ్యమైనంత తక్కువ ఉండటం కూడా వారికి అవసరం. ఇందుకోసమే కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు రైతు ప్రయోజనాలనూ, ఆర్థిక స్థితిగతులనూ పణంగా పెట్టి, వారి ఉత్పత్తులను తక్కువ ధరకు నగరాలకు తరలిస్తున్నాయి. నేడు అమలు జరుగుతున్న సంస్కరణల సారాంశం ఇదే. గ్రామాలను కొట్టి నగరాలకూ పెట్టడమే! నగరాలకు పెట్టడమంటే అంతిమంగా నగర ప్రాంత కార్పొరేట్లకు దోచిపెట్టడమే! ఈ క్రమంలో గత మూడు దశాబ్దాలుగా రైతాంగానికి వ్యవసాయం నష్టదాయకమై, వారి ఆత్మహత్యలు పెరిగిపోయాయి. అలాగే, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధతను ఇచ్చేందుకు ప్రభుత్వాల అయిష్టత వెనుక మరో కారణం కూడా ఉంది. అది నగర ప్రాంతాల్లోని కార్పొరేట్లకు అవసరమైన కార్మికులు, ఉద్యోగుల సరఫరా. వ్యవసాయ రంగంలో బతకడం కష్టమైతేనే రైతు వలసకూలీగా మారి నగర బాట పడతాడు. కార్పొరేట్లకు కావల్సింది ఇదే. నగరాలలో మానవవనరుల సరఫరా అధికంగా ఉండాలి. ఉంటేనే ఉపాధి కోసం పోటీ పెరుగుతుంది. పెరిగితేనే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలను తగ్గించే అవకాశం కార్పొరేట్లకు కలుగుతుంది. దీని తాలూకు మరొక కొనసాగింపే %-% ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చివేసే ప్రయత్నం. ఈ పథకం వలన గ్రామాల్లో ఉపాధి పెరిగి నగర ప్రాంతాలకు వలసలు తగ్గుతాయి. దీనివల్ల నగర ప్రాంత కార్పొరేట్లకు కార్మికుల సరఫరాను తగ్గిపోతుంది. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యక్తిగతంగా ఎంతటి మానవీయ కోణం కలిగిన వారయినా, రైతాంగానికి మేలు కోరుకునే వారయినా, వాస్తవంలో ఆయన వర్గపరిమితులు, రాజకీయ పరిమితులు దానిని అనుమతించవు. ఇక ఇప్పుడు ఈ ప్రభుత్వాల హయాంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అటుంచి, కనీసం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలలో దిగుమతి టారిఫ్‌ల తగ్గింపు పేరుతో భారత వ్యవసాయ రంగం పూర్తిగా బలిపీఠం ఎక్కదని ఆశించడం మాత్రమే మనం చేయగలిగింది!

# న్యాయవ్యవస్థలో సంస్కరణలు



ప్రజలు తమకు న్యాయం కావాలన్నా లేదా తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్నా న్యాయవ్యవస్థను ఆశ్రయిస్తారు. ప్రజాస్వామిక వ్యవస్థలో అంతటి కీలకపాత్ర పోషించే న్యాయవ్యవస్థ కడిగిన ముత్యంలా స్వచ్ఛంగా ఉండాలి. ధర్మాసనాలను అధిష్ఠించే న్యాయమూర్తులు నిఖార్సైన నిజాయితీపరులై ఉండాలి. నిష్పక్షపాతంగా తీర్పులు చెప్పే నియమబద్ధులై ఉండాలి. అనుమానాలకు అతీతంగా సమున్నతంగా నిలవాలి. అప్పుడే న్యాయవ్యవస్థకు అర్థం, పరమార్థం. కానీ, కారణాలు ఏవైతేనేం కాలక్రమంలో కొన్ని అనౌచిత్యాలు దూరిపోయాయి. కొంత మకిలి వచ్చి చేరిందనేది నిర్వివాదాంశం. ఇక్కడ మనకు ప్రధానంగా కనిపించేవి రెండు అంశాలు. ఒకటి, ధనవ్యామోహం, రెండు పదవీ లాలస. వీటి గురించిన ఉదాహరణలు వెతికేందుకు మనం మరీ సుదూర గతంలోకి వెళ్లాల్సిన పని లేదు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం ప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. కొంతకాలం క్రితం ఓ ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ అనంతరం రాజ్యసభ సభ్యుడయ్యారు. ఓ హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా చేసిన రెండు రోజులకే కేంద్ర పాలకపక్షంలో చేరి ఎంపీగా గెలుపొందారు. వీటిని పూర్తిగా ఇటీవలి కాలపు వ్యవహారాలుగా చూడరాదు. సమీప గతంలో కొంత తీవ్రత పెరిగింది. సందేహాతీతంగా ఉండాల్సిన న్యాయమూర్తుల ప్రవర్తనను ఇలాంటి ఘటనలు ప్రశ్నార్థకం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. న్యాయవ్యవస్థ ఈ అపనమ్మకాలను తొలగించేందుకు కొన్ని చొరవలు చేపడుతున్నది. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా తన పదవీకాలం చివరలో చేపట్టిన చర్యల గురించి ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. న్యాయమూర్తులు తమ ఆస్తులను వెల్లడించాలని ఎప్పుడో చేసిన తీర్మానం దుమ్ము దులిపి ఆయన అమల్లోకి తెచ్చారు. పాక్షికంగానైనా జాబితా విడుదల అయ్యింది. మిగిలిన వివరాలు త్వరలో వెల్లడవుతాయనే హామీని ఆ జాబితాకు జతచేశారు కూడా. కాగా ఉన్నత న్యాయస్థానాల నియామకాలు, బదిలీలను పర్యవేక్షించే కొలీజియం వ్యవస్థపైనా పారదర్శకత లోపించిందనే విమర్శలు ఎదురవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు రూపొందించిన ఈ వ్యవస్థ విధివిధానాల గురించిన సమాచారాన్ని, ఎంపికలు జరిగిన తీరుతెన్నులను సుప్రీంకోర్టు వెల్లడించడం విశేషం. ఈ చొరవల నేపథ్యంలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సాహసోపేతంగా మరో అడుగు ముందుకువేశారు. రిటైరైన తర్వాత తాను ఎలాంటి పదవులు చేపట్టబోనని ఆయన ప్రతిజ్ఞ చేయడం ముదావహం. అంతేకాకుండా న్యాయమూర్తులు రాజకీయ పదవుల్లో చేరడమనేది వారి తీర్పులపై 'ఇతర ప్రభావాల' గురించిన అనుమానాలు కలిగిస్తుందని ఆయన కుండబద్దలు కొట్టినట్టు ప్రకటించారు కూడా. ఇలా సర్వోన్నత న్యాయస్థానం పారదర్శకత దిశగా అడుగులు వేస్తుండటం ప్రశంసించదగ్గ విషయమే. అయితే ఇవి మాత్రమే న్యాయవ్యవస్థ సచ్ఛీలతకు నూరుశాతం హామీనిస్తాయని చెప్పలేం. ఆదర్శాలు అంతిమ ఫలితాలు సాధిస్తాయా? అనేది సమస్య. రిటైర్మెంట్ తర్వాత న్యాయమూర్తుల వ్యవహార సరళి గురించి రాజ్యాంగం ఏమీ చెప్పకపోవడమే దీనికి కారణం. మాజీ న్యాయమూర్తులు ఏ న్యాయస్థానం ముందూ న్యాయవాదిగా హాజరుకావొద్దని నిషేధించిన 124(7) అధికరణం వారు ప్రభుత్వ పదవులు చేపట్టవచ్చా, లేదా? అనే విషయమై ఏమీ చెప్పలేదు. ఈ సమస్యను ఆదిలోనే గుర్తించిన లా కమిషన్ తన 14వ నివేదిక (1958)లో న్యాయమూర్తులు ప్రభుత్వ పదవులు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించాలని సిఫారసు చేసినప్పటికీ అది ఇప్పటిదాకా కార్యరూపం దాల్చలేదు. పోనీ రెండింటి మధ్య చట్టబద్ధంగా 'సబబైన విరామం' (కూలింగ్ ఆఫ్ పీరియడ్) ఏదైనా ఉందా? అంటే అదీ లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అమెరికాలో ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులు పూర్తి జీవితకాలం పదవిలో కొనసాగే సంప్రదాయం అమలవుతున్నది. మన దేశంలోనూ ఈ తరహా మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అదే విధంగా తప్పు చేసిన న్యాయమూర్తులపై చర్యలు తీసుకునే విషయంలో పైస్థాయి, కింది స్థాయి వారి విషయంలో భారీగా తేడాలున్నాయి. స్థానిక న్యాయస్థానాల జడ్జీలపై చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేనప్పటికీ ఉన్నత న్యాయస్థానాల జడ్జీలపై చర్య ఎంత సంక్లిష్టంగా ఉంటుందో మనకు ఇటీవలి కాలంలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఉదంతంతో మరోసారి అనుభవంలోకి వచ్చింది. ఈ సమస్యలన్నీ కూడా సంస్కరణల ఆవశ్యకతను ఎత్తిచూపుతున్నాయి. ఇందుకు న్యాయవ్యవస్థ, శాసనవ్యవస్థ సమన్వయంతో వ్యవహరించాలి. న్యాయవ్యవస్థ విశ్వసనీయత పెంచేందుకు చీఫ్ జస్టిస్ గవాయ్ తొలి అడుగు వేయడం అభినందనీయం.

# వికృతానందం కోసమే విచారణ



కాలం కటువుగా, నిర్దయగా ఉంటుందనిపిస్తుంది చాలాసార్లు! యేసు క్రీస్తు, మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ లాంటి వారిని సమకాలీన చరిత్ర అవమానించడం ఎంతటి అన్యాయం? ఆ మహనీయులు చెప్పిన, చేసిన మహత్కార్యాలకు వారిని నెత్తిన పెట్టుకొని పూజించాలి కదా! వర్తమానం కంటే భవిష్యత్తు కొంచెం ఉదారంగా ఉండటం కారణంగా క్రీస్తు, గాంధీ తదితరులు తమ తదనంతర కాలంలో వైతాళికులుగా వెలగడం సాంత్వన కలిగిస్తున్నది. అంతటి చారిత్రక అన్యాయానికి గురవుతున్నవారు తెలంగాణ రాష్ట్ర సాధకుడు, స్వాప్నికుడు, రాజనీతిజ్ఞుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు! 'పదేండ్లలోనే తెలంగాణ అద్భుత ప్రగతి' అని అంటాం కానీ, అది పదేండ్లలో జరిగింది కాదు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల గురించి, తెలంగాణపై కుట్రల గురించి పెద్దాయన లోతైన అధ్యయనం 1990 దశకం నుంచే చేసిండు. 'నీళు-నిధులు-నియామకాలు' సుందరంగా, ఆదిప్రాసయుతంగా ఉండటం వల్ల ఉద్యమ ట్యాగ్ లైన్ కాలేదు. తెలంగాణ ప్రయోజనాలు ఆయనకు తెలుసు కాబట్టి, పదిలంగా కాపాడటం చేతనవుతుంది కాబట్టి. తెలంగాణ స్టేక్ హోల్డర్లు అయిన వేలాదిమంది నిపుణులతో గంటలకొద్ది సమయం, లక్షలాది పేజీల మథనం చేసిండు. అనితర సాధ్యమైన నాయకత్వంతో తెలంగాణకు అమృతం పంచిండు, దరిమిలా ఉద్భవించిన గరళాన్ని తానే భరించిండు చంద్రశేఖరుడైన శివునిలా! పుట్టుక తప్ప, తెలంగాణతో ఎలాంటి ఆత్మికబంధమూ లేని రేవంత్ రెడ్డి అనే ఒక వ్యక్తి కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టదలచుకున్నడు. విచారణ కోసం పిలిపిస్తున్నడు. ప్రజాప్రభుత్వాన్ని కూల్చబోయి పట్టపగలు దొరికిపోయిన మనిషి తన వ్యక్తిగత కక్ష కోసం ఉవ్విళ్లూరుతున్నడు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత మహత్తరమైనదో, తెలంగాణ ఎట్లా సస్యశ్యామలమైనదో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ప్రజాక్షేత్రంలోని విశిష్ట వ్యక్తులు పలుమార్లు కీర్తించిండ్రు. తెలంగాణ అంటే గుండెనిండా విద్వేషం ఉన్న ఆంధ్రజ్యోతి సైతం నాలుగురోజుల కింద రాసింది, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను తెలంగాణ దాటిపోయిందని. కాళేశ్వరం వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నయి. దానికి క్యాబినెట్ ఆమోదం ఉన్నదని ఘోష్ కమిషన్ ముందు నాటి ఆర్థిక మంత్రి, ఇప్పటి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టిండ్రు. హరీశ్‌రావు సాధికారికంగా, గణాంక సహితంగా, డాక్యుమెంట్‌యుతంగా కమిషన్ ముందు సత్యావిష్కారం చేసిండ్రు. ఆ వివరాలు, వివరణల పట్ల ఘోష్ కమిషన్ సంతృప్తి చెందినట్టు వార్తలూ వస్తున్నయి. అయినా, కేసీఆర్ రావాల్సిందే, ఆయనను విచారించినమనే వికృతానందం పొందాల్సిందే అన్నది రేవంత్ పంతం. ఆయనే చెప్పుకొన్నట్టు సీఎం అయ్యిందే కక్షలు, కార్పణ్యాల కోసంబీ జనం కోసం కాదు కదా! మరింక రేవంత్ పంతం తమ పంతమని జనం ఎందుకు అనుకుంటరు? కేసీఆర్ మీద బురదజల్లే పాచిక ఎట్లా పారుతది?

సమైక్య పాలన, తెలంగాణ స్వయంపాలన, ఇప్పటి రేవంత్ పాలనాలేమి.. ఇవన్నీ ఊళ్లల్లో రచ్చబండల దగ్గర చర్చకు వస్తున్నయి. 'సారు మల్లా రావాలె' అంటున్నరు. అట్లా అంటున్నవారు బీఆర్ఎస్ వారు మాత్రమే కాదని ఇక్కడ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు, చదువరులు అందరి అనుభవంలోనిదే! ఆర్థిక ఇబ్బందులు, పడిపోయిన జీవన ప్రమాణాలు, అడుగంటిన భవిష్యత్తు ఆశలు పేదలకు నిత్యానుభవంగా ఉన్నది. అందునా, మహిళలకు మరింతగా ఆ బాధ తెలుసు. ఇంటి కష్టాలు ఇల్లాలి కంటే ఎవరు ఎరుగుదురు? కాబట్టే, బూతుల రూపంలో ప్రజాగ్రహం వాట్సాప్‌లలో మీదాకా వస్తున్నది. అవన్నీ మహిళల నిరసనలే. వీటి ముందు రేవంత్ విన్యాసాలు నిలువవు, పాచికలు పారవు! పార్టీ ఓడిపోయిన తర్వాత ఒక టీవీ ఇంటర్వ్యూలో కేసీఆర్ ఇలా అన్నరు. 'ఇప్పటికైనా, ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టండి. చిన్న వయసులో మీకు పెద్ద అవకాశం వచ్చింది. ప్రజలకు మేలు చేయండి' అని. ఆ మహనీయుడు ఎక్కడ? ఆయన చావు కోరుకునే అల్పులెక్కడ! 'పదహారు సంవత్సరాల సుదీర్ఘమైన పార్లమెంటరీ జీవితంలో నీతిబాహ్యమైన, చట్టవిరుద్ధమైన దోపిడీ చర్యలకు సంబంధించి అనేక విషయాలను మీ ముందుకు తీసుకురావడానికి శాయశక్తులా కృషిచేశాను. ఏ ఒక్కరూ ఏ విధంగానూ నన్ను బలపరచలేదు. నా అనుభవంలో ఇది బాతాఖానీ షాపు మాత్రమే! జనాన్ని కదిలిస్తే తప్ప, ప్రజలు తమంత తాముగా నిలబడటం నేర్చుకుంటేనే తప్ప మరో మార్గం లేదు' అని 1969 మార్చి 16న శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ అసెంబ్లీలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి అన్న మాటలివి!

దురదృష్టవశాత్తూ ఇవి రేవంత్‌రెడ్డికి అర్థమయ్యే పరిస్థితి లేదు. ఇది కేవలం తెలివిడికి సంబంధించిన అంశం కాదుబీ ముఖ్యమంత్రి వ్యక్తిత్వం, ఆయన ప్రవర్తన, ఆయన ఫిలాసఫీ అలాంటిది! ఆయన రోల్‌మోడల్స్, రోకలి మోడల్స్ వేరే! రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నానన్న సోయి ఆయనకు సంవత్సరం దాటినా రావడం లేదు. ఈ ఏడాదిన్నరలో దాదాపు రూ.1,58,041 కోట్లు అప్పు చేసినమని రేవంత్ స్వయంగా అసెంబ్లీలో మొన్న మార్చి 15న ప్రకటించిండు. అయినా పూటగడవని పరిస్థితి. జీడీపీ పెంచుతదని ప్రచారం చేసుకున్న ఫ్రీ బస్సు ఇప్పుడు కాస్ట్‌లీగా మారింది. చెప్పాపెట్టకుండా 20 శాతం ధరలు పెంచింది ఆర్టీసీ. విద్యార్థుల పాస్‌లు 50 శాతం పెంచింది. తెలివిలేని నిర్ణయాలు, దుందుడుకు చర్యలతో హైదరాబాద్ ఇమేజ్ నాశనం అయ్యింది. తెలంగాణకు గుండెకాయ హైదరాబాద్ జనరేట్ చేసే ఆదాయం, రియల్‌ఎస్టేట్ ధమాల్ అన్నది. హైడ్రా భయం పల్లెలకూ చేరింది. రిజిస్ట్రేషన్లు పడిపోయి మూడు నెలల్లో రూ.800 కోట్ల నష్టం వాటిల్లింది ఖజానాకు. రేవంత్‌రెడ్డి దావోస్, అమెరికా, యూకే పర్యటనలు విహారయాత్రలుగా మిగిలిపోయాయే గానీ, రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు, ఒక్క పైసా అయినా రాలేదు. కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు, కొత్త సంస్థల జోరు మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్‌ల్లో ఊపందుకుంటుండగా, తెలంగాణలో చతికిలబడ్డట్టు కేంద్రప్రభుత్వ కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ గణాంకాలు బయటపెట్టాయి. అసలే అరకొర ఆదాయం. అందులో కొంత అధిష్ఠానానికి, మరికొంత మంత్రుల ముఠాకు వంతులు వేయగా, ప్రజలకు విదిల్చడానికి మిగిలేది ఎంత? కాబట్టే క్షేత్రస్థాయిలో ప్రజల ఆందోళనలు. కేసీఆర్‌ను ఎన్ని తిట్టినా, పైసా అందకపోతే జనాల కడుపునిండుతదా? ఆగ్రహం ఆగుతదా? డైవర్షన్ పాలిటిక్స్ జనం ఆకలిని మాన్పుతదా? ఈ మాత్రం సోయి ఎందుకు ఉండదు పాలకులకు? వంద కిలోమీటర్ల దూరానికి సైతం హెలికాప్టర్లు వాడే మంత్రులు, అందాల పోటీల కోసం కోట్లాది రూపాయల దుబారా.. ఇవన్నీ ప్రజల పట్ల తీవ్ర పరిహాసం!

ఈ పాలన పట్ల ప్రజలకు ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. ప్రజాపాలన అని అధికారంలోకి వచ్చిన పార్టీ కార్యాలయం ముందు ఇనుపకంచెలు వచ్చినయి. ఓడిపోయిన పార్టీ కార్యాలయాన్ని జనాలు వెతుక్కొని వెళ్లి మరీ తమ బాధలు చెప్పుకొంటున్నారు. తెలంగాణ భవన్ 'జనతా గ్యారేజీ'గా మారిపోయింది. తెలంగాణ అంతటా పరచుకున్న కేసీఆర్ స్ఫూర్తిని 'ఈ స్తంభంబునందు చూపగలవే చక్రిన్ గిక్రిన్' అని నీలిగి సమసిపోయే దైత్యుని వలె రేవంత్‌రెడ్డి పొడసూపుతున్నడు. రేవంత్ అఘాయిత్యపు చర్యల పర్యవసానమే కేసీఆర్ విచారణ. మొదటే చెప్పినట్టు ఆ మహనీయునికి ఇది జీవితకాలంలో తారసపడిన అనేకానేక పరీక్షల్లో ఒక చిన్న పరీక్ష, తెలంగాణకు అవమానం. అయిననూ చివరి మబ్బు విడిపోయి వెలుగులు చిమ్మడానికి ఇదొక అవకాశం. కేసీఆర్‌లోని వైతాళికుడు రాబోయే రోజుల్లో ప్రస్ఫుటమవడం అవశ్యం!

# మనసా ఎటులోర్తునే..



"రేపు ఎండాకాలం సెలవుల్లో బదరీనాథ్ వెళ్దామనుకుంటున్నా.. నువ్వు కూడా వస్తావా?" కేశవ్ అడిగాడు రాఘవని. సాయంత్రం ఆరు గంటలప్పుడు వాళ్లిద్దరూ వాళ్ల ఇళ్లకు దాపులో ఉన్న పార్కులో కబుర్లు చెప్పుకొంటూ నడుస్తున్నారు. రోజూ ఓ గంటసేపు కాలక్షేపం. సంతోషాలు, కష్టాలు పంచుకుంటారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న కార్యక్రమం అది. ఏడవుతుండగా ఇళ్లకు వెళ్తారు. జనవరి మాసం. చలి తగ్గలేదు. అందునా ఈ సంవత్సరం మరింత ఎక్కువగా ఉన్నట్లనిపిస్తోంది. ఇద్దరూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. కేశవ్ తెలుగు, రాఘవ సైన్స్ సబ్జెక్టులు బోధిస్తారు. ఐదు సంవత్సరాల క్రితం ఒకేసారి చేరారు. ఒకరికొకరు ఆకర్షితులై త్వరలోనే ఆత్మీయ మిత్రులయ్యారు. నివాసం ఒకే బస్తీలో. అనే అధైర్యం కూడా పీడిస్తున్నది' అని. మనసులోని ఆ కోరిక నెరవేరకుండానే ఆయన వెళ్లిపోయారు. కన్నకొడుకుగా దానిని నిర్వర్తించి ఆయన ఆత్మకు తృప్తి కలిగించాలనేది నా ఆశ!". . భార్యను తీసుకొని వెళ్దామన్నా.. పిల్లవాడు పసివాడు. అందుకే ఒక్కడే వెళ్దామనుకున్నాడు. "తోడుగా నువ్వు వస్తానంటే నాకు ధైర్యంగానూ, ఆనందంగానూ ఉంటుంది!" అన్నాడు రాఘవతో. "వస్తాను కానీ, నేనక్కడ చేయాల్సిన కర్మకాండలేవీ లేవు. లక్ష్మీనారాయణున్ని దర్శించుకోవటం, హిమాలయాల అందాల్ని ఆస్వాదించటం.. అంతే!"

అతడి తండ్రి పదిహేను సంవత్సరాల క్రితం ఒకరోజు ఇంటినుండి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో తెలియదు. ఎక్కడున్నాడో తెలియదు. అసలు బతికి ఉన్నాడో లేదో కూడా తెలియదు. "నీ అంగీకారం నాకు చాలా ఆనందం కలిగిస్తున్నది రాఘవా! ఇక ఆ ప్రయత్నంలో ఉంటాను. అక్కడ నిర్వర్తించాల్సిన కార్యక్రమాలకు ఎప్పుడు బావుంటుందో చూస్తాను!" అన్నాడు మిత్రుడి చేతిని అందుకుంటూ. బావగారి ఫొటోను వారి ఆఫీసులో పెట్టారు. బావగారు తన వివరాలను ఎన్నిసార్లు అడిగినా చెప్పకపోవడంతో.. వారూ ఆయనకు కావాల్సిన వారికి ఆ విషయాన్ని తెలియజేయ లేకపోయినట్లుగా చెప్పారు. బావగారి ఫొటో చూసి నేను గుర్తించటంతో.. నన్ను ఆ విషయాన్ని మీకు తెలియబరచమని కోరారు. నీ సోదర సమానుడు, రామబ్రహ్మం.' కొడుకు చదువుతున్న ఆ ఉత్తరంలోని విషయాన్ని వింటూనే.. సుభద్ర ఘొల్లుమన్నది. కేశవ్ కూడా ఆ సాయంత్రం పార్కులో కలిసినప్పుడు విషయం తెలుసుకుని ఎంతగానో బాధపడ్డాడు. "జరిగింది బాధాకర విషయమే! కానీ, ఇదే సమయంలో నువ్వు బదరీనాథ్ బయల్దేరటం యాదృచ్ఛికం. ఎలాగూ నీ చేతులమీదగా ఆయన్ను సాగనంపలేక పోయావు. ఇప్పుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆ పవిత్ర స్థలంలో తర్పణాలు విడిస్తే.. అంతదూరం వెళ్లిన శ్రమకూ ఫలితం దక్కుతుంది. అటు ఆయనకూ పుణ్యగతులు ప్రాప్తిస్తాయి!"

రాఘవ క్షణం కూడా ఆలస్యం చేయలేదు. "నేను అక్కడ ఎలాంటి కార్యక్రమాలనూ నిర్వర్తించనని ముందే చెప్పాను. చేయకపోవటమే కాదు, చేయాలని అనుకోవటమూ నాకు ఇష్టంలేదు!" అన్నాడు కంఠం హెచ్చించి మన భోజనం మీకు ఇక్కడ హొటళ్లలో దొరకదు!" భోజనాలైన తరువాత, వాళ్లకిచ్చిన మేడమీద గదిలో కూర్చుని.. కేశవ్ చెప్పిన గతించిన వారి పెద్దల వివరాలను గోత్రనామాలు సహా ఓ కాగితం మీద రాశాడు. "అక్కడి కార్యక్రమం మీరే నిర్వహిస్తారా?" కేశవ్ అడిగాడు. "లేదండీ.. దానికి ప్రత్యేకంగా వేరే పురోహితుడు ఉన్నారు. అక్కడికి రాత్రి వచ్చిన బస్సు తిరిగి వెళ్లేందుకు రెడీగా ఉన్నది. చలికి తట్టుకోవాలి అన్నట్లుగా స్వెటర్ తొడుక్కుని, మంకీ క్యాప్‌లు పెట్టుకున్నారు ఇద్దరూ. "దేవుళ్లమీద నమ్మకం లేదా అంటే నమ్మలేను. నాతోపాటు దేవుళ్లందరినీ భక్తితో దర్శించుకున్నావు.

"ఎవరతను?" మనసులో రూపు ఏర్పరుచుకుంటున్న అనుమానం అతడిలో ఆరాటాన్ని పెంచసాగింది. "రోజూ వచ్చే పనిమనిషి ఆరోగ్యం బాగోలేక.. పన్నెండేళ్ల కూతురుని పంపింది. ఇంట్లో అతడు తప్ప ఎవరూ లేరు. తెలిసీ తెలియని వయసులో ఉన్న ఆ అమ్మాయిని అదనుచూసి కాటేశాడు అతడు. అందునా ఆ పిల్ల ఎవరికీ బాధను చెప్పుకోలేని మూగది. ఇంటికి పరుగెత్తుకెళ్లి ఏడుస్తూ తల్లికి సైగలతో చెబితే ఆమె అర్థం చేసుకుని.. పదిహేను సంవత్సరాలుగా నిజాన్ని మింగలేక, కక్కలేక నాలో నేనే కుమిలిపోవటానికి అలవాటుపడ్డ నన్ను.. మా బంధువునుండి వచ్చిన ఉత్తరం మరింత కుంగదీస్తూ, అడకత్తెరలో పెట్టి నొక్కసాగింది. నీ ముందు ఇంకెన్నాళ్లీ దాగుడుమూతలు!" చటుక్కున ముఖాన్ని రెండు చేతులలో దాచుకున్నాడు. అయ్యో.. తెరుచుకున్న మిత్రుడి మనసును చూడలేనట్లుగా తలవంచుకున్నాడు కేశవ్. "గరుడపురాణంలో చెప్పినదంతా నిజమే అయితే అతడు నరకానికి వెళ్లి అక్కడ ఆ శిక్షలన్నీ అనుభవించక తప్పదు!" అతడి కళ్లు కోపంతో నెత్తుటి ముద్దలు అవుతున్నాయి. "ఆ అమ్మాయి బతుకేకాదు.. మా జీవితాలూ ముక్కలయ్యాయి. తెలిసినవారి దృష్టిలో హీనచరితులమయ్యాం. వారి చీదరింపులకు గురయ్యాం. బతకటానికి అమ్మ అడ్డమైన చాకిరీ చేసింది. వడియాలు పెట్టింది, అప్పడాలు ఒత్తింది, కూరలు వండింది.. వాటిని నేను సంచుల్లో పెట్టుకుని ఇంటింటికీ తిరిగి అమ్మాను. మొదట్లో కొన్ని ఇళ్లల్లో వాకిళ్లు ఊడ్చి, అంట్లు తోమింది కూడా! వాళ్లు ఇచ్చిన చద్ది పదార్థాలను తెచ్చుకుని నాకు పెట్టి.. మిగిలింది తను తిన్నది. ఈ స్థితికి కారణం నాన్న అని గర్వంగా చెప్పుకోవాల్సిన ఆ మగవాడు కాదా.. నరకంలో అన్ని విధాలా శిక్షలు అనుభవించటానికి అర్హుడైన అతడిని నేనెందుకు కాపాడాలి? ఎందుకు రక్షించాలి?" ఆవేశంతో ఊగిపోతున్నాడు రాఘవ. అతడి చేతిమీద చేయి వేశాడు కేశవ్ అనునయిస్తున్నట్లుగా. మరుక్షణంలోనే అతడి మనసులో భారతంలోని ఓ పద్యం మెదిలింది. తనువున విరిగిన యలుగుల ననువున బుచ్చంగవచ్చు నతినిష్ఠురతన్ మనమున నాటిన మాటలు విను మెన్ని యుపాయములను వెడలునె యధిపా?

మిత్రుడి ముఖంలోకే స్తబ్ధుగా చూస్తూ ఉండిపోయాడు కేశవ్. శరీరానికి తగిలిన గాయాలకు చికిత్స చేసుకుని ఆ మనిషి విముక్తి పొంది ఉండవచ్చు కానీ.. జీవించి ఉన్న ఈ మనిషి తన మనసుకు కలిగిన గాయంనుండి ఎప్పటికి కోలుకోగలిగేనో.. . ఆమె జీవితంలో వెలుగును అతిహేయంగా చిదిమి.. చీకటితో నింపివేయటం భరించగలిగే విషయమేనా? అలాంటి మనిషి చస్తే శాస్త్రాలు చెబుతున్నాయంటూ వారసులు మాసికాలూ, తద్దినాలతో అతడి ఆత్మకు ఆహారం పెట్టటం సమంజసమా? అతడికి సద్గతులు కలగాలని, స్వర్గానికి పంపాలని ప్రయత్నించటం సమంజసమా? పి.ఎస్. నారాయణ మానసిక విశ్లేషణతో కూడిన రచనలు చేయడంలో రచయిత పి.ఎస్. నారాయణ దిట్ట. అలాంటి రచనే.. 'మనసా ఎటులోర్తునే'. ఈయన స్వస్థలం గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని చినకాకాని. 30 ఏళ్లపాటు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐడీపీఎల్‌లో వివిధ స్థాయిల్లో ఉద్యోగం చేశారు. 1993లో సీనియర్ ఎకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌గా స్వచ్ఛంద విరమణ చేశారు. 28 ఏళ్ల క్రితం రచనా వ్యాసంగం మొదలుపెట్టారు. ఇప్పటివరకూ 350కి పైగా కథలు, 50 నవలలు రాశారు. వీటిలో మానసిక విశ్లేషణతోపాటు సస్పెన్స్‌తో కూడిన ధారావాహికలూ ఎన్నో ఉన్నాయి. వీటిలో పలు కథలు కన్నడ, తమిళ భాషలలోకి అనువాదమయ్యాయి. వివిధ సాహితీ సంస్థలు, పత్రికలు నిర్వహించిన పోటీల్లో.. ఈయన రాసిన కథలు, నవలలు.. బహుమతులు గెలుపొందాయి. నమస్తే తెలంగాణ ముల్కనూరు సాహితీ పీఠం నిర్వహించిన కథల పోటీ 2023-24లో 'మనసా ఎటులోర్తునే..' రూ.3వేల బహుమతికి ఎంపికైంది.

# ఆర్థిక వెలుగుల వెనుక అసలు నిజం



2025లో జపాన్‌ను దాటి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఇటీవల ఐఎంఎఫ్ ప్రకటించింది. అయితే, ఈ అంచనా సగటు భారతీయుడి జీవన వాస్తవాలను కప్పిపుచ్చినప్పటికీ, దాన్ని విస్మరిస్తూ దేశంలోని ఓ వర్గం మీడియా సంబురాల్లో మునిగిపోయింది. భారత్ ఇప్పటికే జపాన్‌ను దాటేసిందని గతవారం నీతిఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ చేసిన వ్యాఖ్యలనూ కొన్ని చానళ్లు ఈ సందర్భంగా ఉటంకించాయి. అయితే, నీతి ఆయోగ్ సభ్యుడు అర్విండ్ వీరమణి సహా పలువురు ఆర్థిక నిపుణులు ఈ వాదనను తోసిపుచ్చారు. ఐఎంఎఫ్ అంచనా ప్రధాని మోదీ 2047 విజన్‌లో భాగమని పలు మీడియా సంస్థలు ఈ సందర్భంగా పేర్కొన్నాయి. అయితే, ఈ అంచనాపై అనుమానాలు వ్యక్తం చేసినవారిని కొన్ని చానళ్లు ఆపరేషన్ సిందూర్ తర్వాత కాల్పుల విరమణను ప్రశ్నించిన సంశయవాదులతో పోల్చాయి. ఈ సందర్భంగా ఒక వింత పోలిక కూడా తెరపైకి వచ్చింది. అదేమిటంటే.. 'సంతోష సూచీలో భారత్ కంటే పాకిస్థాన్ మెరుగైన స్థానంలో ఉంది. ఎందుకంటే, ప్రతి విజయంపై అనుమానం వ్యక్తంచేసే, విమర్శించే వ్యక్తులు మన దేశంలో ఉన్నారు. కానీ, దాయాది దేశ ప్రజలు అలా కాదు. యుద్ధంలో ఓడినా వారు సంతోషంగా ఉంటారు'. ఐఎంఎఫ్ అంచనాను ప్రధాని ఆర్థిక విధానాలకు ఆపాదిస్తూ.. 'మోదీ ఆర్థిక విధానం భారత్‌ను ముందుకు తీసుకెళ్తున్నది' అని పలు మీడియా సంస్థలు శీర్షికలు వెలువరించాయి. కొంతమంది టీవీ యాంకర్లు 'ఇది గొప్ప విజయం' అని జబ్బలు చరుచుకున్నారు. 'భారతదేశం సూపర్ పవర్'గా అవతరించిందని కూడా కొన్ని చానళ్లు ప్రసారం చేశాయి. అదీ చాలదన్నట్టు 'జపాన్‌ను భారత్ ఓడించింది' అని మరికొందరు దుందుడుకు టీవీ యాంకర్లు తీర్మానించేశారు. భారత్ సూపర్ పవర్‌గా అవతరిస్తున్నదని చెప్పేందుకు ఇది సూచిక అని పలు హిందీ పత్రికలు రాసేశాయి. అయితే, చాలా తక్కువ మీడియా సంస్థలు మాత్రమే ఐఎంఎఫ్ ఏం చెప్పిందనే వాస్తవాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాయి. సగటు భారతీయుడి కోణంలో తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని వాస్తవాలను ప్రజల ముందుంచాయి. ఉదాహరణకు భారత్ తలసరి జీడీపీ ఇప్పటికీ 2,500 డాలర్లలోపు మాత్రమే. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాల్లో ఇదే అత్యల్పం. మన దేశంలో శిశు మరణాల రేటు 24.5. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన ఐదు దేశాల్లో ఇదే అత్యధికం. భారత్‌లో 93.3 శాతం ప్రజలు మాత్రమే స్వచ్ఛమైన నీటిని పొందగలుగుతున్నారు (ఇది కూడా అత్యల్పమే). దేశంలోని 78 శాతం మందికి మాత్రమే సురక్షితమైన పారిశుద్ధ్య వసతి అందుబాటులో ఉంది. సంతోష సూచీలో భారత్ 118వ స్థానంలో ఉంది. ఈ విషయంలో ఇతర టాప్ ఆర్థిక వ్యవస్థలు గల దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడి ఉన్నది. 2010 నుంచి 2023 వరకు భారత ప్రధాన ఆర్థిక సూచికలు తలసరి జీడీపీ, మానవాభివృద్ధి సూచీ, శిశు మరణాల రేటు తదితర అంశాల్లో ఇతర దేశాలతో పోల్చి చూస్తే విశ్లేషణలు ఇలా ఉన్నాయి. అయితే, ఇందులో వియత్నాం, కామెరూన్, సూడాన్ దేశాల వివరాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే, 2010లో ఈ దేశాల తలసరి జీడీపీ భారత్‌తో సమానంగా ఉన్నది.

## దంతాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?

# ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!



దంతాల నొప్పి అనేది సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. దంత క్షయం, చిగుళ్ల వ్యాధి, విరిగిన దంతాలు లేదా ఇన్‌ఫెక్షన్ వంటి కారణాల వల్ల దంతాల నొప్పి వస్తుంది. కొందరికి నొప్పి తక్కువగా ఉంటుంది. ఇంకొందరికి నొప్పి భరించలేనంతగా ఉంటుంది. దంతాల నొప్పి ఉంటే ఏ ఆహారాలను కూడా తినలేకపోతుంటారు. అయితే సాధారణ దంతాల నొప్పి అయితే పలు ఇంటి చిట్కాలను పాటిస్తే తగ్గిపోతుంది. అదే దంత క్షయం, ఇన్‌ఫెక్షన్, విరిగిన దంతాల వల్ల నొప్పి వస్తుంటే మాత్రం కచ్చితంగా డెంటిస్ట్‌ను కలవాల్సి ఉంటుంది. సాధారణ దంతాల నొప్పిని తగ్గించుకునేందుకు పలు ఇంటి చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. అవేమిటంటే..

**ఉప్పు నీళ్లు..**

అర టీస్పూన్ ఉప్పును ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి బాగా కలిపి నోట్లో పోసుకుని పుక్కిలించాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేస్తుంటే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీళ్లను పుక్కిలించడం వల్ల ఇది సహజసిద్ధమైన డిసిన్‌ఫెక్టెంట్‌గా పనిచేస్తుంది. దంతాల మధ్యలో చిక్కుకుని నొప్పికి కారణం అయ్యే ఆహార పదార్థాల అవశేషాలను తొలగిస్తుంది. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒక శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి బాగా చుట్టి కోల్డ్ ప్యాక్‌ను తయారు చేయాలి. దీన్ని సమస్య ఉన్న చోట బయటి వైపు దవడ లేదా బుగ్గపై పెట్టాలి. కనీసం 15 నుంచి 20 నిమిషాల పాటు ఇలా చేయాలి. రోజులో ఇలా వీలున్నన్ని సార్లు చేస్తుంటే దంతాల నొప్పి తగ్గిపోతుంది. చల్లదనం వల్ల రక్త నాళాలు కుచించుకుపోతాయి. దీంతో వాపు తగ్గుతుంది. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**లవంగాలు..**

లవంగాల నూనెను 2 లేదా 3 చుక్కలు ఒక కాటన్ బాల్‌పై వేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. దీన్ని కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత తీసేయాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేయాలి. లవంగాల నూనెలో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, అనస్థెటిక్ గుణాలను కలిగి ఉంటుంది. నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. వాపును తగ్గిస్తుంది. లవంగాల నూనెకు బదులుగా నేరుగా లవంగాలనే ఉంచవచ్చు. 1 లేదా 2 లవంగాలను నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. కొద్దిగా ఉమ్మి వచ్చే వరకు ఉండాలి. అనంతరం లవంగాలను కొద్దిగా కొరకాలి. దీంతో లవంగాల్లో ఉండే మిశ్రమం బయటకు వస్తుంది. ఇది దంతాలపై చేరుతుంది. ఈ సమయంలో లవంగాలను 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇదే స్టెప్స్‌ను రిపీట్ చేస్తుండాలి. దీని వల్ల కూడా దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెల్లుల్లి..**

ఒక వెల్లుల్లి రెబ్బను దంచి మెత్తగా చేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై అప్లై చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు కూడా కలుపుకోవచ్చు. కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి తీసేయాలి. తరువాత నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తుంటే దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లిలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాడిన పెప్పర్ మింట్ టీ బ్యాగ్‌ను తీసుకుని చల్లారిన తరువాత దాన్ని నొప్పి ఉన్న దంతంపై 20 నిమిషాల పాటు ఉంచాలి. పెప్పర్ మింట్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే దంతాల నొప్పి నుంచి బయట పడవచ్చు.

# అందులోనూ అనారోగ్యమే!



పర్యావరణానికి హానికరం కాదని చెబుతున్న 'బయోడీగ్రేడబుల్' ప్లాస్టిక్.. మానవ ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నదట. ముఖ్యంగా పేగులకు హానికలిగించే 'మైక్రోప్లాస్టిక్'ను విడుదల చేసి.. జీవక్రియను దెబ్బతీస్తున్నదట. తాజాగా, అమెరికా-చైనా పరిశోధకులు నిర్వహించిన ఓ అధ్యయనం ఈ విషయాలను వెల్లడించింది. బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్ తయారీలో ఎక్కువగా 'పాలీలాక్టిక్ యాసిడ్'ను వినియోగిస్తారనీ, ఇది 'మైక్రోప్లాస్టిక్'ను విడుదల చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు దీర్ఘకాలంలో మెటబాలిజంపై ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలుకలలో నిర్వహించిన వివిధ పరిశోధనల్లో ఈ ప్లాస్టిక్ కణాలు పేగులను దెబ్బతీసి.. వాటి జీవక్రియలనూ మార్చినట్టు కనుగొన్నారు. కొన్ని పరిశోధనల ప్రకారం.. సగటున ప్రతివ్యక్తి ఏటా తనకు తెలియకుండానే 39,000 నుంచి 52,000 మైక్రోప్లాస్టిక్ కణాలను తీసుకుంటున్నాడట. ఇక గాలిద్వారా శరీరంలోకి వెళ్లేవాటినీ కలుపుకొంటే.. ఆ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే.. మనుషుల రక్తం, కాలేయం, ఊపిరితిత్తులతోపాటు తల్లి పాలలోనూ మైక్రోప్లాస్టిక్ కనుగొన్నట్లు వెల్లడించారు. ఇవి మానవుల్లో జీవక్రియను ప్రభావితం చేస్తాయనీ, రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తాయనీ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, బయోడీగ్రేడబుల్ అయినప్పటికీ.. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచిస్తున్నారు. వాటికి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని చెబుతున్నారు.

# కాళేశ్వరం నుంచి బనకచర్ల దాకా..



రాజమండ్రి.. ఈ పేరు తెలుగువారిలో ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక భావనను కలిగిస్తుంది. ఇది తెలుగు సినిమాల ప్రభావం వల్ల కావచ్చు. కానీ, వాస్తవానికి కొబ్బరి చెట్లు, పచ్చటి పొలాలు, ప్రవహించే కాలువలు, నీళ్ల ప్రవాహాన్ని నియంత్రించే పాత లాకులతో ఈ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. మరీ ముఖ్యంగా ఇక్కడి ప్రజల మాటకారితనం, ఆత్మస్థైర్యం కట్టిపడేస్తాయి. సినిమాల్లో ఈ ప్రకృతి రమణీయత ఒక మాయజాలంలా కనిపిస్తుంది. రాజమండ్రి అనగానే మనకు వెంటనే గుర్తుకువచ్చేది.. నిండుగా పారే గోదావరి, ఆ నదిపై విస్తరించిన ఐదు కిలోమీటర్ల పొడవైన రైల్వే బ్రిడ్జి. ఒక్క మాటలో చెప్పాలంటే, మనుషులు, ప్రకృతి మధ్య ఉన్న ఆధ్యాత్మిక అనుబంధానికి ఈ ప్రాంతం ప్రతీక అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ధవళేశ్వరం బ్యారేజీ నిర్మాణానికి ముందు ఉభయ గోదావరి జిల్లాలు దుర్భిక్ష ప్రాంతాలుగా ఉండేవి. అభివృద్ధికి దూరంగా ఉండే ఈ ప్రాంతాలు తరచూ కరువు, వరద ప్రభావానికి గురయ్యేవి. 183233లో తీవ్రమైన కరువు, ఆ తర్వాత 183538 మధ్యకాలంలో వరుసగా మూడేండ్లు కరువు, 1839లో తుఫాను, ఆ తర్వాత సంవత్సరాల్లో కూడా విపత్తులు ఆ ప్రాంతాన్ని అతలాకుతలం చేశాయి. వరుస కరువులు, విపత్తుల కారణంగా ఆహారం లేక నిరాశ్రయులై ఆ ప్రాంతంలోని మూడో వంతు ప్రజలు మరణించారు. ఈ కాలాన్ని చరిత్రకారులు 'డొక్కల కరువు'గా (శరీరంలో మాంసం లేకుండా కేవలం ఎముకలు కనిపించే స్థితి) పేర్కొంటారు. ఆ కాలంలో బతుకడానికి పిల్లలను కొన్ని అణాలకే అమ్మేవారని ఒక సందర్భంలో సర్ ఆర్థర్ కాటన్ కుమార్తె ఎలిజబెత్ రీడ్ కాటన్ (లేడీ హోప్) చెప్పారు. ఈ దుస్థితికి విరుద్ధంగా నేడు గోదావరి డెల్టా అత్యంత సారవంతమైన, వ్యవసాయ ఉత్పాదకత కలిగిన ప్రాంతంగా మారింది. ఇది సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ధవళేశ్వరం ఆనకట్ట వల్లే సాధ్యమైంది. 1847లో ప్రారంభించి, 1852లో పూర్తయిన ఈ ఆనకట్ట ప్రజలను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడటమే కాకుండా ఆధునిక సాగునీటి వ్యవస్థకు బాటలు వేసింది. ఆయనను ఇప్పటికీ అక్కడి ప్రజలు ఆరాధిస్తారు.

అయితే, విమర్శనాత్మక దృష్టితో చూస్తే కాటన్ ఈ ఆనకట్టను బ్రిటిష్ ప్రభుత్వ ప్రయోజనాల కోసం నిర్మించారని భావించవచ్చు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి భూమి శిస్తు ద్వారా ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని.. కరువు నివారణ, ఈ ప్రాంత అభివృద్ధి ద్వితీయ లక్ష్యాలని విమర్శకులు అంటారు. రాజమండ్రి దగ్గర గోదావరి నది ఏడాది పొడవునా నిండుగా ప్రవహించడానికి ధవళేశ్వరం ఆనకట్ట కారణం. ఇది రాజమండ్రి నుంచి సుమారు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆ ఆనకట్ట లేకుంటే ఒక్కసారి ఆ ప్రాంతాన్ని ఊహించుకోండి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. తెలంగాణ అంతటా గోదావరిపైన ఇలాంటి బ్యారేజీలను నిర్మించి ఉంటే రాజమండ్రి వంటి అనేక సాంస్కృతిక కేంద్రాలతో తెలంగాణ విలసిల్లేది. అయితే, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీలు నిర్మించినప్పటికీ, అవి రాజకీయ క్రీడలో పావులుగా మారడం తెలంగాణ చేసుకున్న దురదృష్టకరం. తెలంగాణకు దక్కాల్సిన గోదావరి జలాలు రాజకీయాల వల్ల తెలంగాణ రైతాంగానికి అందకపోవడం మన దౌర్భాగ్యం. ఇక్కడ ఇంకో ఉదాహరణ కూడా చెప్పుకోవాలి. అది ఉమ్మడి ఏపీలో నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్. దీన్ని నిర్మించకముందు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు కరువుతో అల్లాడేవి. ఆ జిల్లాల ప్రజలు తక్కువ జీవన ప్రమాణాలతో బాధపడేవారు. గోదావరి జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాల రాజకీయ, సాంస్కృతిక ప్రాబల్యం కూడా చాలా తక్కువ. అయితే, ఈ ప్రాజెక్టును నిర్మించాక ఈ జిల్లాలు సామాజిక, ఆర్థికపరంగానే కాదు, రాజకీయపరంగానూ అసాధారణమైన వృద్ధి సాధించాయి.

ఈ ప్రాంతం అభివృద్ధి ప్రధానంగా కుల రాజకీయాలు, మీడియా, చలనచిత్ర పరిశ్రమలో కులాధిపత్యానికి దారితీసింది. కాళేశ్వరం, బనకచర్లపై నేడు చర్చ జరుగుతున్న నేపథ్యంలో ధవళేశ్వరం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల పోలిక, వాటి వల్ల జరిగిన మార్పులపై చర్చించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. నీటిపారుదల ప్రాజెక్టులు ఆ ప్రాంత ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరచడమే కాకుండా, రాజకీయ ప్రాబల్యాన్ని, సాంస్కృతిక ఆధిపత్యాన్ని పెంచడానికి కూడా దోహదపడతాయి. ధవళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆర్థికంగా ఎదిగిన ఉభయ గోదావరి జిల్లాలు మద్రాస్-ఆంధ్ర రాజకీయాలను ప్రభావితం చేయగా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చెందిన కృష్ణా-గుంటూరు జిల్లాలు ఉమ్మడి ఏపీ రాజకీయాలను శాసించాయి. ఉభయ గోదావరి జిల్లాలు గాని, కృష్ణా-గుంటూరు జిల్లాలు గాని ఆయా ప్రాంతాల్లో నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించకముందు తెలంగాణలోని ఏ ఒక్క జిల్లా కంటే కూడా ముందంజలో లేవనే విషయాన్ని తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతులు గుర్తించాలి. ఖర్చు లేకుండా సాగు నీరు లభ్యమవడంతో ఈ జిల్లాల్లో వ్యవసాయం లాభసాటిగా మారింది. వ్యవసాయంలో వచ్చిన 'మిగులు' ద్వారా వారి రాజకీయ ఆధిపత్యం పెరిగింది. నీటిపారుదల ప్రాజెక్టులు లేకుండా రాజకీయ నాయకత్వం బలపడదు. ఈ కోణంలో ఆలోచిస్తే కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపెట్టడం ఒక రాజకీయ వ్యూహంగా కనిపిస్తున్నది. కాళేశ్వరంపై లేనిపోని ఆరోపణలు చేయడం, దుష్ప్రచారం చేయడం, తద్వారా దానిపై నిరర్థక ప్రాజెక్టుగా ముద్ర వేసి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం వారి మొదటి లక్ష్యం. రెండవది, ఆర్థికంగా ఎదగకుండా చేసి తెలంగాణపై వెనుకబడిన ప్రాంతంగా ముద్రవేసి, ఇక్కడి ప్రజలను శాశ్వతంగా ఆత్మన్యూనతాభావంలో ఉంచడం.

ఇక బనకచర్ల విషయానికి వద్దాం. బనకచర్ల ప్రాజెక్టు నిర్మించనున్న ప్రాంతం, అంతర్-బేసిన్ జలాల మళ్లింపు, ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత సమయంపై తెలంగాణవాదులు ఎక్కువగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మిగులు జలాలు' అనే భావనను తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్లు వ్యతిరేకిస్తున్నారు. చివరి ప్రాజెక్టును దాటిన తర్వాత నదిలో లభ్యమయ్యే నీటిని 'మిగులు'గా పరిగణించాలని ఇంజినీర్లు వాదిస్తున్నారు. ఈ లెక్కన గోదావరి విషయంలో ధవళేశ్వరం బ్యారేజీని దాటిన తర్వాతే పారే జలాలను మిగులుగా పేర్కొనాలి. అందువల్ల మిగులు జలాలపై ఆధారపడి నిర్మించే ఏ ప్రాజెక్టు అయినా ధవళేశ్వరం దిగువన ఉండాలే తప్ప, ఎగువన కాదని వారు వాదిస్తున్నారు. అట్లాగే, ఎగువ ఉన్న నదీ పరీవాహక తీర రాష్ట్రాల అవసరాలు పూర్తిగా తీర్చకుండా అంతర్-బేసిన్ మళ్లింపు జరగకూడదని వారు గట్టిగా వాదిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల పుణ్యమాని తెలంగాణలో దశాబ్దాల తరబడి గోదావరి ఎండిపోయింది. గోదావరి వల్ల తెలంగాణకు ఇసుమంతైనా ప్రయోజనం కలగలేదు. అందుకే, స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం తన సాగు, తాగునీటి అవసరాలను తీర్చుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. ప్రస్తుతం కాళేశ్వరం చుట్టూ జరుగుతున్న పరిణామాలు, రాజకీయ వివాదాలన్నీ పలు అనుమానాలను లేవనెత్తుతున్నాయి. గోదావరి నీటిని ఇలాగే వదిలేయడం ద్వారా ఏపీకి లబ్ధి చేకూర్చడం, ఇతర నదీ బేసిన్లకు జలాలను తరలించడం దీని వెనుక ఉన్న ఉద్దేశమని తెలుస్తున్నది. తమిళనాడులో ఓట్లు కొల్లగొట్టడానికి బనకచర్ల ద్వారా పెన్నా, తూతపూఝు బేసిన్లకు గోదావరి నీటిని మళ్లిస్తున్నట్టయితే తెలంగాణకు జరిగే నష్టం అంతా ఇంతా కాదు. అది తరతరాలకు శాపంగా మారుతుంది. ఎందుకంటే పోతిరెడ్డిపాడు ఉదాహరణ మన కండ్లముందే ఉన్నది. కాళేశ్వరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అణా పైసా ఇవ్వలేదు. అయినా తెలంగాణ ప్రభుత్వమే పూర్తిగా తన సొంత వనరులతో ఈ ప్రాజెక్టును నిర్మించుకున్నది. నయా పైసా ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కాళేశ్వరం ద్వారా తెలంగాణకు అందుతున్న నీటిని ఇతర రాష్ట్రాల ప్రయోజనాల కోసం మళ్లించాలని చూస్తున్నది. తెలంగాణ జలాల విషయంలో 'అమ్మ పెట్టదు అడుక్కుతిననివ్వదుట' అన్నట్టుగా కేంద్రం వ్యవహరిస్తున్నది.

బనకచర్లకు సంబంధించి మరో అతిపెద్ద సమస్య ఏమంటే.. పక్షపాత ధోరణిని అవలంబిస్తున్న మీడియా, వాటిలో వస్తున్న కథనాలు. ఈ మీడియా ఎలాంటిదో అర్థం చేసుకునేందుకు కాళేశ్వరం విషయంలో జరిగిన విమర్శలు, దుష్ప్రచారమే చక్కని ఉదాహరణ. ఆర్థికంగా ఈ ప్రాజెక్టు సాధ్యపడుతుందా? ఆర్థిక భారం, స్థిరత్వం, పర్యావరణానికి జరిగే నష్టం, ప్రాజెక్టు వల్ల ముంపు, అటవీ సంరక్షణ, ముఖ్యంగా తెలంగాణకు నీళ్లు ఎందుకు అవసరమనే ప్రాథమిక ప్రశ్న సహా అనేక అంశాలపై దుష్ప్రచారం చేస్తూ ఈ మీడియా ప్రశ్నలు లేవనెత్తింది. తెలుగు, ఇంగ్లిష్ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇలాంటి ప్రశ్నలతో కూడిన కథనాలే ఎక్కువగా కనిపించాయి. ప్రధానమైన ప్రశ్నలు ఏమంటే.. నీళ్లను లిఫ్ట్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అంతగా ఖర్చు చేస్తున్నది? అందుకు అవసరమైన విద్యుత్తు భారాన్ని ఎందుకు మోయాలి? తెలంగాణను తరతరాలుగా కరువు ప్రభావిత ప్రాంతంగా ఉంచాలనుకోవడమే వారి ఉద్దేశమని సుస్పష్టం. పెరిగిన నీటిపారుదల వసతి అధిక వరి సాగుకు దారితీస్తుందని, తద్వారా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు పెరుగుతాయని కొందరు నిపుణులు వాదించడం విడ్డూరం. అటవీ భూములు మునిగిపోవడాన్ని ప్రస్తావిస్తూ పర్యావరణ ఆందోళనలను లేవనెత్తారు. అయితే, ఎక్కడ కూడా ఉమ్మడి ఏపీలో తెలంగాణ దశాబ్దాలుగా ఎదుర్కొన్న నిర్లక్ష్యం గురించి గాని, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి గాని ప్రస్తావించలేదు. తెలుగు, ఆంగ్ల మీడియాలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సమర్థిస్తూ ఒక్క కథనం కూడా ప్రచురితం కాలేదు. దీంతో జాతీయ ఆంగ్ల మీడియాలోనూ ఇలాంటి కథనాలే వచ్చాయి. నేటికీ కాళేశ్వరం వల్ల తెలంగాణలో జరిగిన మార్పు గురించి దేశ ప్రజలకు తెలియదు. ఈ ప్రతికూల ప్రచారం జాతీయ నిపుణులు, కేంద్ర పాలనా యంత్రాంగం, ట్రిబ్యునళ్లు, ఇతర వర్గాల వరకు అంతకంతకూ వ్యాపించింది. ధవళేశ్వరం లేదా నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల ప్రభావం నీళ్లకు అతీతంగా ఉంటుంది. అది మేధో మూలధనాన్ని సృష్టిస్తుందని గుర్తించడం చాలా ముఖ్యం. తెలంగాణ విషయంలో కాళేశ్వరానికి మద్దతిచ్చే నిపుణులు, మేధావుల గొంతుకలు జాతీయ చర్చలో చాలా తక్కువగా వినిపించాయి. పక్షపాత మీడియా సంస్థలు వారి గొంతుకలను నొక్కివేశాయి. అందుకే దుష్ప్రచార కథనాలు ఈ చర్చలో ఎక్కువగా ఆధిపత్యం చెలాయించాయి. ఇప్పుడు బనకచర్ల విషయానికి వద్దాం. నేడు దేశంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట బనకచర్ల. ఆ ప్రాజెక్టు ఆర్థికంగా సాధ్యపడుతుందా? దాని ఆర్థిక భారం మాటేమిటి? నదీ పరీవాహక ప్రాంతం వెలుపల నీళ్లను ఎందుకు మళ్లిస్తున్నారు? అంత అత్యవసరం ఏమొచ్చింది? అని తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతాంగం నిలదీస్తున్నది. కాళేశ్వరం విషయంలో తీవ్ర చర్చనీయాంశమైన నీటిని ఎత్తిపోసే ఖర్చు గురించి ఇప్పుడు ఏ ఒక్క మేధావి కూడా గొంతు పెగలడం లేదు. పర్యావరణ సమస్య ఇప్పుడు అకస్మాత్తుగా తక్కువ ప్రాధాన్యాంశంగా మారిపోయింది. ప్రతిపాదిత పైప్‌లైన్లు నల్లమల అటవీ ప్రాంతం నుంచి వెళ్తాయి. దాని వల్ల సున్నితమైన పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటుంది. భారీ జలాశయాల నిర్మాణం వల్ల అక్కడి స్థానికులు నిరాశ్రయులవుతారు. కాళేశ్వరంపై విమర్శలు గుప్పించిన న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, హక్కుల కార్యకర్తలు సహా పౌర సమాజం ఇప్పుడు బనకచర్ల విషయంలో మౌనం దాల్చడం ఆందోళనకరం. ఈ గొంతుకలన్నీ మూగబోవడంతో బనకచర్ల పట్ల తెలంగాణ అభ్యంతరాలను నొక్కిపెట్టడం ద్వారా ఒక వర్గం మీడియా పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నది. బనకచర్ల విషయంలో ఇలాంటి ఆందోళనలను లేవనెత్తితే వాటిని అభివృద్ధి నిరోధకులుగా అభిప్రాయాలుగా, రాజకీయ ప్రేరేపితమైనవిగా ఈ మీడియా తోసిపుచ్చుతున్నది.

ఇప్పుడు కూడా తెలంగాణకు బనకచర్ల ఏ విధంగా నష్టం చేస్తుందో తెలియజేయకుండా దాని వల్ల ఆంధ్రకు కలిగే ఉపయోగాల గురించి ఎక్కువగా ప్రస్తావిస్తున్నది. అదీ తెలంగాణ ఎడిషన్లలో. ఇది బానిస మనస్తత్వాలపై ప్రయోగించే సాధనం. తన అవసరాలు, తను ఏం కోల్పోతున్నాడో బానిసకు తెలియకుండా దాచిపెట్టి.. యజమాని, ఆయన కుటుంబ అవసరాలను ప్రముఖంగా చూపెట్టే ప్రయత్నంలో బానిసను త్యాగాల దిశగా నడిపించే ప్రయత్నం జరుగుతుంది. పోతిరెడ్డిపాడు విషయంలో అదే జరిగింది. ఇప్పుడు బనకచర్ల విషయంలో అదే జరుగుతున్నది.

మహబూబ్ నగర్, నల్లగొండ, ఖమ్మం రైతులను విస్మరించి కరువు జిల్లాల పేరుతో కృష్ణా నీళ్లను ఏపీకి తరలించినట్టు.. ఇప్పుడు అదే ప్రాతిపదికన తెలంగాణ రైతుల ప్రయోజనాలను తక్కువ చేసి చూపుతూ బేసిన్‌లో లేని రైతుల ప్రయోజనాలే ముఖ్యమన్నట్టు వార్తలు ప్రచురిస్తున్నారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ఈ మీడియా రాసిన వార్తలను మనం చూశాం. కాళేశ్వరానికి వ్యతిరేకంగా జాతీయ నిపుణులు మొదలుకొని అనామకులు చెప్పే విషయాల వరకు మొదటి పేజీల్లో ఏ విధంగా ప్రచురించారో గుర్తుచేసుకోవాలి. ఎక్కడా వినపడని, చదువని వాదనలను కాళేశ్వరంపై ప్రచురించారు. టీవీల్లో ప్రసారం చేశారు. జల నిపుణులుగా చెప్పుకొనే వ్యతిరేకుల అభిప్రాయాలకు ఇచ్చిన విలువ కాళేశ్వరం వల్ల ఒనగూడే ప్రయోజనాలకు ఈ మీడియా ఇవ్వలేదు. నరనరానా తెలంగాణ అంటే వ్యతిరేకత నింపుకొన్న ఒక మేధావి వర్గం కాళేశ్వరం వల్ల కళ్లకు కనిపిస్తున్న అభివృద్ధిని విస్మరించింది. వారికే ఈ మీడియా పెద్దపీట వేస్తున్నది. ముఖ్యంగా వారి అభిప్రాయాలను ప్రచురిస్తున్నాయి ఈ పత్రికలు. టీవీల్లో చూపిస్తున్నారు. కాళేశ్వరం విషయంలో అదే జరుగుతున్నది. కాళేశ్వరం, బనకచర్ల కథనాల్లో మనకు ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. తెలంగాణను కించపరచడం, తెలంగాణ ప్రయోజనాలను తక్కువ చేయడం, తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీయడమే ఈ వర్గం మీడియా లక్ష్యం. తాము చదివే పత్రికలు, చూసే టీవీ చానళ్లు చాలా అరుదుగా తమ సమస్యలను ప్రస్తావిస్తాయని తెలంగాణ రైతు లు గుర్తించాలి. తాము చెప్పింది, చూపించిందే ముఖ్యమైన అంశమని భావించేలా ఈ పక్షపాత మీడియా తెలంగాణ ప్రజలపై తమ అభిప్రాయాలను రుద్దుతుంది. తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించే మీడియా, వార్తాపత్రిక లు.. తెలంగాణ ప్రయోజనాలను సమర్థించే పత్రికల కంటే ఎక్కువగా ప్రాచు ర్యం పొందడం మన దురదృష్టకరం.

## ఎరుపు రంగు పాలకూరతో ఎన్నో లాభాలు..
## తరచూ తినాల్సిందే..!



మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల ఆకుకూరల్లో పాలకూర కూడా ఒకటి. దీన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. పాలకూరను తింటే అనేక పోషకాలు కూడా లభిస్తాయి. అయితే పాలకూర పేరు చెప్పగానే ఆకుపచ్చ రంగులో ఉండే ఆకులే ఊహకు వస్తాయి. కానీ మీకు తెలుసా ? ఇందులోనూ అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో ఎర్ర పాలకూర కూడా ఒకటి. ఇది ముదురు ఊదా రంగులోనూ ఉంటుంది. మార్కెట్‌లో మనకు ఈ పాలకూర కూడా లభిస్తుంది. ఎరుపు రంగు పాలకూరలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే ఆ కూరకు ఎరుపు రంగు వస్తుంది. ఆకుపచ్చ రంగు పాలకూరలాగే ఎరుపు రంగు పాలకూర కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

ఎరుపు రంగు పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులో బీటా సయనిన్స్, ఆంథో సయనిన్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకుపచ్చ పాలకూరలో ఉండవు. అందువల్ల ఎరుపు రంగు పాలకూరను తింటే యాంటీ ఆక్సిడెంట్లను అధిక మొత్తంలో పొందవచ్చు. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య చాయలు తగ్గుతాయి. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పాలకూరను తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.


**గుండె ఆరోగ్యానికి..**

ఎరుపు రంగు పాలకూరలో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ వల్ల రక్త నాళాలపై పడే ఒత్తిడి తగ్గి రక్త నాళాలు ప్రశాంతంగా మారుతాయి. రక్త నాళాలు వెడల్పు అవుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల గుండెపై పడే భారం తగ్గుతుంది. ముఖ్యంగా బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పాలకూరను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఈ పాలకూరను తింటే శరీరంలోని కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా లభిస్తాయి. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. ఈ పాలకూరను తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

**శరీర శక్తి సామర్థ్యాలకు..**

రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు ఎరుపు రంగు పాలకూర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. దీని వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. మళ్లీ యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు త్వరగా కోలుకుని శక్తిని పుంజుకుంటాయి. దీంతో మళ్లీ దృఢంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. ఎరుపు రంగు పాలకూరలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా ఎరుపు రంగు పాలకూరతో అనేక లాభాలను పొందవచ్చు. కనుక దీన్ని తరచూ తినాలి.

## బ్రహ్మ ముహూర్తం.. భలే లాభం!



బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేవడం మంచిదని ఇంట్లో పెద్దలు చెబుతారు. ఈ సమయంలో చదివితే బాగా గుర్తుంటుందని బడిలో టీచర్లూ చెబుతుంటారు. సూర్యోదయానికి గంటన్నర ముందు నుంచి 48 నిమిషాల సమయాన్ని బ్రహ్మ ముహూర్తంగా పేర్కొంటారు పెద్దలు. ఈ సమయంలో నిద్ర లేచినంత మాత్రాన అద్భుతాలు జరిగిపోవు. కానీ, ఈ వేళను సమర్థంగా వాడుకుంటే.. బోలెడన్ని ప్రయోజనాలు ఉన్నాయని నిపుణుల మాట. బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేవడం వల్ల పరిసరాల్లో ఎటువంటి అలజడి ఉండదు. చుట్టూ ప్రశాంతంగా ఉంటుంది. రోజు తేలికగా మొదలైందన్న భావన కలుగుతుంది. మానసిక, భౌతిక పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్ల మనసు చదువుపై కేంద్రీకృతం అవుతుంది. ఆయుర్వేద శాస్త్రాల ప్రకారం బ్రహ్మ ముహూర్తంలో లేవడం వల్ల వాత, పిత్త, కఫ దోషాలు తొలగిపోతాయి. దీన్ని అలవాటుగా మార్చుకుంటే జీర్ణక్రియలు సాఫీగా సాగుతాయి. రక్తప్రసరణ మెరుగవుతుంది. రోగనిరోధక వ్యవస్థ అనేకరెట్లు బలపడుతుంది. బ్రహ్మ ముహూర్తంలోనే నిద్రలేచేవాళ్లు సూర్యోదయం తర్వాత ఆరుబయటికి వస్తారు. దీంతో ఉదయకాంతి శరీరంపై ప్రసరిస్తుంది. ఆహ్లాదకరమైన పరిసరాలను చూడటం వల్ల సెరటోనిన్ హార్మోన్ విడుదలవుతుంది. ఈ హార్మోన్ మానసికోల్లాసాన్ని పెంచుతుంది. చికాకు, బెంగ వంటి మానసిక భారాలను తగ్గిస్తుంది. ఆందోళన కూడా తగ్గుతుంది. త్వరగా నిద్ర లేవడం వల్ల తెల్లవారాక వాకింగ్, రన్నింగ్, జాగింగ్ చేయడానికి కావాల్సినంత సమయం ఉంటుంది. అలాగే రోడ్లు, పార్కులు, పరిసరాలు అనుకూలంగా ఉంటాయి. సూర్యోదయ సమయంలో వాహనాల రద్దీ ఉండదు. పరిశ్రమలు మూసి ఉంటాయి. గాలిలో ఆక్సిజన్ అధికంగా ఉంటుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెంచుకోవడానికి, దీర్ఘ శ్వాస సాధన చేసేవారికి ఇది అనుకూల సమయం. త్వరగా నిద్రలేవడం వల్ల వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. కాబట్టి రోజువారీ పనులు ముందుగా మొదలుపెడతారు. అలాగే ముందుగానే పూర్తిచేస్తారు. కాబట్టి సక్సెస్ రేటు పెరుగుతుంది.

# తనదాకా వస్తే గానీ..



ఓ మహిళ ఒక రోజు గాంధీజీ వద్దకు వచ్చారట. గాంధీజీతో తన గోడు ఇట్లా వెళ్లబోసుకున్నారట. 'బాపూజీ.. నా కుమారుడు నిత్యం బెల్లం తింటున్నాడు. ఎంత చెప్పినా వినడం లేదు. మీరు చెప్తే వింటాడని మీ వద్దకు తీసుకొచ్చాను' అని ఆమె చెప్పారట. అయితే తనకు ఓ వారం రోజుల సమయం కావాలని ఆమెను గాంధీజీ అడిగారట. అంత వ్యవధి ఎందుకని గాంధీజీని తన అనుచరులు అడిగారట. వారం రోజుల తర్వాత ఆ బాలుడిని పిలిపించి బెల్లం తినొద్దని గాంధీజీ చెప్పి పంపించారట. తనకూ బెల్లం తినే అలవాటు ఉన్నది కాబట్టే, తాను మారిన తర్వాత గానీ ఇతరులకు నీతులు చెప్పొద్దనే ఉద్దేశంతోనే తాను మొదట ఆ బాలునికి దీని గురించి చెప్పలేదని గాంధీజీ తన అనుచరులకు చెప్పారట. అంటే తాను పాటించకుండా ఏ విషయం ఇతరులకు చెప్పొద్దని గాంధీజీనే చెప్పారు. ఇదంతా ఇప్పుడెందుకు అంటే మీడియా గొంతు నొక్కేస్తున్నారని గతంలో చెప్పిన మన ముఖ్యమంత్రి ఇప్పుడు అదే మీడియా విషయంలో, ప్రధానంగా జర్నలిస్టుల విషయంలో వ్యవహరిస్తున్న తీరు గురించి చెప్పేందుకే ఈ ఉపోద్ఘాతం. రాష్ట్ర ముఖ్యమంత్రి తాను విపక్షంలో ఉన్నప్పుడు మీడియా హక్కుల గురించి మాట్లాడారు. జర్నలిస్టులకు అండగా ఉంటానన్నారు. నాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని చెప్పిన ఆయన ఇప్పుడు తనను ప్రశ్నిస్తున్నవారిని అసలు జర్నలిస్టులే కాదంటున్నారు. అంతేకాదు, మీడియా మీట్‌లో ముందు వరుసలో కాలు మీద కాలేసుకొని కూర్చుని తమకు నమస్కారం పెట్టాలనే ధోరణిలో జర్నలిస్టులు ఉంటున్నారని ఎద్దేవా చేస్తూ, అలాంటివారి చెంప చెల్లుమనిపించాలన్నారు. అంతేకాదు, కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులుగా చెలామణి అవుతున్నారని కూడా ఫైరయ్యారు. 'అ ఆ'లు కూడా రానివారు తాము జర్నలిస్టులమ ని చెప్పుకొంటున్నారని సెలవిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ పాలన గురించి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని కొందరి చేత పనిగట్టుకుని దుష్ప్రచారం చేయించిన ఆయనకు నాటి మీడియా ఎంతో నచ్చింది. అప్పట్లో ఏ ఆధారాలు లేకుండానే బురదజల్లిన ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి సహా నాడు వాటిని ప్రసారం చేసిన జర్నలిస్టు సమూహాల గురించి ఆహా ఓహో అంటూ కొనియాడారు. కానీ, ప్రస్తుతం అధికారంలోకి రాగానే అవే వేళ్లు తన వైపునకు చూపేసరికి అసెంబ్లీ సాక్షిగా బట్టలూడదీసి జర్నలిస్టులను కొట్టాలంటున్నారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఒక వేదికగా నిలిచే ప్రెస్ క్లబ్‌ను కల్లు కాంపౌండ్, పబ్బులతో పోల్చడం ముఖ్యమంత్రికే చెల్లింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భానికి ముందు కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తమ ఇష్టానుసారంగా మాట్లాడారు. అప్పుడు సంతో షపడిన ఇదే సీఎం, ఇప్పుడు కస్సుబుస్సులా డుతున్నారు. తన దాకా వస్తే ఇలా ఉంటుం దా? కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులు, మీలాంటి రాజకీయ నాయకుల ప్రయోజనాల కోసం పనిచేస్తే జర్నలిస్టు సమాజమంతా తప్పు చేసినట్టు మాట్లాడటం, చులకనభావంతో చూడ టం సరికాదు. జర్నలిస్టులు అనేవాళ్లను సమాజంలో చెడుగా చూపించే ప్రయత్నాన్ని మీరు పనిగట్టుకుని చేయడాన్ని జర్నలిస్టులు గాని, జర్నలిస్టు సంఘాలు గాని సహించవు. మన సీఎం మాత్రమే కాదు, ఆయన పాత మిత్రులు, ఆ మిత్రులకు తోడైన కొందరు కొత్త మిత్రులు.. అందరూ మీడియాపై విరుచుకుపడుతున్నవారే. ఎటొచ్చి జర్నలిస్టులే ఎటూ కాకుండాపోతున్నారు. రాహుల్‌గాంధీ నిత్యం ప్రజాస్వామ్యం గురించి, భావప్రకటనా స్వేచ్ఛ గురించి మాట్లాడుతున్నారు. చేతిలో రాజ్యాం గం పుస్తకాన్ని పట్టుకొని తిరిగే ఆయనకు ఆ రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1)(ఏ) భావప్రకటనాస్వేచ్ఛ గురించి బాగా తెలుసు కాబట్టి, మీడియాకు స్వేచ్ఛ ఉండాలని కోరుకుంటున్నారు. తన గురించి ఎవ్వరు , ఏం మాట్లాడినా ఫర్వాలేదంటున్నారు. తనకు నచ్చిన విధంగా ముందుకెళ్తానని చెప్తున్నారు. కానీ, మన సీఎం మాత్రం, వాళ్ల అధినాయకుడి బాట కు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. ఏడాదిన్నరలోనే తమను ప్రశ్నించిన జర్నలిస్టులపై ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో మన కండ్లముందున్నది. ఒక చెం ప కొడితే మరో చెంప చూపించాలనే గాంధీజీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఏనాడో గాలికి వదిలేసింది. అయితే మన ముఖ్యమంత్రి గాంధేయ మార్గంలో నడుస్తున్నానని బయటకు చెప్తూనే అనేక చోట్ల ఆవేశంతో మాట్లాడే మాట లు యథావిధిగా మీడియా ప్రసారం చేస్తే మాత్రం సదరు ముఖ్యమంత్రికి చిర్రెత్తుకొస్తుంది. పలు సభల్లో ఆయన మాట్లాడుతూ పేగులు మెడలో వేసుకుంటానని, బట్టలూడదీసి కొడతానన్నారు. ఆ మాటలను యథావిధిగా ప్రసారం చేస్తే జర్నలిస్టులపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ పాలన జనరంజకంగా ఉంటే జర్నలిస్టులు అదే విషయాన్ని రాస్తారు. లేదు, ప్రజా కంఠకంగా పాలన సాగుతుంటే దానిని ప్రశ్నల రూపంలో సంధించి పాలకులకు తెలిసివచ్చేలా చేస్తుంటా రు. పాలకులనేవారు సద్విమర్శలను, సూచన రూపంలో వచ్చే వార్తలను అనుకూల దృక్పథంతో తీసుకోవాలి. అంతేకానీ, మీడియా సం స్థలు తమకు బాకా ఊదాలని, ఇంద్రుడు చం ద్రుడు అని పొగడాలని, తాము ఏం చేసినా ఏ నిర్ణయం తీసుకున్నా అదే సరైనదన్న రీతిలో వార్తలు కవర్ చేయాలని భావించడం పెద్ద తప్పు. తమ తప్పులను సరిచేసుకోకుండా మీడియాపైనా, జర్నలిస్టులపైనా విరుచుకుపడటం ఈ మధ్య ప్రతీ ఒక్కరికి ఫ్యాషన్‌గా మారింది. ఏ విభాగంలోనైనా ఒక్కరో, ఇద్దరో తప్పులు చేస్తుంటారు, అంతమాత్రాన మొత్తం ఆ విభాగానికే అంటగట్టడం, తక్కువ చేసి మాట్లాడటం ఏలికలకు తగదు. సమాజంలో గౌరవప్రదమైన వృత్తిగా భావించే జర్నలిజం, ఆ వృత్తిని ఆధారంగా చేసుకొని జీవిస్తున్న జర్నలిస్టులపై చులకనాభావం తగదు. రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు రాజకీయులు ప్రతిబంధకాలుగా మారడం మంచిది కాదు.

# బైక్‌ను ఎన్ని కి.మీ తర్వాత సర్వీస్ చేయాలి? సరైన సమయం ఏది?



మీరు బైక్ సర్వీసింగ్ కోసం వెళ్ళినప్పుడల్లా సర్వీసింగ్ సమయంలో ఆయిల్ ఫిల్టర్, ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. ఎయిర్ ఫిల్టర్ కూడా మారుస్తారు. ఆయిల్ వేయడమే కాకుండా చైన్ కూడా తనిఖీ చేస్తారు. ఎలక్ట్రికల్ సిస్టమ్, వైరింగ్ కూడా తనిఖీ.. బైక్ నడుపుతున్నప్పుడు మీరు చాలా విషయాలను గుర్తుంచుకోవాలి. మీరు బైక్ నడుపుతుంటే మీ బైక్‌ను ఎప్పుడు సర్వీస్ చేయించుకోవాలో మీరు తెలుసుకోవాలి. దీనికి సరైన సమాధానం మీకు తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుందాం. సర్వీసింగ్‌లో ఆలస్యం చేస్తే ఎలాంటి సమస్యలు వస్తాయో కూడా తెలుసుకుందాం.

**బైక్ సర్వీసింగ్ కి ఇది సరైన సమయమా?**

ప్రతి 2000 కి.మీ. కి బైక్ సర్వీస్ చేయాలి. సకాలంలో సర్వీస్ చేస్తే బైక్ పనితీరు, ఇంజిన్ లైఫ్, మైలేజ్ అన్నీ బాగా, బలంగా ఉంటాయి. కొత్త బైక్ మొదటి సర్వీస్ 500-750 కి.మీ. వద్ద చేయాలి. అలాగే ఏదైనా కారణం చేత మీరు 2000 కి.మీలకు సర్వీస్ చేయలేకపోతే ఖచ్చితంగా 2500 కిలోమీటర్ల వద్ద చేయండి. కానీ 2500 కి.మీ. కంటే తరువాత సర్వీస్ చేయవద్దు. మీరు ఇలా చేస్తే క్లచ్ ప్లేట్, పిస్టన్, బైక్ చైన్ కూడా దెబ్బతింటుంది.

**ఆలస్యంగా సర్వీసింగ్ చేయడం వల్ల కలిగే నష్టాలు ఇవే:**

మీరు బైక్‌ను సకాలంలో సర్వీస్ చేయకపోతే పిస్టన్ దెబ్బతిన్నట్లయితే. దానిని మరమ్మతు చేయడానికి మీకు దాదాపు 3 వేల రూపాయలు, క్లచ్-పిస్టన్ మరమ్మతు చేయడానికి 4500 రూపాయల వరకు ఖర్చవుతుంది. ఇంజిన్ దెబ్బతిన్నట్లయితే మీరు 6 నుండి 7 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**సర్వీసింగ్‌లో ఏమి జరుగుతుంది?**

మీరు బైక్ సర్వీసింగ్ కోసం వెళ్ళినప్పుడల్లా సర్వీసింగ్ సమయంలో ఆయిల్ ఫిల్టర్, ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. ఎయిర్ ఫిల్టర్ కూడా మారుస్తారు. ఆయిల్ వేయడమే కాకుండా చైన్ కూడా తనిఖీ చేస్తారు. ఎలక్ట్రికల్ సిస్టమ్, వైరింగ్ కూడా తనిఖీ చేస్తారు. మీ బైక్ ఇంజిన్ చాలా శబ్దం చేస్తుంటే మీరు దానిని సర్వీస్ చేయించుకోవచ్చు. లేదా మైలేజ్ తక్కువగా ఉంటే, అలాగే బైక్ నుండి పొగ వస్తుంటే మీరు వెంటనే బైక్‌ను సర్వీస్ చేయించుకోవాలి.

# ప్రభుత్వం అందరి వాట్సాప్ కాల్స్‌ను రికార్డు చేస్తుందా? ఇది నిజమేనా?




భారతదేశంలో లక్షలాది మంది వినియోగదారులు వ్యక్తిగత, వృత్తిపరమైన కమ్యూనికేషన్ కోసం వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారు. ప్రైవసీ గురించి పెరుగుతున్న ఆందోళనల మధ్య, ఈ సందేశం భయాందోళనలకు గురిచేసింది. వినియోగదారులు ఎటువంటి రాజకీయ లేదా మతపరమైన విషయాలను పంచుకోకుండా ఉండాలని.. భారత ప్రభుత్వం అన్ని వాట్సాప్ వాయిస్, వీడియో కాల్‌లను రికార్డ్ చేసి సేవ్ చేసే కొత్త నిబంధనలను ప్రవేశపెట్టిందని వాట్సాప్‌లో ఈ వార్త వైరల్ అవుతోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లను ప్రభుత్వ సంస్థలు పర్యవేక్షిస్తాయని కూడా ఆరోపించింది. అయితే, ఈ వాదన పూర్తిగా అబద్ధమని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. భారతదేశంలో లక్షలాది మంది వినియోగదారులు వ్యక్తిగత, వృత్తిపరమైన కమ్యూనికేషన్ కోసం వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారు. ప్రైవసీ గురించి పెరుగుతున్న ఆందోళనల మధ్య, ఈ సందేశం భయాందోళనలకు గురిచేసింది. వినియోగదారులు ఎటువంటి రాజకీయ లేదా మతపరమైన విషయాలను పంచుకోకుండా ఉండాలని సూచించారు. ఎందుకంటే ఫోన్ మంత్రిత్వ శాఖ వ్యవస్థకు అనుసంధానించబడి ఉంటుందని, ఉల్లంఘించినవారు వారెంట్ లేకుండా అరెస్టును ఎదుర్కోవలసి ఉంటుందని వైరల్ అవుతోంది.

# శాస్త్రవేత్తల అపురూప సృష్టి.. మునగాకుతో ఆవుకు సూపర్ ఫుడ్.. కిలో రూ. 2 కే దాణా



మునగాకు మనుషులకు సంజీవని అని అంటారు. ఎందుకంటే 300 లకు పైగా వ్యాధులను నయం చేసే శక్తి ఈ మునగాకులో ఉందని పరిశోధనలలో తేలింది. అయితే ఇప్పుడు ఈ మునగాకుతో చేసే ఆహారం ఆవులకు కూడా సూపర్ అని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు మునగ ఆకులతో ఒక ఫార్ములాను తయారు చేశారు. దీనిని ఆవులకు తినిపించినప్పుడు అద్భుతమైన ఫలితం వచ్చింది. ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పశువులను ఆరోగ్యంగా ఉంచి.. పాల ఉత్పత్తిని అద్భుతంగా పెంచే దేశీ ఫార్ములాను అభివృద్ధి చేశారు. ఈ ఫార్ములా ప్రత్యేకత ఏమిటంటే ఖరీదైన సప్లిమెంట్ ఆధారంగా తయారు చేసింది కాదు. భారతీయులు అద్భుతమైన ఔషధగుణాలు ఉన్న మొక్క మునగ అని భావిస్తారో దానిని నుంచి తయారు చేశారు. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని తయారు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. మునగాకుతో చేసిన పొడిని పశువులు తినే ఆహారంలో చేర్చినప్పుడు ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పాల ఉత్పత్తి 20 నుంచి 25 శాతం పెరిగింది. అలాగే ఆవుల శరీరంలో ప్రోటీన్, జింక్, ఫైబర్ పరిమాణంలో గణనీయమైన పెరుగుదల కనిపించిందని చెప్పారు. ఈ స్వదేశీ ఫార్ముల అతిపెద్ద లక్షణం దీని ధర. మన దేశంలో సాధారణంగా పశువుల దాణా కిలోకు 10 నుంచి 15 రూపాయలు ఖర్చవుతుంది. అయితే ఇప్పుడు ఈ మునగ ఆకుతో పశువులకు దాణా కిలోకు కేవలం 2 రూపాయల ఖర్చుతోనే తయారు చేయవచ్చు. ఇలా ఖర్చు తక్కువ కావడం వలన పాల ఉత్పత్తిదారులకు లాభదాయకంగా ఉండటమే కాదు..ఆర్థికంగా కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**అన్ని సీజన్లకు అనువైన రెడీమేడ్ ఫీడ్**

మునగాకుని ఇప్పటివరకు ఆకు కూరలు లేదా ఔషధంగా మాత్రమే భావించేవారు. అయితే ఇక నుంచి ఇది పశుగ్రాసానికి సూపర్‌ఫుడ్‌గా మారింది. శాస్త్రవేత్తల ప్రకారం దీని ఆకులలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం, పాలు, గుడ్ల కంటే ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ ఉన్నాయి. ఈ మునగాకులో దాదాపు 21.53 శాతం ముడి ప్రోటీన్, 24.07 శాతం యాసిడ్ డిటర్జెంట్ ఫైబర్ మరియు 17.55 శాతం న్యూట్రల్ డిటర్జెంట్ ఫైబర్ ఉన్నాయి. దీనికి ఉన్న మరొక గొప్ప గుణం ఏమిటంటే.. ఈ మునగ చెట్టు కరువు పరిస్థితులలో కూడా సులభంగా పెరుగుతుంది. తక్కువ నీరు ఉన్న భూమిలో కూడా ఈ మొక్కను పెంచవచ్చు. కోసిన వెంటనే ఆకులు పెరగడం మొదలు మునగ చెట్లను 50-50 లేదా 30-30 సెం.మీ దూరంలో నాటితే.. తక్కువ సమయంలోనే సమృద్ధిగా ఆకులు దిగుబడి వస్తుందని, ఎండిన తర్వాత ఆ ఆకులను ఆహారంగా మార్చవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బుందేల్‌ఖండ్ ఆర్థిక వ్యవస్థలో పాల ఆధారిత మార్పు తీసుకురావడానికి ఈ ఆవిష్కరణను ఆచరణలో పెట్టమని ఇప్పుడు శాస్త్రవేత్తలు పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తున్నారు. ఝాన్సీ నుంచి ప్రారంభమైన ఈ ప్రయోగం ఇప్పుడు మొత్తం దేశానికి కొత్త ఆశాకిరణంగా ఉద్భవిస్తోంది.

# భారత రైల్వే కీలక నిర్ణయం.. ఇప్పుడు రైళ్లలో కూడా బ్లాక్ బాక్స్ ఏర్పాటు!



భారత రైల్వే ప్రయాణికుల కోసం కొత్త కొత్త సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు కూడా పెరిగిపోతున్నాయి. ప్రమాదాలను అరికట్టేందుకు రైల్వే చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు రైళ్లలో బ్లాక్ బాక్స్‌ను ఏర్పాటు చేయనుంది. ఇది సాధారణంగా విమానాల్లో మాత్రమే ఉంటుంది. కానీ ఇప్పుడు రైళ్లలో ఏర్పాటు చేసేందుకు.. బ్లాక్ బాక్స్.. దీని చాలా సార్లు వినే ఉంటారు. దీనిని విమానాలలో ఏర్పాటు చేస్తారు. బ్లాక్ బాక్స్‌లో పైలట్ మాట్లాడిన మాటలు పూర్తిగా రికార్డు అవుతాయి. దీని వల్ల ప్రమాదం జరిగేందుకు కారణాలను తెలుసుకోవచ్చు. విమానాల మాదిరిగానే ఇప్పుడు ప్రతి రైలులోనూ బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయనుంది రైల్వే. ఈ బ్లాక్ బాక్స్ రైలు ఇంజిన్‌లో అమర్చుతారు. లోకో పైలట్ ప్రతి కార్యాచరణ దానిలో రికార్డ్ అవుతుంది. సంభాషణ ఆడియో-వీడియో రికార్డింగ్ ఉంటుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేశారు. కొత్త రైళ్ల ఇంజిన్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయడానికి టెండర్లు కూడా జారీ చేశారు. అంటే బనారస్ లోకో వర్క్స్ ఈ టెండర్లను జారీ చేసింది. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి రవాణా చేయడానికి రైల్వేల భారీ నెట్‌వర్క్ పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో ప్రమాదాలకు కారణాన్ని కనుగొనడంలో, వాటిని నివారించడంలో బ్లాక్ బాక్స్ వంటి సాంకేతికత చాలా సహాయపడుతుంది. హై స్పీడ్ రైళ్ల ఆపరేషన్ కారణంగా దీని అవసరం మరింతగా అనుభూతి చెందుతోంది. రైలు ప్రమాదాలను నివారించడానికి రైల్వేలు ఈ చర్య తీసుకోబోతున్నాయి. విమానాల మాదిరిగానే సుదూర రైళ్ల ఇంజిన్లలో 'బ్లాక్ బాక్స్ ' ఏర్పాటు చేయనున్నారు. లోకో పైలట్ క్యాబిన్, స్థానిక రైళ్ల మోటార్‌మ్యాన్ క్యాబిన్‌లను క్రూ వాయిస్ అండ్ వీడియో రికార్డింగ్ సిస్టమ్‌తో అమర్చనున్నారు. దీనితో పాటు బోగీ వెలుపల ఆడియో విజువల్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తారు . లోకో పైలట్ క్యాబిన్‌లో కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాల ద్వారా లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ పర్యవేక్షిస్తారు. ఇవన్నీ వ్యవస్థలో నమోదు అవుతాయి. అలాగే విమాన ప్రమాదంలో బ్లాక్ బాక్స్ సహాయపడినట్లే ఈ వ్యవస్థ ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితిలో రైల్వేలకు సహాయపడుతుంది. ఈ సాంకేతికత సహాయంతో రైలు ప్రమాదం జరిగినప్పుడు అసలు కారణాన్ని కనుగొనవచ్చు.

# కస్టమర్లకు అలర్ట్.. ఆగస్టులో 15 రోజులు బ్యాంకులు బంద్.. ఏయే రోజుల్లో అంటే..




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను విడుదల చేస్తుంటుంది. ఆగస్ట్ నెలలో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆగస్ట్ నెల ముగిసే వరకు ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం.. చాలా మందికి ప్రతి రోజు బ్యాంకు నిమిత్తం పనులు ఉంటాయి. అలాంటి వారు నెలలో ఏయే రోజుల్లో బ్యాంకులు మూసి ఉంటాయోనన్న విషయాన్ని ముందస్తుగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకుంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆగస్టు నెలలో బ్యాంకులకు చాలా రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఏకంగా నెలలో సగం రోజులు బ్యాంకులు మూసి ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను విడుదల చేస్తుంటుంది. ఆగస్ట్ నెలలో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆగస్ట్ నెల ముగిసే వరకు ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం.

ఆగస్టు 3, ఆదివారం: దేశ వ్యాప్తంగా సాధారణ సెలవు ఉంటుంది.

ఆగస్టు 8, శుక్రవారం: సిక్కిం, ఒడిశా ప్రాంతాల్లో సెలవు (గిరిజన పండుగ.. టెండాంగ్‌లో రమ్ ఫండ్)

ఆగస్టు 9, శనివారం: రెండో శనివారం సాధారణ సెలవు, అలాగే రక్షా బంధన్ పండుగ

ఆగస్టు 10, ఆదివారం: దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 13, బుధవారం: మణిపూర్‌లో రాష్ట్ర స్థాయి పండుగ (దేశ భక్తి దివస్)

ఆగస్టు 15, శుక్రవారం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 16, శనివారం: జన్మాష్టమి, ఇంకా పార్సీ నూతన సంవత్సర సెలవు

ఆగస్టు 17, ఆదివారం: సాధారణ సెలవు

ఆగస్టు 19, మంగళవారం: త్రిపురలో సెలవు (మహారాజా బీర్ బిక్రమ్ కిషోర్ మాణిక్య బహదూర్ జన్మదినం)

ఆగస్టు 23, శనివారం: నాలుగో శనివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 24, ఆదివారం: దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు

ఆగస్టు 25, సోమవారం: అసోంలో బ్యాంకులకు సెలవు (శ్రీమంత శంకరదేవుని తిరుభావ తిథి)

ఆగస్టు 27, బుధవారం: గణేష్ చతుర్థి సందర్భంగా ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, గుజరాత్, గోవా, తమిళనాడు, మహారాష్ట్రలో బ్యాంకులకు సెలవు

ఆగస్టు 28, గురువారం: నువాఖై, గణేష్ చతుర్థి సందర్భంగా గోవా, ఒడిశా ప్రాంతాల్లో సెలవు

ఆగస్టు 31, ఆదివారం: సాధారణంగా దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

అయితే ఈ బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించకపోవచ్చు. ఆయా రాష్ట్రాల పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి ఉంటాయి. బ్యాంకులకు సెలవు ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ సేవలు యధావిధిగా కొనసాగుతాయి. ఇందులో ఎలాంటి ఆటంకం ఉండదు. ఏటీఎంలు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఇతర ఆన్‌లైన్ లావాదేవీలు కొనసాగుతాయి.

# త్వరలోనే పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలో చికిత్స ప్రారంభం! ఎయిమ్స్, టాటా క్యాన్సర్ సహకారంతో..




పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఆయుర్వేదం, ఆధునిక వైద్యాల సమన్వయాన్ని లక్ష్యంగా చేసుకుని గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. 300 మందికి పైగా నిపుణులు పాల్గొని, ఆధారాల ఆధారిత వైద్యం, సమగ్ర వైద్యంపై చర్చించారు. పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం ఏకీకరణ, సమన్వయం లక్ష్యంతో ప్రపంచ వేదికను అందించడానికి ఈ సమావేశం నిర్వహించారు. 16 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 విద్యా సంస్థల నుండి 300 మందికి పైగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లో ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఉన్నత వైద్య, విద్యా సంస్థల నుండి వైద్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ఆరోగ్య సాంకేతిక నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పూజ్య స్వామి రామ్‌దేవ్ మహారాజ్ పెద్ద ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, త్వరలో పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో టాటా క్యాన్సర్ హాస్పిటల్, సర్ గంగా రామ్ హాస్పిటల్ సహకారంతో ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రపంచ స్థాయి చికిత్సను తక్కువ ఖర్చుతో అందించనున్నట్లు ఆయన అన్నారు. ప్రారంభ సెషన్‌లో యోగా రిషి స్వామి రామ్‌దేవ్, పతంజలి విశ్వవిద్యాలయం, ఆయుర్వేద శిరోమణి ఆచార్య బాల్‌కృష్ణ వైస్ ఛాన్సలర్ ఆయుర్వేద అవతారన్, ఇంటిగ్రేటెడ్ పతి, సదస్సు, సారాంశ బుక్‌లెట్‌తో సహా అతిథులు మూడు ముఖ్యమైన పుస్తకాలను కూడా విడుదల చేశారు.

ఈ సందర్భంగా విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్, పతంజలి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బాల్‌కృష్ణ నుండి డాక్టర్ శ్రేయ, డాక్టర్ రాధిక, డాక్టర్ ముఖేష్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఆధారాల ఆధారిత వైద్యంతో పాటు ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, వైద్య శాస్త్రం డబ్బు సంపాదించడానికి కాదు, ప్రజా సంక్షేమం కోసం ఉండాలని స్వామి రామ్‌దేవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 9 వైద్య విధానాల గురించి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ, ఆయుర్వేదం దాని సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిందని, ఇతర వ్యవస్థలు వాటి నిర్దిష్ట ప్రదేశాలు లేదా సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందాయని అన్నారు. మహర్షి చరక్, ఆచార్య సుశ్రుత కాలం గురించి శాస్త్రీయ ఆధారాలు, భౌగోళిక, పర్యావరణ ఆధారాలను కూడా ఆయన వివరంగా వివరించారు. పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో ఆధునిక వైద్య వ్యవస్థ ద్వారా తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి చికిత్స అందించబడుతుందని, వైద్యం పేరుతో కుట్ర, దోపిడీని అంతం చేయడానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ బరే?డి, డాక్టర్ విపిన్ కుమార్ జనరల్ సెక్రటరీ ఇంటిగ్రేటెడ్ ఆయుష్ కౌన్సిల్, డాక్టర్ సునీల్ అహూజా, పద్మశ్రీ డాక్టర్ బిఎన్ గంగాధర్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్, డాక్టర్ విశాల్ మాగో ప్రొఫెసర్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి ఎయిమ్స్ రిషికేశ్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఆయుష్ కార్యక్రమం, మొదటి సెషన్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బిఎన్ గంగాధర్, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఒడిశా ప్రభుత్వ సాధికార కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ డి గోపాల్ సి నందా అధ్యక్షతన ప్రారంభమైంది.

ఇందులో పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లోని గురు రవిదాస్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైద్య రాకేష్ శర్మ, ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఇఎన్‌టి విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ మను మల్హోత్రా, కోల్‌కతాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ ప్రొఫెసర్ పులక్ ముఖర్జీ తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం రెండవ సెషన్‌లో, ఎయిమ్స్ రిషికేశ్‌లోని జెరోంటాలజీ విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మీనాక్షి ధర్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ ఫిజియోథెరపీ విభాగం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్య డీన్ డిసిబి ధన్‌రాజ్ అనే ఇద్దరు వక్తలు మూడు వ్యాధుల నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు, అవి సిఓపిడి. దీని తరువాత, జైపూర్‌లోని డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ప్రొఫెసర్ పి.హేమంత కుమార్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ సర్జరీ విభాగం ప్రొఫెసర్ సచిన్ గుప్తా ఫిస్టులా నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు. అదే క్రమంలో పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ ప్రొఫెసర్ హెల్త్ సర్కిల్, యోగా విభాగం డాక్టర్ రామన్ సంత్రా, డాక్టర్ ధీరజ్ కుమార్ త్యాగి, ఎయిమ్స్ రిషికేశ్ వైద్య విభాగం డాక్టర్ మోనికా పఠానియా వ్యాధి నివారణ పద్ధతులపై తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఇదే క్రమంలో సమాంతరంగా జరుగుతున్న పోస్టర్ సెషన్‌కు డాక్టర్ ప్రదీప్ నయన్, డాక్టర్ రష్మి అతుల్ జోషి, డాక్టర్ కనక్ సోని మరియు డాక్టర్ రామకాంత్ మార్డే అధ్యక్షత వహించారు. ప్రారంభ సెషన్‌లో పతంజలి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పరమ పూజ్య స్వామి రామ్‌దేవ్ జీ మహారాజ్, వైస్ ఛాన్సలర్ పరమ పూజ్య ఆచార్య బాలకృష్ణ మహారాజ్ ముఖ్య అతిథులను పూలమాలలు వేసి, అంగవస్త్రం, గంగాజలి సమర్పించి స్వాగతించారు. ఆ తర్వాత ముఖ్య అతిథులు దీపాలు వెలిగించడం, పతంజలి విశ్వవిద్యాలయానికి చెందిన చంద్రమోహన్, అతని బృందం కుల్ గీత్, ధన్వంతరి వందన ప్రదర్శనతో సమావేశం ప్రారంభమైంది. తర్వాత పతంజలి పరిశోధనా సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ అనురాగ్ జీ స్వాగత ప్రసంగం చేశారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com